Regd. No. H 18

విడిప్రతి 0-30 పై.

14-2-69 శుక్రవారం

హైబ్రీడ్ సజ్జవిత్తనాలు
నేషనల్ సీడ్సు కార్పొరేషనువారిచే సర్టిఫైచేయబడి, వారియొక్క సీలుతో వున్న హైబ్రీడు సజ్జ విత్తనములు అమ్మకమునకు సిద్ధముగ వున్నవి.
కిలో 1-6 రూ. 5/- లు.
జెట్టి వెంకటరమణారెడ్డి,
కోవూరు
సోమారెడ్డి సుందరరామిరెడ్డి,
నర్సరీ మెడికల్‌స్టోర్సు,
శంకరాగ్రహారం — నెల్లూరు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 1

విక్రమించిన రెండవ వారం
14-2-69 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
The Ten Commandments
ది టెన్ కమేండ్‌మెంట్సు
ఆటలసమయం : 2; 6; 10 గంII లకు

మంత్రులు ఎవరైతేనేమి? ఎంతమందైతే నేమి?

మంత్రివర్గ పునర్నిర్మాణంతో ప్రజలలో విశ్వాసం చిగురించదు-

ముఖ్యమంత్రిగారు వేరేమార్గాలు వెతకడం మంచిది

అది ఎవరికితట్టిన బుద్ధోగాని మంత్రివర్గ విస్తరణగూర్చి ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారన్నవార్తను రెండు ప్రముఖ పత్రికలు ప్రకటించేసరికి రాజధాని రాజకీయవర్గాలకు విస్మయం, కొంత జుగుప్సకూడా కలిగాయి.

ప్రమాణ స్వీకరణ ఎప్పుడండీ అని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే, అబ్బ మిమ్మల్ని (విలేఖరులను) కలవాలంటేనే భయంగావుంది. నేనెవరికి ఏమీ చెప్పలేదని చెప్పేశారు. ఇది కొంతమేలు.

(మా హైదరాబాదు విలేఖరి)

రాష్ట్రంలో వారం రోజులుగా అల్లర్లు జరగనిమాట నిజమేకాని ప్రజల్లో భద్రత, స్నేహం సఖ్యతలాంటి భావాలు ఇంకా కలగవలసివున్నాయి. ఇలాంటి పరిస్థితిలో మామూలు స్థితి ఏర్పడిందికాబట్టి మంత్రివర్గ విస్తరణ, లేక పునర్ నిర్మాణంగూర్చి ముఖ్యమంత్రి యోచన చేస్తున్నారంటే వింతగా తోచకమానదు.

నిజానికి ప్రజల్లో అత్యధికులకు మంత్రులెవరూ అన్న ఆలోచన వుండదు. వారికి కావలసింది సత్వరి పాలన. ఈ సత్వరి పాలన ఈ 12 సంవత్సరాలు లోపించింది కాబట్టే ఆంధ్ర తెలంగాణా ప్రజల్లో సఖ్యత స్నేహ బాంధవ్యాలు ఏర్పడవలసినచోట పరస్పర సందేహాలు,భయాలు, ఒకొకప్పుడు ద్వేషాలుకూడా, కలిగాయి. సాధారణంగా



మానవులకు తోటి మానవులపట్ల వుండవలసిన సౌజన్యంకూడా లోపించచేసే సంఘటనలు జరిగాయి. రెండేళ్ళనుంచి తెలంగాణామంత్రులసంఖ్యే మంత్రివర్గంలో హెచ్చు. అంతకుపూర్వంకూడా ముఖ్యమైన శాఖలు ఆర్థికశాఖ, పరిశ్రమలు పబ్లిక్ వర్క్సు, పంచాయతీరాజ్యం, రెవెన్యూశాఖ తెలంగాణాకు చెందినవారి ఆధీనంలోనే వున్నాయి. బనా తెలంగాణాకు అన్యాయం జరిగిందని ప్రజలు గగ్గోలుపెడితే, నిజమేనని ప్రభుత్వం నమ్మటించింది.

కనుక మంత్రులు ఏ ప్రాంతానికి చెందినవారైనా అధికసంఖ్యలోనున్నవ్యక్తికి ఆప్రాంతానికి ప్రత్యేకంగా కలిగే ప్రయోజనం, మరో ప్రాంతానికి అన్యాయం ఏమీ వుండదు. ప్రభుత్వంలో పదవుల్లో నున్నవారిలో నిజాయితీ వుండాలి. ప్రజలకు చేసిన వాగ్దానాలను చెల్లించడం విద్యుక్తధర్మంగా భావించే యోగ్యత వుండాలి. అప్పుడే న్యాయం అందరికీ సమంగా సమ్మగంగా జరుగుతుంది.

ఈనాటి ప్రజల అసంతృప్తికి ఆగ్రహానికి కారణం ఏ ఒక్క మంత్రో మంత్రులో నని, వారిని తొలగించి మరొకరిని లేక మరికొందరిని వేసినంతమాత్రాన ప్రజల్లో ఈనాడు లేని విశ్వాసం తిరిగి నెలకొంటుందని భావించడం హాస్యాస్పదం. బాధ్యత అంటూ వహించదలచుకుంటే మొత్తం మంత్రివర్గం బాధ్యత స్వీకరించాలి. నిజానికి తెలంగాణాకు చేసిన వాగ్దానాలను చెల్లించడంలో లోపాలు జరిగాయని ప్రభుత్వం బహిరంగంగా లిఖితపూర్వకంగా ఒప్పుకోవలసివచ్చిన రోజునే మంత్రివర్గమంతా రాజీనామా చేసివుంటే, సమున్నతమైన నీతివర్తనను, ప్రజాస్వామిక సత్సంప్రదాయాలపట్ల మన్ననను ప్రదర్శించినవారయేవారు. అలా కాక ఇప్పుడు మంత్రివర్గంలో మార్పులు చేర్పులు చేసి ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పుతామనడం అర్థంలేని పని.

ఏ మైనా బ్రహ్మానందరెడ్డిగారి పదిహేడు మంత్రుల కూటమి ఒక్కతాటిపైన నడవడంలేదనేది ఈ తెలంగాణా ఆందోళన సందర్భంలో మరొకసారి రుజువైంది. క్లిష్టమైన పరిస్థితిలో సహచరులను సంప్రదించకుండానే ముఖ్యమంత్రి అనంద నిలయమ్నుంచే కార్యకలాపాలను నిర్వహించడం చూస్తే ఆయనకు సహచరులపైన, సహచరులకు ఆయనపట్ల కల విశ్వాసం గౌరవం తేటతెల్లమైపోయాయి. అసలు ఇప్పటి మంత్రివర్గానికి కఠినం క్లిష్టమైన పరిస్థితిలో కార్యాచరణకు పూనుకోగల ప్రోమత లోపించిందనే చెప్పాలి. అలజడి తీవ్రతరమై వ్యాపించిపోతుంటే సైనికుల సహాయాన్ని, పరరాష్ట్రాలనుంచి రిజర్వు పోలీసు దళాలను కేంద్రదేశీయ వ్యవహారాల మంత్రాంగం చొరవతీసుకొని పంపిందని విశ్వాసనీయంగా తెలుస్తున్నది. కేవలం పునర్నిర్మాణంతో, ఇంకా చేర్పులతో ప్రజల్లో మంత్రివర్గంపట్ల సన్నగిల్లిపోయిన విశ్వాసం తిరిగి చిగురించదు. అందుకు వేరేమార్గాలను బ్రహ్మానందరెడ్డిగారు అన్వేషించవలసి వుంటుంది. అలా కాక బలి పశువులకోసం ఆయన అన్వేషిస్తే, ఏకుమేకులై కూర్చునే హీరోలు అవతరిస్తారు.

బలిపశువులకోసం అన్వేషిస్తే ఏకు మేకులై కూర్చునే హీరోలు అవతరిస్తారు!

తాజావార్త

మంత్రివర్గ పునర్నిర్మాణం ఖాయం?

మంత్రివర్గ పునర్నిర్మాణం ఖాయమేనని శుక్రవారం వుదయం తెలిసింది. కొందరిని తీసివేయడం, కొందరిం కొత్తగా చేర్చుకోవడం జరుగుతుందని అంటున్నారు.

శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఉపముఖ్యమంత్రి చేయబడతారని వదంతి శ్రీ శీలం సిద్దారెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులవుతారని, శ్రీ కాకాని వెంకటరత్నం మంత్రిగా వరించబడతారనివార్త. శ్రీకాకుళం జిల్లాకుచెందిన శ్రీ కృష్ణ మూర్తి నాయుడు కాబోయే కొత్తమంత్రులలో ఒకరని చెప్పున్నారు. కొందరు డిప్యూటీ మంత్రుల నియామకంకూడా జరగవచ్చునంటారు.

ఇక తొలగింపబడేవారి పేర్లలో శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ, అరిగెరామస్వామి గార్ల పేర్లు వినబడుతున్నాయి. ఈ అదృష్టం ఇంకెవరెవరిని వరిస్తుందోమరి!

శ్రీ ఉదయకళేశ్వర స్వామివారి
మహాశివరాత్రి బ్రహ్మోత్సవము
గండవరము - (కోవూరు తా॥ నెల్లూరుజిల్లా)

— ఉత్సవ వివరములు —

14-2-69 తేది రావణసేవ
15-2-69 తేది వెండినందిసేవ
16-2-69 తేది కళ్యాణము
17-2-69 తేది ఉ॥ రథోత్సవము.
సా॥ తెప్పఉత్సవము

—: ప్రత్యేక కార్యక్రమములు :—

15-2-69 తేది నుండి, 17-2-69 తేది వరకు
మాయవరం నాదస్వర విద్వాన్ శ్రీ ఎ. గోవిందరాజన్ అండ్ పార్టీ వారిచే నాదస్వరకచ్చేరి - స్పెషల్‌తవల్ : శ్రీ పళనివేలుపిళ్ళె.
16-2-69 తేది డి. వి. శేషుకుమారి - తెనాలి - హరికథ.
17-2-69 కూచిపూడి, పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ గారి "ఉషాపరిణయ" నృత్యనాటిక మరియు భరతనాట్యము.
18-2-69 సినీ ప్లేబాక్ గాయకులు శ్రీ యస్. పి. బాలసుబ్రహ్మణ్యంగారు (మద్రాసు) మరియు కుమారి డి. ఉమారాణి పాటకచ్చేరి.
19-2-69 శ్రీ జె. రామమోహనరావుచౌదరి, బి. ఏ. - తెనాలి అండ్ పార్టీవారిచే "శ్రీ రామాంజనేయ యుద్ధం."
20-2-69 'మోహినీభస్మాసుర' నాటకము ప్రదర్శింపబడును.

బుల్లా సుబ్బారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

బొమ్మా శేషురెడ్డి.
మాగుంట పిచ్చిరెడ్డి.
ధర్మకర్తలు.

Phone : 838
For all
Mafatlal Group Varieties
VISIT:
NAVEEN VASTRALAYA
NELLORE.

ఓం



విజ్ఞప్తి

భక్త సోదర—సోదరీమణులారా!

నెల్లూరు (సింహపురి) పట్టణమున దర్గామిట్టలో పెద్దఆసుపత్రి దక్షిణ వైపు ప్రదేశమున ప్రథమముగా నిర్మించబోవు శ్రీ రాజరాజేశ్వరి ఆలయము మరియు అరవిందజ్యోతి ఆశ్రమము వీటి ధర్మస్థాపనార్థము నకుగాను మన ప్రభుత్వమువారు స్థలము నొసంగియున్నారు. పై ఆలయ నిర్మాణమునకు భక్తులెల్లరు తమతమ శక్తికొలది విరాళము నొసంగి, ఆలయ నిర్మాణ కార్యమును జయప్రదముగా జరిపించి, శ్రీదేవి అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా మిక్కిలి ప్రార్థించుచున్నాము. మరియు మెంబర్లుగా చేరువారున్నూ, విరాళములు పంపదలచినవారున్నూ ఈ దిగువ అడ్రసునకు పంపుచు అమ్మవారి దీవెన పొంద వలసినట్లుగా కోరుచున్నాము.

ఇందుకు విధేయులు:-

దేవాలయము కమిటీవార్లు.

సి. రత్నస్వామి,

ప్రెసిడెంటు మరియు కోశాధికారి.

శ్రీ రాజరాజేశ్వరి దేవాలయ కార్యాలయము. 16/547, స్వతంత్రపార్కు రోడ్డు—నెల్లూరు

కోవూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 9 of 68. O. S. 19 of 67.

బొర్రా౨ అండాళమ్మ — వాది.

దార్ల అంకయ్య వగైరాలు —ప్రతివాదు.

యిందు క్రింద వివరించిన ఆస్తిని పై కోర్టువారు 24-2-69 తేదిన యేలం వేయుదురు. గాన పాటదార్లు పాటలు పెట్టుకొనవచ్చును.

షెడ్యూలు:-

నెల్లూరు రి॥ డి॥ యిలాకా, కోవూరు తాలూకా, బుచ్చిరెడ్డిపాళెం సబు రి॥ లో చేరిన, కొత్తవంగల్లుమజరా, పాతవంగల్లు గ్రామములో ప్రతివాదుల తాలూకు స్థిరాస్తి వివరము:-

(1) నెం. 158 రు పట్టా దాఖలా సర్వే నెం. 1261 రు, య 5-80 టు మాగాణి భూమిలో పడమరవైపు య 1-18½ టుకు హద్దులు:- [తూ] వాది తాలూకు భూమి [ద] కాల్వ [ప] మద్దు బసవయ్య వగైరా భూమి [ఉ] సామంతుల నరసారెడ్డిభూమి. యీలోని య 1-18½ సెంట్లు.

వాది కిమ్మతు రూ. 2500/-

అమీనాకిమ్మతు రూ. 4740/-

(2) డిటో గ్రామంలో పట్టా నెం. 256, సర్వే నెం. 1258 రు లోని మాగాణిభూమి య 3-69 టులో య 1-00 టు భూమికి హద్దులు:- [తూ] ప్రతివాదుల తాలూకు భూమి [ద] కాల్వ [ప] మద్దు బసవయ్య వగైరాల భూమి [ఉ] సామంతుల నరసారెడ్డి భూమి. యీలోని య 1-00 టు.

వాది కిమ్మతు రూ. 2000/-

అమీనా కిమ్మతు రూ. 4000/-

—బి. వి. రమణారెడ్డి,

డి. హో. - (వాది) అడ్వకేటు.

జమీన్‌రైతు

శ్రీ కీలక మాఘ బహుళ త్రయోదశి శుక్రవారం 14-2-1969

శివతాండవం!

బొంబాయిలో శివసేన చేసింది నిజంగా శివతాండవమే. ఈ దేశానికేదో కీడు మూడినట్లుంది; ఈ ప్రజలలో ఏదో మనలం పుట్టినట్లుంది. లేకుంటేదేశమంతటా ఏమిటీ అరాజక ప్రవృత్తి? ఏమిటీ అమానుషత్వం? ఏమిటీ మతి భ్రమణం?

మైసూరు – మహారాష్ట్ర మధ్య ఏదో సరిహద్దుతగాదావుంది. దాని విచారణకొక కమిషన్ నియమించబడింది. ఆ కమిషన్ నివేదిక ప్రభుత్వ పరిశీలనలోవుంది. ఇంతలోనే ఈ విపరీతబుద్ధి ఏమిటి? వాణిజ్య పారిశ్రామిక నగరమైన బొంబాయి నాలుగురోజులపాటు అరాజకశక్తుల విలయతాండవానికిగురియై, అంధకారంలో వుండిపోవలసి వచ్చిందంటే హృదయం దహించుకొని పోతున్నది. బస్సులు దగ్ధం చేయబడ్డాయి; రైళ్ళు ధ్వంసం చేయబడినాయి; యిళ్ళు అంగళ్ళు, లైట్లు గింబట్లు అన్నీ విధ్వంసనానికి గురిచెయ్యాయి. రవాణా బంద్ అయింది; రాకపోకలు స్తంభించిపోయాయి; పాలు, కూరగాయలువంటి నిత్యజీవితావసర వస్తువులుకూడా నగరానికి వచ్చే అవకాశం లేకుండా పోయింది; పౌరజీవితమే నరకప్రాయమైపోయింది; లక్షలాది ప్రజలు భయకంపిత హృదయాలతో ఎవరి ఇండ్లలోవారు నిర్బంధితులై పోవలసివచ్చింది. 49 మంది ప్రాణాలు కోల్పోయారు, 15 కోట్ల రూపాయలు నష్టం సంభవించింది. ఇంత మారణహోమం జరిగిపోయిన తర్వాత, పరిస్థితి ప్రశాంతించిందనే వార్తలు వస్తున్నాయి!

భాషా దురభిమానమే ఈ బొంబాయి విలయానికి కారణం. తెలుగువారమైన మనం ఈ అత్యాచారాలకు పూనుకున్న మహారాష్ట్రులను ఆక్షేపించేస్థితిలోలేము. అన్నతమ్ములం గొంతులుకోసుకొని, అవమానంతో తలవంచుకొని వున్న మనమూ నేరస్తులమే. ఎంత ప్రాంతీయతత్వమున్నా, భాషాభిమానమున్నా, కులాభిమానమున్నా మతిపోగొట్టుకోవడమనేది విచారం కల్గించేవిషయం. మహారాష్ట్రలో శివసేనవలెనే, మైసూరులో మరొక సేన అరాజకకృత్యాలకు పూనుకుంటే అప్పుడేమవుతుంది? తెలంగాణావారివలెనే ఆంధ్రప్రాంతీయులు దౌర్జన్యాలకు పూనుకుంటే ఏమైవుండేది?బస్సులు తగలబెడితే, రైళ్ళను ధ్వంసంచేస్తే, ప్రభుత్వ-ప్రజల ఆస్తులను దోపిడిచేస్తే, పౌరజీవితాన్ని స్తంభింపచేస్తే సమస్యలు పరిష్కారమవుతాయా? ఆ నష్టమంతా ఎవరికి? అదంతా ఎవరు భరించాలి? ఈ బాధలన్నీ ఎవరు అనుభవించాలి? వీటన్నిటి గూర్చి యీ అరాచకాలను ప్రోత్సహించేవారు,పాల్గొనేవారు రెప్పపాటైనా ఆలోచించగలిగితే యీ దుష్కృత్యాలకు పూనుకోలరేమోనని మా అభిప్రాయం.

ఇరువురు వ్యక్తులమధ్యగాని, వర్గాలమధ్యగాని, ప్రాంతాలమధ్యగాని, దేశాలమధ్యగాని వివాదమొస్తే, శాంతంగా, సామరస్యంగా చర్చలు సంప్రదింపులు, మధ్యవర్తి తీర్పులుమూలంగా పరిష్కరించుకోవడంతప్ప మరో మార్గంలేదు. వివాదపడినఇరువురూ అరాజకాలకు పూనుకుంటే దేశమే నాశనమైపోతుందికాని, ఆ సమస్య పరిష్కారంకాదు. భిన్నదేశాల మధ్య వివాదం చెలరేగితే యుద్ధాలవల్ల పరిష్కారం అయితే అవవచ్చునేమోగాని, ఒక దేశంలో నివిభిన్నప్రాంతాలమధ్య భేదాలువస్తే సామరస్య పరిష్కారమే మార్గం. ఇప్పుడు బలమైనదేశాలే యుద్ధప్రయత్నాన్నిమాని, శాంతిచర్చలకు పూనుకుంటున్నపుడు, ఒక దేశీయులు, ఒక జాతివారు సమరసన్నాహాలు కావడం ఎంత హాస్యాస్పదమో, ఎంత ఆత్మహత్యా సదృశమో, ఎంత అవమానకరమో ఆలోచించవలసివుంటుంది. తమ ప్రాబల్యాన్నిప్రభువులను, సంకుచిత హృదయాలను, స్వార్థ రాజకీయ ప్రేరణలకు స్వస్తి చెప్పి, విశాలంగా ఆలోచించి వుదాత్తంగా వ్యవహరించడం నేర్చుకోవలసివుంటుంది. లేకుంటే ఈ దేశానికి ముక్తిలేదు, ఈ ప్రజలకు విముక్తిలేదు. పరిస్థితులు ఈ విధంగానే కొనసాగితే ఏదోఒక దాస్యానికి లోనుగాకతప్పదు.

బొంబాయి అల్లర్లలో ప్రభుత్వం కఠినంగానే వ్యవహరించింది. నిర్దాక్షిణ్యంగానే చర్యలు తీసుకున్నది. ఆమాత్రం గట్టితనం చూపకుంటే నాలుగురోజులలో పరిస్థితులు అదుపులోకి వచ్చివుండవు. ఎవరో కొందరు వ్యక్తులు, వర్గాలు, పార్టీలు తప్పుదారిపట్టి, దేశాన్ని ప్రజలను క్షోభ పెట్టడం సాగకూడదు, సాగనివ్వకూడదు. ఈ ధర్మ నిర్వహణలో ఎంత కసాయితనంగా వ్యవహరించవలసివచ్చినా ప్రభుత్వాలు వెనుదీయకూడదు. పోలీస్ కాల్పులు జరిపితే మరుక్షణంలోన్యాయవిచారణజరగాలనికేకలు పెట్టే పెద్దమనుషులు, ప్రజల ప్రాణధనాలకు, శాంతిసౌభాగ్యాలకు, స్నేహసుహృద్భావాలకు భంగం కల్గించే దుష్టశక్తులను నిరసించరెందువల్ల? ఈ వక్రబుద్ధులవల్లనే, ఈ రాజకీయ స్వార్థపరులవల్లనే, ఈ సంఘ వ్యతిరేక శక్తులవల్లనే దేశం నాశనమైపోతున్నది. ఈ శక్తులనుఅటకట్టించుటకు ప్రజలు కూడా పూనుకోవాలి; అప్పుడుకాని ప్రభుత్వం తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించడం సాధ్యంకాదు.

ఒక్క చిన్నవిషయం చూడుడి: విద్వేషానలంతో బొంబాయిని తగులబెట్టిన శివసేన నాయకుడు బాలథాకరే జైలునుండి తన అనుయాయులకు ఒక సందేశాన్ని ఇచ్చాడు. పరిస్థితులు అదుపులో పెట్టుటకు దేశభద్రతను కాపాడవలసిన సైన్యాన్ని రప్పించవలసిరావడం దురదృష్టకరమని, ఈ వుద్యమంలో కమ్యూనిస్టులుదూరి అరాజకాలను ప్రకోపింపచేశారని, అందువల్ల ఆయుధాలు క్రింద వేసి శాంతికాముకులు కావలసిందని వుద్బోధించాడట ఆయన. ఈ తెలివి, ఈ బుద్ధి, ఈ దేశభక్తి, ఈ ప్రజాసురక్తి ముందువుంటే, బొంబాయి ప్రజలకు ఈ బాధ, దేశానికి ఈ తలవంపులు వుండేవి కావుగదా!

ఏమైనా సామాన్యప్రజలు వుపేక్షించి చేతులు ముడుచుకొని కూర్చొనేరోజులు గతించాయి. ఏదో వుపాకరందని వుపద్రవం తలుపులు తడుతున్నది. ప్రతి ఒక్కరు అప్రమత్తులై, తమతమ ధర్మాలు నిర్వర్తించి, విపత్తును నివారించుకోలేకపోతే సర్వనాశనం తప్పదు.

—

ఈ వారం విశేషాలు

ఎలక్షన్ వార్తలు, విశేషాలు

నాలుగు వుత్తరాది రాష్ట్రాల్లో జరిగిన మధ్యంతర ఎన్నికలఫలితాలు దాదాపుగా అన్నీ వచ్చేసినట్లే. ఏ వొక్క రాష్ట్రంలోనూ ఏ వొక్క పార్టీకీ ఖరారైన పూర్తి మెజార్టీ రాలేదు. అంటే చాలావరకు అతుకులబొంత ప్రభుత్వాలే శరణ్య మనుకోవాలి; అంటే కొయిలిషన్ మంత్రివర్గాలే రంగంలోకి వస్తాయి. అంటే మళ్ళీ పాతవిధంగా మొన్నటి జనరల్ ఎన్నికల ఫలితాలవంటివే యివి. పార్టీల మార్పిడులు, 'కప్పలతక్కెడ' వ్యవహారాలువుండకుంటా గట్టి కట్టుదిట్టాలు చేసుకొందేతప్ప ఏమంత్రివర్గమూ స్థిరంగావుండి ప్రతికట్టగట్టగలిగే యోగం వుండకపోవచ్చును. లేకుంటే పరిస్థితి మళ్ళీ దర్వితచర్వణమే అవుతుంది.

ఒక్కొక్క రాష్ట్రం ఫలితాలనే టూకీగా పరిశీలించుదాం:

పశ్చిమ బెంగాల్

పశ్చిమ బెంగాల్ ఫలితాలు మొత్తంమీద అనూహ్యంగాను, వొకవిధంగా దారుణంగా కూడా వున్నాయి. బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుపోయిందా అన్పిస్తున్నది.

ఈరోజు శుక్రవారం వుదయం దాకా వచ్చిన ఫలితాలప్రకారం ఆ రాష్ట్రంలో పార్టీల బలాబలాలిట్లా వున్నాయి: 280 స్థానాలకుగాను ఆన్నిఫలితాలు ప్రకటింపబడినవి.

లెఫ్టు కమ్యూనిస్టులు-	80
కాంగ్రెసు-	55
బంగ్లా కాంగ్రెసు-	33
రైట్ కమ్యూనిస్టులు-	30
ఫార్వర్డ్ బ్లాక్-	22
రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ-	12
సం. సో. పా.-	9
ప్ర. సో. పా.-	5
సోషలిస్టు యూనిటీ సెంటర్-	7
మార్క్సిస్టు ఫార్వర్డ్ బ్లాకు-	2
స్వతంత్రులు-	11
చిల్లర పార్టీలు-	20

అంటే యునైటెడ్ ఫ్రంటుకు యిప్పటివరకు 190 స్థానాలకు పైగా నే వచ్చాయన్నమాట.



స్వర్గీయ అన్నాదురై వారసుడు మద్రాసు క్రొత్త ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి.

గమనించవల్సిన విషయా లేమిటంటే గతఎన్నికల్లో 127 స్థానాలు గెల్చుకున్న కాంగ్రెస్ ఈసారి దారుణమైన దెబ్బతిన్నది, కేవలం 55 స్థానాలు మాత్రమే గెల్చుకున్నది. యునైటెడ్ ఫ్రంట్‌లో లెఫ్టు కమ్యూనిస్టులు బాగా విజృంభించారు. గత పర్యాయం కేవలం 43 వస్తే యీ తూరి 80 దాకా వచ్చారు; అట్లనే రైట్లు 16 బదులు యీతూరి 30 దాకా వచ్చారు. బంగ్లా కాంగ్రెస్ గత పర్యాయం 35 కాగా యీతూరి 33 మాత్రమే.

మాజీ ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ, కాంగ్రెస్ మాజీముఖ్యమంత్రి పి. సి. సేన్ గెల్చారు, మరో కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి పి. సి. ఘోష్ వోడిపోయారు. లెఫ్టు కమ్యూనిస్టు వుపముఖ్యమంత్రి జ్యోతిబాసు, కడకు అసెంబ్లీ మాజీ స్పీకరైన విజయకుమార్ బెనర్జీకూడా గెల్చారు.

ఉత్తరప్రదేశ్

మన బెజవాడ గోపాలరెడ్డి గవర్నరుగా వున్న ఉత్తరప్రదేశ్‌లో మొత్తం అసెంబ్లీ స్థానాలసంఖ్య 425. ఇప్పటివరకు ఎలక్షన్లు జరిగిన స్థానాలు 420. మిగతా 5 పర్వత ప్రాంతాల్లో రేపు 25 తేది ఎలక్షన్ జరుగుతుంది. ఇప్పటివరకు జరిగిన ఎలక్షన్ ఫలితాలన్నీ ప్రకటింపబడ్డాయి. కాంగ్రెస్‌కు కాస్త ఆశావహంగాకనపడుతున్న

తరువాయి 7 వ పేజీలో

జనవాణి

కావలి యువకవి కవితాస్థికలు

యువకవి చిరంజీవి చంద్రమౌళిని గూర్చి గతవారం బెంగోరెవ్రాసింది హృదయాన్ని కదలించింది. వారితోగాని, వారి గేయాలతోగాని, రచనలతోగాని నాకింతవరకు పరిచయంలేదు. మీరు వుదహరించిన స్వల్పఖండికలు చదువుతుంటే యేనాడో శృతి చేయబడిన వీణ మీటుతున్నట్లనిపించింది. వారికి సంపూర్ణశతమైన బాధానుభవాలు ఎల్లవేళలా ఎల్లరకు ఒకటేగదా!

వారి యితర రచనలు కొన్నిటిని 'జమీన్‌రైతు'లో వేయడం సాధ్యపడదా?

మద్రాసు —వి. ఎ. కె. రంగారావు

పదినెల్లనుండి జీతాల్లేవు!

ఉలవపాడు సమితిలో పనిచేస్తున్న కంటిజెన్సీలు, స్వీపర్లకు 1-4-68 నుండి జీతాలు ఇవ్వలేదు. ఈ సిబ్బందికి చెల్లించవలసిన మొత్తాలు నెల్లూరునుండి వచ్చి రెండునెలలైంది; కాని అక్కడు కావడంలో కందుకూరు ఎస్. టి. ఓ.- సమితి ఆఫీసు మధ్య వుత్తర ప్రత్యుత్తరాలతో కాలక్షేపం జరిగిపోతున్నది. మార్చి 31 తేదిలోగా అక్కడయి, చెక్కు ఇవ్వకుంటే, ఆ మొత్తం ల్యాప్సు అయిపోయినా పోవచ్చు. స్వల్ప వేతనాలుగల వుద్యోగులు పది మాసాలపాటు జీతాలు ఇవ్వకుంటే ఎట్లా బ్రతకాల్నో ఆలోచించండి. ఇప్పటికైనా వెంటనే ఇప్పించాలనికోరుతున్నాము.

గుడ్లూరు —ఎం. కోటయ్య

—

తప్పుడుమార్గాన గెల్వాడం కంటే, రాజమార్గాన పెల్లి ఓడడం మేలుగద!

వారం వారం

దేశ త్రిమ్మరి

* అందరికీ ఆదరణీయుడైన అణ్ణాదురై జీవితం రుజువుచేసిన సత్యం
* కేరళ నంబూద్రిపాద్ దూకుడు
* రాజమార్గాన కృతార్థులైన వారిని అభినందించే మార్గం కనిపెడదాం!

ఒక నాయకుడు మనకు తక్కువైనాడు. ఇది తీరనినష్టం. నాయకత్వాలు దేశంలో పుష్కలంగావున్నవి. కాని నాయకులు కరువైనారు; గణమైన నాయకులు అరుదైనారు. అందువల్లనే దేశం నానా బాధలకు లోనైవున్నది.

గణమైన నాయకశ్రేణికి చెందినవాడు అణ్ణాదురై. ఈయన లోహియా వంటివాడు. ఉభయుల అభిప్రాయాలు వీకం గావు. ఐనప్పటికీ తమ-తమ రంగాలలో పీఠిద్దరు మార్గదర్శకులైనారు.

ఉభయులు యోధానయోధులు. కాంగ్రెస్ పార్టీని ఉభయులు ఎదిరించారు. పార్లమెంట్‌లో లోహియాపార్టీ కాంగ్రెస్ పార్టీకి మహాకంటకమైపోయింది. కాంగ్రెస్ పార్టీని ఎదిరించడం ఒక రాజకీయ ధర్మమని రాజాజీతోపాటుగా లోహియా గీతోపదేశం చేసినట్లు వలికినాడు. ఆ ధర్మాన్ని కొంతవరకు నెగ్గించాడు. కన్నుమూశాడు.

అణ్ణాదురై రాజాజీ ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీని తమిళనాడులో ఓడించి, తాను పట్టాభిషిక్తుడైనాడు. ఐనప్పటికీ నిరాడంబరంగావుండి, కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వమే మద్యనిషేధాన్ని పాగించాడు! (లోహియాకూడా మద్యనిషేధాన్ని ఆమోదించే వాడేనని చదువరులు గుర్తించుకుంటారుగద!) ప్రజలకు సేవజేసియత్నంచేశాడు. అందులో శేషాన్తంతో జాగ్రత్తగా పోరాడినాడు. స్థిరమైన వ్యక్తిత్వాన్ని రాష్ట్రానికి వ్యాపాదించాడు.

లోహియా హిందీకోసం, అణ్ణాదురై ఆంగ్లంకోసం పట్టిన పట్టు వివాదగ్రస్తమైనవి. మిగిలినవిషయాలలో వీరు అలోచనాపరులనీ, దేశభక్తులలోఅగ్రగణ్యులనీ అగపించారు.

నవభారతంలో యువభారతి ఇటువంటి నాయకులను గోల్పోవడం దుఃఖకరం. కాని, దుఃఖాన్ని దిగమ్రింగి, దేశానికి నిజంగా పనికివచ్చే నాయకులను సృజించడం యువభారతి కర్తవ్యం.

దుర్భరమైన రాజకీయ వాతావరణంలో ముందుకు పెనుగులాడి, దీక్షతో చేదించే వెలుగును వ్యాపాదించడానికి లోహియా, అణ్ణాదురై వంటి కర్మయోగులు వ్యయత్నించారు.

మనోవాక్కాయ కర్మలద్వారా తాము నమ్మినధర్మం కోసం గట్టిగా పోరాడి, కల్మషమైన రాజకీయ వ్యవహారంలో, స్వచ్ఛమైన మార్గాన్ని వ్యవేశపెట్టడానికి వీరు వ్యయత్నించారు.

ఈ వ్యయత్నం ప్రశంసనీయం. తన పార్టీని పైకి తేవడానికే గాక, కాంగ్రెస్ పార్టీలో కదలిక రావడానికి సైతం అణ్ణాదురై తోడ్పడినాడు. లేకుంటే కామరాజ్ గెల్చేవాడా?

తమిళనాడుకు వ్యాపాస్వామికం లభ్యమైనందుకు అణ్ణాదురై ముఖ్యకారకుడు. కాగా, వ్యాపాస్వామిక మర్యాదను ఒక స్థాయిలో ఆయన పాటించి, ఒక ఆదర్శాన్ని చూపినాడు. ఒకవ్యక్తి ఆలోచనాపరుడై, రాజకీయాలలో ధర్మదీక్షతో పోరి, నెగ్గి అందరికీ ఆదరణీయుడు కాగలడం అణ్ణాదురై జీవితం రుజువుచేసింది.

అణ్ణాను మించినవాడు నంబూద్రిపాద్! కాని అయనపాలన పూర్వం విమోచన సమరానికి దారితీసింది. ఈసారి సగ్గ లైట్ భయంకర దృశ్యాలకు దారితీసింది.

కేరళ ఎఁ. టి. ఓ. నాఁ గెజెటెడ్ వుద్యోగులకు చెందిన 31 సంఘాలు కలిసి తమలో మార్క్సిస్టుల కనుకూల మైన శక్తులను లేకుండా చేసుకోవాలని యత్నం చేస్తున్నవి. వీరికోర్కెలు: 1) సెంట్రల్ డి. ఎ. రావలెను 2) ఫ్రీడ్ యూనియనాహక్కులు 3) కాన్‌ఫెడరేషన్లపై ప్రభుత్వ పద్ధతి రద్దు 4) ట్రెజరీ రిఫార్మ్‌మెంట్ పూర్తిగా రద్దుగావలెను 5) సర్వీస్ రూల్స్ కమిటీలో ప్రాతినిధ్యం.

కేరళలో పరిశ్రమలకు అనువైన వాతావరణం లేదని కేంద్ర వుపమంత్రి (వరిశ్రమలు) కాను వ్యాకాశపెంగ్ వృష్టి కరించాడు.

మార్క్సిస్ట్ ఎం. ఎల్. ఎ. మరొకరు తనకు కాననవరలో వేదికస్థానం ఇప్పించమని కోరినాడు. ఇది వరకే ముగ్గురు ముఖ్యులు ఈ విధంగా వేరైనారు. మంత్రివర్గం కృత్రికరంగా పనిచేయడం లేదని, 'సగ్గరైట్' అనబడే దర్యంలపై న్యాయ మూర్తులచే విచారణ జరిపించవలసిందని వీరంటున్నారు.

రైటిస్ట్ కమ్యూనిస్ట్ మంత్రి 'కాపిటలిస్ట్' అని మరొక పార్టీమంత్రి నిందించాడు. అంతట కాబినెట్ సమావేశంలో కలిసినపుడు ఆ మంత్రిం విదూషకుడం రైటిస్ట్ కమ్యూనిస్టు మంత్రి అన్నాడు. హర్షధ్వానాలు పెరిగింది. 'విదూషకుడు' వాకౌట్ చేశాడు.

—కొరవ 10 వ పేజీలో

లోకవృత్తం

లోక సంచారి

ఎర్రటి ప్రపంచంలో ఉమ్మడివ్యాపార సంస్థ

అందున రాజకీయాలకంటే ఆర్థికశక్తి బలమైనదని ఎక్కడైనా రుజువైపోతుంది. ఎర్రటి వ్యవంచంలో యివ్వాడా నమన్య పెద్దదిగా తయారైనది.

యూరప్‌లో ఆర్థికశక్తిని సమకూర్చుకుని అరుదాత్యాలు తమ రాజకీయాలను అందుకజోడించి, తమదేశాల విశిష్టత పోకుండా ఉమ్మడి వ్యయోజనాన్ని అద్భుతంగా సాధించినవి. అంతట ఆ రాజ్యాల వెలువలవున్న అంగ్లసీమవంటి రాజ్యానికి అర్థికంగా అపేదన కలిగింది. అది లోనికి వస్తానంటే వద్దంటున్నారు కొందరు, రమ్మంటున్నారు యితరులు. పేచీ అమెరికా. అట్లాంటిక్ అవలి గొప్పరాజ్యాన్ని కాదనేపీఠిలేదు. దానితో మరీ నన్ని హితంగావున్నా దిక్కే. అంగ్లీసీమకు అమెరికాతగల బాంధవ్యం గొప్పదిగనక పెద్దవారికది గిట్టదు; అంగ్లేయులద్వారా తమ ఉమ్మడిరంగంలో అమెరికా వ్యాపారం అధికమవుతుందని భయం.

ఆ యూరప్‌లో కొంతభాగం ఎర్రటి వ్యవంచంలో వున్నది. అందులోని రాజ్యాలన్నీ రష్యాతో కలిసి ఒక వుమ్మడి అర్థిక వేదికను సృష్టించుకున్నవి. ఐతే అందులో చేరేవారికి ఆటంకంలేదు. చేరకుండావుండదలచుకున్నవారికి ఆటంకాలెక్కువ. రుమేనియా నమన్య అదే. యుగొస్లావియా మొదటినుండీ, అనగా ప్రథమంగా స్టాలిన్‌తో ఘర్షణ వచ్చినప్పటినుండీ, విడిగానేవున్నది. రుమేనియా యిటీవలనే ధ్వనిమెత్తింది. విడేండ్లుగా స్వేచ్ఛను అనుభవించింది. ఇక పద్ధతి చెల్లదనడానికి నోటీస్ జారీ అయినది. కమ్యూనిస్టు రాజ్యాల ఉమ్మడి వ్యాపారనంస్థలోకి రుమేనియా రావలెను; వార్సా పాక్ట్ రాజ్యాల మిలిటరీనంస్థ నమావేశాలకు తప్పక రుమేనియా అంగీకరించింది.

కాని, కమ్యూనిస్ట్ రాజ్యాలలో ఏ సీమకైనా పరిమితమైన స్వాతంత్ర్యమే వున్నదనే రష్యానూత్న వ్యతిపాదనను రుమేనియా నిరసించింది; వినాసాంతరే ఇతర కమ్యూనిస్టు రాజ్యాలకు తప్పక తన నిబద్ధతను వ్యతికమ్యూనిస్టు సీమ పొరుగాల గవ్యవహారనే నూత్నాన్ని రుమేనియా అందించింది.

వినాసాశే బెర్ సీమ కొంపదీసినది. అక్రమణను విరోధించడంలో బెర్‌సీమ తనశక్తిని సడలించిందని నుప్తసిద్ధ వ్యవంచ శాంతికామి, తత్త్వశేత్త బెర్‌ట్రాండ్ రస్సెల్ పిర్యాదు చేశాడు.

అక్రమణను కాననయాపేటా ఒప్పించే యత్నంకూడా జరుగుతున్నది. బెర్‌సీమలో వున్న రష్యాసేనలను పెందినవారు నేరస్తులుగా బెర్ న్యాయస్థానాలలో విచారణ కొప్పించవలెనో యోచిస్తున్నారు. మాస్కోలో బెర్ ప్రభుత్వ వ్యతినిధులు ఇందువిషయమై సంప్రదిస్తున్నారు

కమ్యూనిస్టులు స్వేచ్ఛగానం సాటి కమ్యూనిస్టులను ఎదిరించడమంటే మాటలా? ఇంకా నయం. ఇదివరకటిరోజుల్లోనయితే, అధికారంలోవున్న కమ్యూనిస్టుల నెదిరించేవారికి శిరచ్ఛేదానికి తక్కువకాకే లేకుండెను. అధికారంలో వున్నవారిని ఎదిరించేవారుకూడా ఆదరణకు పాత్రులు, సంప్రదింపులకు యోగ్యులు అనేభావం కలిగింది. అందువల్లనే బెర్‌సీమనువూర్తిగా అక్రమించలేదు.

అనలి తూర్పు యూరప్ సీమలు శేక సోవియట్ ఉపగ్రహాలనండే రాజ్యాలు ఆర్థికంగా పాశ్చాత్యసీమలతో అధికంగా సంబంధాన్ని పెంచుకుంటేగాని, దాని సౌష్ఠవం పెరగదు. ఆర్థికంగా ఈ సౌష్ఠవాన్ని ఆ సీమలకందిస్తూ రాజకీయంగా తనతో గట్టిగా కలివుండమంటే ఆసీమలు వుండగలవుగాని అన్యథావర్తిస్తే, కథ అడ్డం తిరిగిపోతుంది.

వంగరీ ఉపప్రధాని అంటాల్ ఆ ప్రాంత ఒక రేడియో వ్యసంగంలో ఈ నందర్భమై రాబోవు వర్సలనుగూర్చి వల్కినాడు: "ఇవ్వుడు కమ్యూనిస్ట్‌రాజ్యాల మధ్యవుండే సంబంధాల పద్ధతి పాతబడిపోయిందని పోలిష్ కమ్యూనిస్టుపార్టీ మహానభలలో రష్యా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి బ్రెజ్నెవ్ అన్నాడు. ఇది జరిగి కొంతకాలమైనది. ఇవ్వుడిక అలోచిస్తే, కమ్యూనిస్టుదేశాలు వ్యస్తుతం తమ యంత్రాలను, వాడుకునే వస్తువులను పాశ్చాత్య సీమలనుండి వలమారు పొందవలసి వస్తున్నది. ఈ కోర్కెలమ ఆసీమలలోని పారిశ్రామికాభ్యున్నతిగానీ; సాటి కమ్యూనిస్టు దేశాలలోని సరిస్థితిగానీ తీర్చలేక్కువి. ముమ్ముందు మనసీమంన్ని పరస్పరం ఎక్కువగా ఈ నందర్భమై నహకరించుకోవలసియున్నది - కొత్త పద్ధతిలో. 1970 తర్వాత అవలంబించదగిన రూపొందించుకోవలెను. ఇది ముఖ్యం. ఇందుకవసరమైన రాజకీయార్థిక పరిస్థితులు వ్యక్తమైనవి"

అంటే పాశ్చాత్య సీమలతో నుబంధాన్ని పెంచుకునే అంశాన్ని ఒక విధానంలో పెడకారా లేక దానిని ముగింపు జేసే విధానం అలోచిస్తారా? తెలియదు. ముమ్ముందుగానీ తెలియదు.

ఈలోగా 'ఒంపెత్తుమార్గానవెళ్ళే రుమేనియావంటి సీమలను దృష్టిలో వుంచుకునికాలాలు, యూరప్‌లో కమ్యూనిస్టేతర రాజ్యాలు సాధించిన ఉమ్మడి వాణిజ్య

—కొరవ 10 వ పేజీలో

పెండ్లికొమరుల మోజుకు తగిన దుస్తులూ,
దుస్తులు కుట్టించుటకు కాటన్ మొదలు,
పెరిలిన్ వరకు సూటింగులకు, షర్టింగులకూ
ఉత్తమ తరగతి కుట్టుపనికి
ఒక్కసారి విచ్చేయండి
సిటిడ్రస్ హోం
ట్రంకురోడ్డు—నెల్లూరు.
ఫోన్ : 444.

**** కావలెను ****
బాల్‌బేరింగు
5 H. P. పెట్టరు — 6 H. P. లిస్టరుపైపు
బిక్‌కార్
డీజల్ ఆయిల్ యింజన్లు
(ఆంధ్రాగవర్నమెంటు అప్రూవుడు)
అమ్మటకు ఆంధ్రప్రదేశ్‌లో తాలూకావారి
*** సబ్‌డీలర్లు ***
రూ. 500/- డిపాజిట్టుచేసి, స్టాకు చేయగలిగి యుండవలెను.
Phone: 459 Ex. వివరములకు:- Grams : BINCOR.
భవానీ ఏజెన్సీస్ కార్పొరేషన్,
(నెం. 1, మున్సిపల్ బిల్డింగ్సు)
సుభాష్‌చంద్రబోసురోడ్డు — నెల్లూరు.

సాహిత్య బంధువుకు స్మృత్యంజలి

గురజాడకు 'బాస్వెల్' వంటి కె. శే. ఒంగోలు మునిసుబ్రహ్మణ్యం

'కన్యాశుల్కం'గూర్చి మునిసుబ్రహ్మణ్యం లేవనెత్తినచర్చ

(ఒంగోలు అర్వకేటుగా వుంటూ తన 80 వ ఏట ఒంగోలు మునిసుబ్రహ్మణ్యంగారు ఈ నెల మొదటివారంలో కాలధర్మం చెందారు. వారి జీవిత విశేషాలనుగూర్చి శ్రీ కె. వి. రమణారెడ్డి, బం. గో. రె. వ్రాసిన వ్యాసానికలు దిగువయిస్తున్నాము).

—సం. జ. రై.

వదిహేడేళ్ళక్రితం 1952 లో తొలిసారిగా నాకు ఒంగోలు మునిసుబ్రహ్మణ్యంగారి పరిచయమైంది. నేనప్పుడు ఒంగోలు కాలేజీలో వుండేవాణ్ణి. అప్పటికే అయన షష్టివూర్తి వయస్సున వున్నాడు. మేమిద్దరం వెలవాడలో జరిగిన గురజాడ అయంతినభలో పాల్గొనేందుకు కలిసి ప్రయాణం చేయవలసివచ్చింది. అప్పటి వరకూ గురజాడ వాఙ్మయంగురించి నాలో ఉండిన ఉబలాటం అనాటినుంచి క్రమబద్ధమైన ఉత్సాహంగా మారింది అరాధన నుంచి నామనస్సు పరిశోధనవైపు మరలింది. దానికి ముసునుబ్రహ్మణ్యంగారే ముఖ్యంగా కారణం.

వచ్చి ఒంటిదాయ, శలాకవంటి చలాకీదేహం, పలచటి ముఖాన వ్యాకాంతంగా వుండికూడా కిష్టమైన చూపులు, మరకా మడతాలేని దుస్తులు, చేత వంకర్ర, తూదినట్టు తొణక్కుండా చల్లగా మెల్లగా గండుకుండలాంటి మాటతీరు–ఆ్లాపకంవున్నంతవరకు అయన రూపు రేఖల స్థూంచిత్రణం యిది. 1956 లో నేను కావలి కాలేజికి వచ్చాక, మళ్ళీ అయన దర్శనమే చేనుకోలేదు. అయితే గురజాడ వాఙ్మయాన్ని తరచిచూచేకొద్దీ, ముసునుబ్రహ్మణ్యంగారిమీద గౌరవాభిమానాలు నాలో పెరుగుతూనే వచ్చాయి. నాలుగైదేళ్ళనుండి మాటవడిపోయి మందాసికంటిపెట్టుకొనివుంటూ వస్తున్నారని వింటూవచ్చారు. పోయారని నాకు మొన్ననే తెలిసింది. మదరసాగినవండురాలిపోయింది.

ముసునుబ్రహ్మణ్యంగారు మన ఒంగోలు వెంకటరంగయ్యగారి తమ్ముడే కాబట్టి నెల్లూరివారికందరికీ ఆత్మీయులు. ఆరోజుల్లో విజయరామగజపతి, ఆనందగజపతి మహారాజాల ధర్మమా అని విద్యలనగరంగా విలసిల్లుతూవచ్చిన విజయనగరానికి వెళ్లారు. వీరబ్రాహ్మణపిల్లలకు అప్పారావు వంతులుగారు నిస్తానంమంది తృణమో పణమో ముట్టజెప్పిస్తూ వుండేవారు.

శ్రీ కె. వి. రమణారెడ్డి
★
బం. గో. రె.

అప్పట్లో (1904) అయనమాటకు బాగా చెల్లుబడి. వీవారాణికి అంతరంగిక కార్యదర్శిమరి! అయితే చేసేనహాయం దానంలాగుండకూడదు. కాబట్టి మునిసుబ్రహ్మణ్యంగారిని చేరదీసి తమ ఇంటిలోనే వసిబెట్టారు. ఏంవసి? పాతవుస్తకాలలో తలదూర్చి విజయనగర వంశావళికి భాగాలను అంగీకరించిఅచ్చువేయించేవసి. పాశ్చాత్య గ్రంథాలనుంది తెలుగు సాహిత్యం చదువుకొన్నదానికంటే అప్పారావుగారి గ్రంథసంచయంనుంది ఎక్కువ చదువుకొంటూ మిత్రసాహవరుడుగా సహృదయుడుగా తయారైన ఈ అనాథినవయుకుడు, Prabhadham Pedigrees నమఃపూర్వకం లోనూ, వీరేశలింగంగారి ఆంధ్రకవుల చరిత్రమునంన్కరించి అభివృద్ధికరించే కృషిలోనూ, అప్పారావుగారికి మానవోపకరణమయ్యారు. చదువుముగించుకొని కాకినాడ కళాశాలలో ట్యూటరుగానూ లెక్చరరుగానూ కొన్నాళ్ళుసనిచేసి, చివరకు ఒంగోలులో వకీలుబోర్డు కట్టారు.

గురజాడ వాఙ్మయ పరిశోధకునికి ముసునుబ్రహ్మణ్యంగారు చేసినసహాయం ఇంతింతకాదు. కన్యాశుల్కనాటకం ద్వితీయ ముద్రణకు (1909) ముందు వెనుకల అప్పారావుగారితో అయన సాగించిన ఉత్తర ప్రత్యుత్తరాలే లేకుంటే, వాటిక రంగంగురించి విశాలంగానూ, కన్యాశుల్కనాటకవిశేషాలనుగురించి వ్యక్తిగతంగానూ అప్పారావుగారి అభిప్రాయాలు విన్నట్టి పాత్రైవుండేవి. అప్పారావుగారు మరణించిన ఇరవైఏళ్ళతర్వాత 1936 లో 'హిందూ' పత్రికలో ఈ ఉత్తర ప్రత్యుత్తరాలను ముద్రణకిద్దారు. మన 'నుబోధిని' పత్రికలో వునర్ముద్రికాలయ్యాయికూడా.

సాంప్రదాయికమైన నైతిక దృక్పథంగల మునిసుబ్రహ్మణ్యం కన్యాశుల్క నాటకాంతర్గతమైన 'అవినీతి' చిత్రణంగురించి ధైర్యంగా ఆక్షేపించినవుడు, మానవీయ దృక్పథంతోటి ఆధునిక భావనతోటి అప్పారావుగారు ఓపికగా వివరమైన సమాధానాలిచ్చారు. అప్పారాయ కవి హృదయావిష్కరణకు యిలా కారణభూతులయ్యారు. వేదం వేంకటరాయశాస్త్రులకూ అప్పారావు వంతులుకూమధ్య సద్భావసేతువు నిర్మింపజేశారు. నెల్లూరు మాండలిక పదాల భావికాను అప్పారావుగారికి అందించారు. మొత్తంమీద, అప్పారావు 'భాన్వుడ' అయితే తాము అయనకు 'బాస్వెల్' కాగలిగారు. ఆరోజుల్లోనే (1906–1909) అంతమాత్రం అనిపించుకొనివున్నారు.

సాహిత్య బంధుత్వంకూడా అట్టాతంగా వుండిపోయిన యీ సహృదయుడికి నా నృత్యంజలి.

★ ★ ★

కె. శే. ఒంగోలు మునిసుబ్రహ్మణ్యంగార్ని గూర్చి శ్రీ కె. వి. రమణారెడ్డిగారు వ్రాసిన వ్యాసానికము పదివారు. అత్యంత స్వల్ప వ్యవధిలో పిడైనా వాలుగుమాటలు వ్రాసినవంవమని అడిగిందే తడువుగా 'నృత్యంజలి' పూర్వకంగా గబగబా వ్రాసి వంపిన వ్యానమే అయినా శ్రీ సుబ్రహ్మణ్యంగార్ని గూర్చి మొత్తంమీద ఎంతో వుదాత్తమైన చిత్రణనే అందించగలిగారు.

అయినా ఇంకా చెప్పుకోవల్సిన వివరాలు కొన్ని లేకపోలేదు. వాటిని వూరించే కావత్తు నాలోటి వాడికి లేకపోయినా ఆ సాహసానికి వొడిగట్టినందుకు క్షమార్హుణ్ణి.

రమణారెడ్డిగారు ముని సుబ్రహ్మణ్యంగారు మన కె. శే. ఒంగోలు వెంకటరంగయ్యగారి తమ్ములన్నారు. తమ్ముడుకాదు, వెంకటరంగయ్యగారి అన్న కుమారులే అయినా, వారిద్దరిమధ్య వాకవిధంగా అన్నాతమ్ములవంటి బాంధవ్యమే వర్ధిల్లింది. వీరిద్దరిమధ్య సాగిన వుత్తర ప్రత్యుత్తరాలు కూడా సాహిత్యపరంగా ఎంతో

—కొరవ 8 వ పేజీలో

శింగరాయకొండ గ్రామ పంచాయతీవారి

టెండరు నోటీసు

★★★★★★

నెల్లూరుజిల్లా, కందుకూరు తాలూకా, శింగరాయకొండ గ్రామ పంచాయతీ పరియాలో యీక్రింద మదహారించిన వనులు చేయుటకుగాను 20-2-69 తేది గురువారము సాయంత్రం 3 గంటల వరకు యీక్రింద నంశకముచేసినవారిచేగాని, వారిచే అధికారము పొందినవారిచేగాని సీట్లు వేయబడిన టెండర్లు తీసుకొనబడి, అదేరోజు సాయంత్రం 3-30 గంటలకు నదరు టెండర్లను హాజరైన టెండరుదారుల నమక్షమున తెరువబడును. ధరావతు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. యితర వివరములు అఫీసు వనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వ. నె.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తము	ధరావతు మొత్తము
(1)	పట్టాభిగారివీధికి మెటలురోడ్డు వేయుట	రూ. 2400/-	రూ. 120/-
(2)	కూనవుర్రెడ్డివారివీధికి మెటలురోడ్డు వేయుట	రూ. 2300/-	రూ. 115/-
(3)	కరేడు వెంకటనరను యింటివద్దనుండి పాదర్తి మళ్ళయ్యగారి యింటివరకు లెవల్ చేసి గ్రావెలురోడ్డు వేయుట.	రూ. 600/-	రూ. 30/-
(4)	శాశ్వత యిండ్లనెంబర్ల వదకమునకు నెంబరింగు ప్లేట్లు మరియు బిడిపేర్లు బోర్డులు నిర్మాణము చేయుట		
(5)	గ్రావెలింజనుకర్రీలు రెండుచేతులు గలబి రెండుకర్రీలవద్దయిచేయుట		
(6)	వైటుసామానులు తీసివేయుటకు దిన్నబండి డబ్బుతోనహా నిర్వహించుట.		

—వి. యస్. ఆర్. కృష్ణమూర్తి.
కార్యనిర్వహణాధికారి - శింగరాయకొండ. 7-2-69.

మన విశేషలింగంపంతులుగారినిగూర్చి
తమిళ జాతీయ మహాకవి
సుబ్రహ్మణ్యభారతి వ్రాసిన తమిళనవల

చంద్రిక కథ

(గత సంచిక తరువాయి)

నాలుగో ప్రకరణం:
మూడో భాగం

అయ్యంగారు:– అ కారణాలేవిటో కొంచెం వివరంగాచెప్పండి పంతులుగారూ.

పంతులుగారు:– అ వనిమనిషికి ఈవళకూడా విద్యాగంధంలేదు. విద్యాభ్యానం లేకపోయినా వుత్తమ కులజాలైన కన్యలకుండే నంస్కారాయ, నాగరికత, ఆదార వ్యవహారాలు, ధర్మజ్ఞానం యిట్టి వనితలకుండవు. పిల్చుబ్బి చదివిస్తే ఆ అమ్మాయిని మీరు చేపట్టడం తగనివనే అని తోస్తున్నది.

అయ్యం:– మంది విద్యాజ్ఞానం, పదభ్యానం, వక్కశీలం, నంగీతజ్ఞానంగల నలక్షణ శోభితైన కన్యనే వివాహం చేనుకోవాల్నని నిర్ణయించుకున్నాను. కానీ అదంతా నిజమైన ప్రేమ నా హృదయంలో వుదయించేందుకు పూర్వం జేనుకున్న నిర్ణయం. ఇప్పుడు మన్మథుడు నా హృదయంలో సింహానానీనుడై వేశోభిరుగా అజ్ఞాపిస్తున్నాడు. విద్యగొన్నదికాదు, శీలం వున్నతమైందికాదు, ప్రేమ అనేది శవంతానుమధురమైంది. మిగిలినవన్నీ తరకలు. ప్రేమ వొక్కటే అత్యంతవున్నతమైనది. ఇంకాకూడా తక్కువజాతి కన్యలు వుదిత ధర్మజ్ఞానతూమ్యాలని తలందడం తగదు. అన్ని జాతుల్లోనూ ధర్మాభిజేశంగల స్త్రీ వురుమణులుంటారు. దాన్ని వుల్లంపించేవారు అంతజాతుకూడా వుంటారు. కులినుల నాగరికత మార్గాలను, శక్కువ కుల వనితలు త్వరలోనే నేర్చుకుంటారు. ఈ నాగరికతాభ్యాసానేవి ధనం చేత, స్థానంచేతనే కలగుతున్నాయి అవి వరంపరాగతంగానే వుండాలనే నియమంలేదు. అభ్యానంచేత పిర్చుతాయి. వాతో వొక సంవత్సరం వుంటేచాలు, అ వనిమనిషికి నాగరికత నడకలన్నీ బాగా నహజంగా అబ్బుతాయి. విద్యాభ్యాసాదులనుకూడా త్వరగానే వచ్చేటట్టు అన్నివీర్పాట్లుచేస్తాను.

పంతులు: వ్యవహార విజ్ఞానంలేని 14 సంవత్సరాల బాలుడు చెప్పేనూటయివన్ని. 30 సంవత్సరాలై వున్న త నర్కారు నుద్యోగంలోవుంటూ నకలవిధ లౌకికాను భవాలుండే మీవంటివారు యిరీతిగా వాదించడం నాకు వింతగావుంది. ప్రేమ అనేది మూన్నాళ్ళముచ్చట. కొత్తదనం పోనిపోగానే ప్రేమకూడా మాయమవుతుంది. ఉన్నతమైన విద్యాబుద్ధులచేత, నద్భీలముచేత దంపతులమధ్య పిర్పడే అన్యోన్య అనురాగమే చిరస్థాయిగా వుంటుంది.

అయ్యం: మూన్నాళ్ళలో మారిపోయే నూతన అవేకాన్ని ప్రేమఅనడం నరిగాదు. అది కేవలం భ్రాంతి. ఆ భ్రాంతికి నా హృదయంలో కావులేదు. ఈ అవేకాలు, భ్రాంతులు కలక్కుండా నా మనస్సును దక్కదిద్దుకునేవున్నాను. ప్రేమ అనేది దేవలోకంలోని దివ్యవస్తువు. ఇహలోక జీవితం మారినా అది మారదు. సావిత్రి–సత్యవంతులూ, లైలా–మజ్నూ, రోమియో–జూలియట్‌లు పొందిన అనురాగానికే 'ప్రేమ' అంటారు. అది నశించని నిత్య వస్తువు. హిమవత్పర్వతం సముద్రంలో శిలినా ప్రేమ నిలువలంకాదు. అట్టి మహత్తరమైన పవిత్ర ప్రేమ అ వనిమనిషిపై కల్గిందివాకు.

చెబితివాచెవులో శంఖాదివద్దు అనేకసితుల్ని రీతుల్ని వివరించి అ వనిమనిషిపై అయ్యంగారికి కల్గిన వ్యామోహాన్ని పోగొట్టేందుకు పంతులుగారు నకలవిధాల ప్రయత్నించారు. పంతులుగారు మాట్లాడుతుండగానే అయ్యంగారు గురకలుపెట్టడం ప్రారంభించారు. పంతులుగారి ప్రబోధం వారికి బుద్ధించలేదు. దీన్ని పంతులుగారు తెల్సుకుని– నేవుసయం దీన్నిగూర్చి మరింతగా చర్చించకుండాం, ఇప్పుడు నిద్రపోదాం– అన్నారు.

అయ్యం: అలాగేచేద్దాం. కానీ మనం నిద్రపోకముందే దయచేసి మీరు నాకు కొన్నివిషయాల్ను వివరించాలి ఇంతకూ అ వనిమనిషి ఎవరు? ఆమె పేరేమిటి? ఏ జాతి? ఆమె తల్లిదండ్రులు, బంధువులు ఎక్కడున్నారు?

పంతులు: అ అమ్మాయిపేరు మీనాక్షి. యాదవులు. బంధువులనంగతి నాకు తెలియదు. అరెరే! ఇందులో వొక ముఖ్యమైన

తెలుగు తర్జుమా
గోపాల–కృష్ణ–రాఘవ

విషయాన్నే మనం చర్చించలేదు. ఒకవేళ ఆ అమ్మాయికి యివ్వటికే వివాహం అయిందేమో?

అయ్యం: దాన్నిగూర్చిన నంశయం మీకక్కర్లేదు. పొద్దునే ఆమెకంతాన్ని చర్చించాను. ఆమెమెడలో వున్నిపాపి

పంతులు: మాంగల్యం వొకవేళ రహస్యమున వుండివుండవచ్చు. తమ చూపుల కది కనబడివుండక పోవచ్చుగదా.

అయ్యం: ఆ విషయంలోకూడా మీకు యోచనవద్దేడు. కామానికి కండ్లులేవని కొందరు తప్పుడుసామెత నృష్టించారు. ప్రేమకు వాడిగలిగిన చూపులున్నాయి. నేను జాగ్రత్తగానే చర్చించాను. వున్ని లేదన్నదే నిశ్చయం. ఆ అమ్మాయి అవివాహిత. ఆమె ముఖంచూడగానే పెండ్లి కాలేదనేవిషయం స్పష్టపడింది. ఈ విషయంలో నాకు అనుభవంకాస్తె ఒక స్త్రీ ముఖాన్ని నేను చూడగానే ఆమె కన్యయిందీ, వివాహిత దీ తెల్సిపోతుంది. అది అబ్బావుండనిండి. ఆమె బంధువు లెక్కడున్నారో తెలియకపోయినా ఆమెను గూర్చిన యితర వృత్తాంతాలు మీ కేమి తెల్సో నాకొంచెం చెప్పండి.

పంతులు: ఆమె పూర్వోత్తరాలేమి నాకు తెలియు. స్థిగా నా సొంత వనిమనిషీ కాదు. ఇక్కడే యీ పిడిలోనే నాలుగైదిండ్లతర్వాత నా మిత్రుడు వెంకటాచల నాయుడుగారున్నారు. వారు బ్రహ్మానంద్‌కాలికి చెందినవారు. ఈ యింటి యజమానికూడా వారే. ఈవనిమనిషి వారింట్లో వుండింది మొదట వనిచేస్తూ. ఇక్కడ మేము ఐదుయ్యిళ్ళున్నాక, నాభార్యకు నహాయంగా ఇంటివద్దు చేస్తూ చేదోడు వాదోడుగా వుండేందుకు నాయుడుగారు యీ అమ్మాయినిక్కడకు పంపారు. మేము రాజమహేంద్రవరం పొయ్యేటప్పుడు యీ అమ్మాయి మళ్ళీ నాయుడుగారింటికి పోతుంది.

అయ్యం: శేవదయం నేను నాయుడుగార్ని కల్సుకోవాలి. వారు యిక్కడికి వస్తారా లేక మనమే అక్కడికిపోదామా?

— కొరవ 10 వ పేజీతో



⊕ కనిగిరిలో మరో చిట్‌ఫండ్ మోసం-
ఇక్కడకూడా ఒక స్త్రీయే!
⊕ పలిదేవి బ్రిడ్జి - కలెక్టరు హామి
⊕ రామలక్ష్మణులు; కృష్ణార్జునులు-
ఎందుకీ పొగడ్తలు?
⊕ పద్మనాభునిసత్రం కుప్పదహనం
⊕ ముత్తుకూరు హోంగార్డు క్యాంపు
⊕ సూళ్లూరుపేటలో 'అన్న'కు సంతాపం

కనిగిరి మోసం

చిట్‌ఫండ్ మోసాలు ఒక్కచోటకాదు; అన్నిచోట్లా జరుగుతున్నట్లున్నాయి. ఆమధ్య ఆల్లూరులో ఒక అమ్మగారు బోర్డు తిప్పి అంతులేకుండాపోయారు. అట్లనే కలిచేడులో ఒక కలికి మోచేయిచూపి అడ్రసు లేకుండాపోయింది. ఇప్పుడు కనిగిరినుండి అలాంటి మోసపువార్తే ఒకటి వచ్చింది. మోసంచేసినతల్లి, మోసపోయినాయన యిద్దరూచదువుకున్నవారేకావడం విశేషం. ఈ వ్యాయిపేటు చిట్‌ఫండులను చట్టరీత్యా నిషేధించే అవకాశముందో లేదో కాని కనీసం చదువుకున్నవారైనా వీటిని ప్రోత్సహించకుండడం మంచిది. గడ్డితిని నాలుగు రూపాయలు పొదుపుచేసి ఇలాంటివాళ్ల ముఖానకొట్టి వేదనపడడంకంటే, ప్రభుత్వపరంగా వున్న స్మాల్ సేవింగ్సువంటి వాటిలో ఎందుకు కట్టుకోకూడదు?

మోసంచేసినామె కనిగిరి తాలూకా పిరువారివల్లెలో ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయిని అట; పేరు శ్రీమతి టి. దేవమ్మ. మోసపోయినాయన - కనిగిరి హయ్యర్ సెకండరీస్కూలు హిందీపండితుడుగా పనిచేస్తుంది, ఇవ్వడు సైదాపురంకు బదిలీ కాబడిన శ్రీ టి. కృష్ణమూర్తి. ఈ చీటీ వ్యవహారం 1966 సంవత్సరానికి సంబంధించింది. ఇందులో 14 మంది సభ్యులట; చీటీమొత్తం రూ. 350 లట. పావం నెలకు రూ 25 ల చొప్పున కట్టాడట; సైదాపురం పోయినతర్వాతకూడా కట్టాడట. అతరు వరకు పాడుకోలేదట. ఏనెలకానెల లెక్కపక్క క్రమంతప్పకుండా సైదాపురంకు వ్రాసేదట. ఆఖరున డబ్బు పంపలేదట. వ్రాయంగా వ్రాయంగా ఒక్కసారిమాత్రం రూ. 100 లు పంపిందట. అంతే! అలవ్యంగానైనా జవాబులు వ్రాస్తుంది. కృష్ణమూర్తిగారు ఆమె వ్రాసిన రెండుపుత్తరాలు కూడా ఈ వార్తతోబాటు పంపారు; 1969 జనవరి 2 తేది వ్రాసిన వుత్తరంకూడా అందులో ఒకటి. తాను డబ్బు చెల్లించకపోవడానికి ఏవేవో కారణాలు వ్రాస్తుంది;

—తరువ 12 వ పేజీలో



★ మున్సిపాల్టీ-సినిమా బ్యానర్లు, బంకులు ★★ చాపగడ్డలనుండి 'గ్లూకోజ్'-అరటి, తాటి, కలబందనుండి "సెల్యులోజ్" ★★★ పక్కల తాసిల్దారు మరణం-
★★★★ సాహిత్యమూ - ఆర్టూ.....

సినిమా పోస్టర్లపై మమత వహించిన మన నెల్లూరు మున్సిపాల్టీవారు వసూలు చేస్తున్న 'పన్నులబండారం'గూర్చి గత వారం కొంత చదివారు. ఈవారం నెల్లూరు సినిమా థియేటర్‌వాళ్లు వివిధరోడ్ల జంక్షన్‌లలో పెద్దపెద్దనాములంత ప్రమాణాల్లో సినిమాల అడ్వర్టయిజ్‌మెంట్ బ్యానర్లు-బోర్డులు కట్టినందుకుకూడా మన మమత వహించిన నెల్లూరు మున్సిపాల్టీవారు వసూలుచేస్తున్న పన్నుల మొత్తాల్లోసెకండాల లెక్కలు కనపడుతున్నాయి. దాఖలాలు కావాలా? మొన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో చేర్మన్‌గారిచ్చిన లెక్కలే పరిశీలించండిదాల.

సినిమాహాళ్లు	రూ. పై.
1) వెంకటేశ్వరటాకీస్	90-00
2) లీలామహల్	75-00
3) శేష్‌మహల్	20-00
4) రంగమహల్	20-00
5) వినాయక	—
6) శ్రీరామ్	—
7) కనకమహల్	—
8) విజయలక్ష్మి	27-00
9) విజయమహల్	54-00
10) కొత్తహాల్	—

నెల్లూరులోవున్న సినిమాహాళ్ళ సంఖ్య మొత్తం పదకొండు. మరి మున్సిపాల్టీవారి

—తరువ 11 వ పేజీలో

ఒకరిది పాదయాత్ర- ఇంకొకరిది కారుయాత్ర- అందరిదీ పంచాయతీయాత్రే!

-జి. ప. ను చంద్రశేఖరరెడ్డికి ఇస్తున్నాడు శ్రీ ఆనం సంజీవరెడ్డి
-ఏ.సి. స్థానాన్ని సంజీవరెడ్డికి సమర్పిస్తున్నాడు శ్రీ చంద్రశేఖరరెడ్డి
-పేర్లు ప్రకటనలు లేకుండా ప్రచారం ప్రారంభించారు ఇంకోవర్గీయులు!

శ్రీ ఆనం సంజీవరెడ్డిగారి పాదయాత్ర కొనసాగుతూనే వున్నట్లుంది; ఐదవ మజిలీగా కోట సమితిలో జరిగింది. మరో ప్రక్క జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారు అవర్గ ముఖ్యులతో కారుయాత్ర సాగిస్తున్నారు. అది గాంధీ యాత్రాకాదు, ఇది కాంగ్రెస్ యాత్రాకాదు; రెండూ పంచాయతీ ఎన్నికల రాజకీయ యాత్రలు మాత్రమే! అందువల్ల ఆ పాదయాత్రను, ఈ కారుయాత్రను మనం పంచాయతీ యాత్రల్క్రిందనే పరిగణించడం వుచితంగా వుంటుంది.

పాదయాత్రలో ఆ పాత చంద్రశేఖరరెడ్డి వగైరా లేరాని; కారు యాత్రలోమాత్రం మంత్రి చెంచురామానాయుడు, పార్లమెంటు సభ్యుడు రేబాల దశరథరామరెడ్డి, రాష్ట్రకాంగ్రెస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. సి. కొండయ్య, శాసనసభ్యులు, రేబాల దమయంతీదేవి, కోరాబత్తిన చిన్నయ్య వగైరాలంతావున్నారు. మొత్తానికి రసవత్తరంగానే వున్నాయి రెండు యాత్రలూ! ఈ రెండుయాత్రలనుగూర్చి మాకొచ్చిన వార్తలను సంక్షిప్తంగా దిగువ ఇస్తున్నాము-

కోట సమితిలో సంజీవరెడ్డిగారి పాదయాత్ర 10, 11 తేదులలో జరిగింది. ముత్యాలపాడు, నాందారమ్మపేట, పాలిచర్లవారిపాలెం, పిడతలపూడి, చేడిమాల, తిక్కవరం, కలువకొండ, ఉడతావారిపాలెం, వద్దిఅండ్రిక, వల్లిపేడు, వల్లమాల, బల్లవోలు, చింతవరం, రామారెడ్డిపాలెం, అంకులపాటూరు గ్రామాలను చూదారు. రెండురోజుల్లో 28 మైళ్ళు నడిచారట. ప్రతి గ్రామంలో సభలు, సందడులు దండిగానే వుండినాయి; నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి రాజ్యంకాబట్టి కోర్కెల చిట్టాకూడా పెద్దదిగానే వుండినది. ఆ వివరాలన్నీ ఇవ్వాలంటే ఈ రెండురోజులయాత్రకే ఈ పన్నెండుపేజీల పత్రిక సరిపోతుంది. అందువల్ల విశేషాలతో ముగిస్తాము-

పాదయాత్రకు 'పద్మశ్రీ' శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారుముత్యాలపాడులో ప్రారంభోత్సవం జరిపారట. పాదయాత్రకు ప్రారంభోత్సవమంటే నాకేమీ అర్థంకాలేదు. ముద్దముద్దకు బిస్మిల్లా అన్నట్లు తడవతడవ ప్రారంభోత్సవమెందుకో అసలే అర్థంకాలేదు. ఈ అధిక ప్రసంగం మనకెందుకు; బాలకృష్ణారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు!

అయా సభల్లో నాయకుల ప్రసంగాలను వడకడితే తేలిక సారాంశాలు-

"జిల్లాపరిషత్ చేర్మన్‌గా శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు ఎన్నికకాగలరు. అందరూ వారికి సహకారాన్ని అందజేయాలి. కోట సమితి అధ్యక్షుడుగా శ్రీ శ్రీనివాసులురెడ్డే ఎన్నికకాగలరు"- సంజీవరెడ్డిగారి మాటలివి.

ఇక చంద్రశేఖరరెడ్డిగారు: జిల్లాలో ఏ. సి. ను బ్బారెడ్డిగారు లేనిలోటు ఇప్పుడు తెలుస్తున్నది. రాష్ట్రస్థాయిలో జిల్లాకు ప్రాతినిధ్యం వహించి కృషిచేయగల సమర్థుడైన నాయకుడు లేనిలోటును శ్రీ సంజీవరెడ్డి తీర్చగలరు.

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: వల్లిపేడు పంపింగుస్కీము, ముట్టెంబాక కాల్వ మంజూరు అయినప్పటికీ స్థానిక శాసనసభ్యుడుగా (అంటే వేమారెడ్డి రామచంద్రారెడ్డి అన్నమాట -సం.) స్టేలు తెప్పించి అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుతగులుతున్నాడు. స్టేలు తేవడమే శాసనసభ్యుని పనిగా వున్నట్లుంది.

నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి: సంజీవరెడ్డి మంత్రికాగలరు.

-ఇదీ ఆ ప్రసంగాల సారాంశం. సంజీవరెడ్డిగారిగూర్చి చంద్రశేఖరరెడ్డిగారి మాటలు పేవరికార్డులాగా వుంటున్నవి కాని; సంజీవరెడ్డిగారు మాత్రం ఒక కొత్త విషయాన్నే ప్రకటించారు- జి. ప. చేర్మన్ పదవికూడా చంద్రశేఖరరెడ్డిగారేనట. ఇది ఆ వర్గం వైఖరికి సూచన. ఇంకోవిశేషం బాలకృష్ణరెడ్డిగారి ఆశీర్వాదం. ఈ పాదయాత్రలో ఇంతకంటే విశేషాలేమీలేవు.

★ ★ ★

ఇక ఆవతల వర్గంలో మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారు పాదయాత్రకాదు కాని, పంచాయతీ యాత్రమాత్రం ప్రారంభించినట్లే వున్నారు. వీరియాత్ర కారులో జరిగినా, ఏ విధమైన ఆడంబరమూ వున్నట్లులేదు. ఎక్కడో ఒకటి రెండు చోట్ల తప్ప సభలు గిభలులేదు, స్వాగతాలు సత్కారాలూలేదు, తప్పెట్లు తాళాలులేదు- అంతా చల్లగాజరిగిన యాత్రగావుంది.

ఆర్. డి. ఆర్., వేమారెడ్డి వెంకురెడ్డి, పెళ్లకూరు రామచంద్రారెడ్డి వగైరవగైరాలతో చాల సమితుల్లో, చాలగ్రామాలు చూచినట్లున్నారు- సందడిలేకుండా! ఈ వారంలో మాత్రం రెండుచోట్ల మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారి కోసంగా సభలు జరిగాయి. మంగళవారం సాయంత్రం నెల్లూరు తాలూకా కలివెంపాలెంలో, బుధవారం సాయంత్రం కోవూరు తాలూకా పవ్వేరులో.

కలివెంపాలెం సభకు చాలమంది వచ్చారు. సభలో గ్రామస్తులెంతమందో, బయటనుండి వచ్చిన గోపాలకృష్ణారెడ్డి బృందంవారు అంతమంది వుండినారా అనిపించింది. వెంకటగిరి ఓలేపల్లి వెంకటసుబ్బయ్య, గూడూరు కుమారస్వామిరెడ్డి, వెంకటాచలం కె. రామిరెడ్డి, మెట్టా రాజగోపాలరెడ్డి వగైరా వగైరాలంతా అదనంగా వచ్చినవారు. ఇక మామూలు బృందం మీకు తెలుసు.

పోతల వెంకటకృష్ణారెడ్డిగారు అట్టహాసంగా సభను ఏర్పాటు జేశారు. మంత్రిగారి బృందం వచ్చి రావడంతోటే నేరుగా ఆయన వ్యక్తిర్థి చెంచురామరెడ్డి ఇంటికి 'టీ' కి పోయారు. ఇది ఈ వర్గంవారిలో

—తరువ 11 వ పేజీలో

సూళ్ళూరుపేట గ్రామ పంచాయతీ - నెల్లూరుజిల్లా

టెండరు నోటీసు

★ ★ ★ ★ ★ ★

సూళ్ళూరుపేట గ్రామ పంచాయతీవారి యీ క్రింద కనుపరచిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు 24-2-69 తేదిన మధ్యాహ్నము 3-30 గంటల లోపల కోరబడినవి. టెండరుదారులు నిర్ణీత డిపాజిట్‌ను చెల్లించి, టెండర్లను దాఖలు చేసుకొనవలయును. సదరు టెండర్లు, టెండరుదారుల సమక్షమున అదేరోజు సాయంత్రము 4 గంటలకు యీ క్రింద సంతకము చేసినవారిచేగాని - వారి అనుమతి పొందినవారిచేగాని తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకోవలెను.

వ. నె.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	కట్టవలసిన డిపాజిట్టు
(1)	యానాదికాలనీనుండి రైల్వేగేటువరకు తారురోడ్డు వేయుట.	రూ. 3000/-	రూ. 150/-
(2)	బస్టాండు కాఫీహోటలుకు [ఉ] వైపున షెడ్ మరియు తలుపులు నిర్మించుట.	రూ. 1000/-	రూ. 50/-
(3)	బస్టాండుప్రక్కనున్న కిస్టియన్‌పాలెం బావిదగ్గర రూము నిర్మించుట మరియు బస్టాండు కాఫీహోటల్ లో నున్న పోర్చుపవర్ మెటాలను రూమియందు అమర్చుట.	రూ. 2000/-	రూ. 100/-
(4)	అరుంధతివాడలో రోడ్డువేయుట.	రూ. 1600/-	రూ. 80/-

-ఎస్. మస్తాన్ - స్పెషల్ ఆఫీసరు.

నెల్లూరు వార్తలు
విలేఖరుడు

నాయుడుగారు

మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారు తిరుపతిలో శ్రీ నీలం సంజీవరెడ్డిగారి కుమారుని పెండ్లికి హాజరై, 10 తేది నెల్లూరుకువచ్చి 13 తేది వరకు టి. బి. లో మకాంవేసి, కావలిమీదుగా హైదరాబాదు పోయారు.

బస్సుల గలభా

కొత్తరూట్లు. కొత్త టి. పి. లు పాత బస్ యజమానులలో తీవ్రఅలజడిని కల్గించినట్లుంది. కొందరు ఆర్. టి. ఓ. గారి మీద ఆగ్రహావడి పోతున్నారు. మరికొందరు యజమానులు తప్పన్నవైఖరి అవలంబిస్తున్నారు. ఈ గొడవనుగూర్చి తర్వాత పరిశీలిస్తాం.

దొంగనోట్ల వ్యక్తి అరెస్టు

ఇంటింకి సుబ్బారామరెడ్డి అనే వ్యక్తిని రూ 5 ల దొంగనోట్లతో ఒంగోలు పోలీస్ అరెస్టు చేసిందట వివరాలు తెలియదు.

మరో మానసష్టందావా

డి. ఎస్. పి. శ్రీ రామచంద్రరావుగారు ప్రభుత్వానుమతిపొంది 'నెల్లూరునగారా' మీద మాననష్టందావా వేయగా జిల్లాజడ్జి గారికోర్టులో విచారణ జరుగుతున్నది.

చిన్నసవరణ: వేలూరు సుబ్బారాయుడు గారు వేసిన మానసష్టందావాలో నెల్లూరు నగారా సంపాదకుడు, ప్రింటరు, రచయితలకు సంబంధించి విధించబడిన జరిమానాలు, శిక్షలవార్తలో ఒక చిన్న పొరపాటుండని ఎత్తి చూపారు. అది శేషయ్యగారికి విధించబడిన జరిమానా రూ 500 లు కాదు; రూ 1000 లనేది ఒక సవరణ. మరోసవరణ - ఆదిశేషయ్యగారు 60 ఏళ్ళ వయస్కుడు కాబట్టి, శిక్షలేకుండా జరిమానా విధిస్తున్నామని తీర్పులో వుదహరించారట.

ఇంతకూ వీరికి విధించబడిన శిక్షలు, జరిమానాలు అప్పీలులో అమలుజరగకుండా తాత్కాలికంగా నిలపబడినవి.

సేవకు గుర్తింపేది?

పరిమళ అనే బుద్ధి సమితిలో ముఖ్యసేవికగా పనిచేసింది. ఆమెను సేవాస్వరూపిణి అనడం పొగడ్తకాదు మహిళాసంఘాలను చైతన్యవంతంగా పనిచేయించడంలో, ఇతర కార్యకలాపాలలో ఆమె ఎంతో విలువైనసేవచేసింది. తాను, తన పేరు వెలుగులోకి రావడం ఇష్టపడేదికాదు. ఏదైనా వార్తలోకూడా తనపేరు ప్రకటించడం ఆమె కిష్టముండేదికాదు. కత్తిలేని యుద్ధరు కడుతుంది. అతి నిరాడంబరంగా వుంటుంది. అటువంటి చిత్తశుద్దిగల, సేవాభిలాషగల అధికారిని అక్కడనుండిమార్చి చిల్లకూరుహోంకు వేశారు; అక్కడా వుండనివ్వకుండా రివర్షుచేసి సిద్దిపురంకువేశారు; వారం రోజులలో అదీ రద్దుచేసి పొదలకూరులో నియమించారు. సేవ చేయదలచుకున్నవాళ్లకు ఏచోటైనా ఒకటే. కాని మన ప్రభుత్వంలో సేవకు లభించేగుర్తింపు ఇదేనా అనిపిస్తుంది.

'పద్మశ్రీ' కి సన్మానం

"పద్మశ్రీ" గౌరవపాత్రుడైన శ్రీ బాలకృష్ణారెడ్డిగారికి రిపబ్లిక్ దినోత్సవంనుండి సన్మానపరంపరలు జరుగుతూనేవున్నాయి. ఇందులో విద్యానగర్ రోటరీ సన్మానం తలమానికమైంది. ఈ సభల వివరాలు ప్రత్యేకంగా మరువారం.

భీమేశ్వర క్షేత్రంలో రైతు సదస్సు

అభ్యుదయ రైతుసంఘం అధ్వర్యాన, విద్యానగర్ (వాకాడు) సమీపంలోని భీమేశ్వర వ్యవసాయక్షేత్రంలో 28-2-69 తేది ఉదయం రైతు సదస్సు జరుగుతుంది. వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ కాసిం అలీ, వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనాడైరెక్టరు శ్రీసి.హెచ్.కృష్ణమూర్తి గారలు అధిక దిగుబడినిచ్చు వరి వంగడాలను గూర్చి వుపన్యసిస్తారు. రైతు సంఘ సభ్యులు, పట్టాపావంతులైన రైతులు పాల్గొనాలని అధ్యక్ష, కార్యదర్శులు ఆహ్వానిస్తున్నారు. శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారు రైతు ప్రతినిధులకు భోజన వసతులనుసమకూరుస్తున్నారు.

భీమేశ్వర క్షేత్రంలో ఐ. ఆర్. 8, హంస, తదితరపైర్లు కన్నుల పండువుగా వున్నాయి సదస్సుకు విచ్చేసే రైతులకు ఇవిచూచే అవకాశంకూడా వుంటుంది.

సన్మానం

జ్యోతిషసాముద్రికవేత్త శ్రీ సాతులూరు నరసింహారావుగారికి ఇటీవల నెల్లూరు టౌన్‌హాలు భవనంలో జరిగిన సభలో బంగారు పతకము, గొలుసు, రూ116లు, దుశ్శాలువలతో ఘనమైన సన్మానం జరిగింది. శ్రీయుతులు మరువూరు కోదండరామరెడ్డి, షేక్ దావూద్‌కవి, కోట సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రభృతులు నరసింహారావుగారి శాస్త్ర వైదుష్యాన్నిగూర్చి వుపన్యసించారు. డాక్టరు బె. ఈశ్వరయ్య అధ్యక్షత వహించారు.

మరణం

స్వర్గీయ ఆనం పద్మనాభరెడ్డిగారి ధర్మపత్ని శ్రీమతి లక్ష్మినరసమ్మ 6 తేది హైదరాబాదులో మరణించింది. ఆమె కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధిగ్రస్తురాలై వుండినది. ఈ దిగులతోనే పద్మనాభరెడ్డి గారు రెండునెలలక్రితం హఠాత్తుగా మరణించారు. భర్త అంత్యక్రియలు జరిగిన చోటనే భార్య అంత్యక్రియలుకూడా జరిగాయి. సజీవులుగానేకాదు. దిగతజీవులు గాకూడా వారు సహధర్మదారులే అయ్యారు.

దారుణహత్య

కదన శంకరయ్యఅనే పుణ్యాత్ముడు తన భార్య గోవిందమ్మను నెల్లూరుకు తీసుకవచ్చి, సినిమాచూపి, పెన్నలోకి తీసుకపోయి చంపి పారేసి పోయాడట. అఅమ్మాయి వయస్సు 14 ఏళ్లు. పెండ్లయి నాలుగుమాసాలేనట. ఆమె శీలంపట్ల అనుమానంతో ఈ ఘోరానికి ఒడిగట్టాడట. శంకరయ్యను పోలీస్ అరెస్టుచేసింది.

పొనుపోను మానవులు దానవులైపోతున్నారు!

నెల్లూరు బజారు

మొలగొలుకులు (పాతవి)		685-00
,, (కొత్తవి)		500-00
ఐ. ఆర్. 24		580-00
మిగిలిన అన్నిరకాల ధాన్యం		500-00
జొన్నలు	100 కె. జి.	66-00
సజ్జ	,,	70-00
హైబ్రిడ్ సజ్జ	,,	68-50
రాగులు	,,	56-00
ఉలవలు	,,	65-00

కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శంకరన్‌గారి ఫిబ్రవరి పర్యటన కార్యక్రమం—

15 తేది గూడూరు, 16 గూడూరు నుండి సూళ్లూరుపేట, 17 నెల్లూరుకు తిరిగిరాక, 18 నెల్లూరు, 19 ఆత్మకూరు-రాపూరు, 20 వెంకటగిరి-నెల్లూరు, 21 నెల్లూరు ఆర్. టి. ఎ. మీటింగు, 22 ఆర్. టి. ఎ. మీటింగు, 23 నెల్లూరు, 24 కందుకూరు, 25 కనిగిరి, 26 కనిగిరి నుండి నెల్లూరు, 27 నెల్లూరు-జిల్లా అభివృద్ధిసంఘ సమావేశం, 28 నెల్లూరు.

THE NELLORE DISTRICT

SPORTS AND GAMES MEET

NOTICE

It is proposed to conduct the District Sports and Games Meet to Olympic and other popular games by the Nellore District Sports and Games Association, Nellore from 6-3-1969. Intending teames and individuals are requested to send their entries to the Secretary, District Sports and Games Meet, Nellore (District Educational Officer, Nellore) on or before 22-2-1969 which is the last date for receipt of entries.

This year the Boys teams have deen deleted.

MEN:

GAMES

1. Hockey 2. Foot Ball 3. Volley-ball 4. Basket-ball 5. Ball Badmintion 6. Kabadi 7. Table-Tennis 8. Tennis 9. 22 Bore Rifle Shooting for all. 10. Soft Ball, 11. Cricket.

SPORTS EVENTS

1. 100 Meters run, 2. 500 Mts. run 3. 400 Mts. run, 4. 800 Mts. run, 5. 1500 Mts. run, 6. 5000 Mts. run, 7. 10000 Mts. run, 8. 110 Mts. Hurdles, 9. 400 Mts. Hurdles, 10 High Jump, 11 Broad Jump 12. Triple Jump 13. Pole Vault, 14. Shot-Put, 15. Javelin Throw, 16 Discus Throw 17. 4 X 400 Mts. Relay, 18 4 X 100 Mts. Relay, 19. Weight lifting.

FOR WOMEN (No age restriction):

GAMES: 1. Throw Ball, 2. Ball-Badminton 3. Table Tennis 4. Tennikoit doubles or Ring-Tennis

SPORTS: 1. 100 Meters run 2. 200 Meters run 3. 400 Meters run 4. 80 Meters Hurdles 5. High Jump 6. Broad Jump 7. Shot-Put 8. Javelin Throw 9. Discus Throw 10. 4 X 100 Meters Relay.

Entrance Fee will be charged For:

a) Games Rs. 4/- for each Game
b) Sports Rs 0-50 for each sports event
c) Tennis Rs. 6/- for singles
Rs. 12/- for Doubles
d) Cricket Rs. 25/-

Names of players competing in Games and Sports counter signed by the Heads of Department of institution or organisation and the entrance fees should reach the Treasurer (The District Educational Officer, Nellore) on or before 22-2-69. Entries received after that date will not be considered:

The entries for Tennis will be accepted conditionally subject to availabilty of Tennis Balls.

Draws will be drawn on 23-2-69 at the office of the District Educational Officer, Nellore, at 2-00 p.m. Representatives may be present.

BYE LAWS

1. ELIGIBILITY: All boanafide citizens of Nellore Dt. are eligible. A native of the District should have put in six months residence immediately preceding the commencement of the sports and that this condition is not operative in case of Government Servants who are working in this District.
2. GAMES: No competition shall be held unless atleast 4 times enter for the game concerned. The tournament shall be conducted on the knock out basis.
3. PROTECTS. The decision of all the referees and officials on all points connected with the games and athletics shall be final without appeal. On all disputed questions of law, an appeal any be made in writing to the. Protect Committee which shall be nominnted by the Executive and the decicion shall be final; such appeal shall be preferred by the Captain orally on the spot to the referee or official as the case may be and later by the Manager of the Team in writing within two hours of the conclusion of the game or event. Such written protect should be accompanied by a fee of Rs 5—00 which shall be refunded only in case the protect is upheld.

N. Basavaraju M.A., B.ED.,
Secretary,
The Nellore Dt Sports & Games Association and D. E. O. NELLORE.

S. R. Sankaran I.A.S.
President
The Nellore Dt Sports and Games Association and Collector, NELLORE.

Choose from the wide range of wellknown

STANDARD TRANSISTORS



Sole Distributors for the entire
Nellore District
REDDY & REDDY
Phone: 666.



స్వంత బిడ్డయితే ఎక్కువేమిటి?

పరస్పర విశ్వాసము, ప్రేమాభిమానాలు వుండాలేకాని, స్వంత బిడ్డయినందువల్ల ఎక్కువలేదని శ్రీ పాణకా పిచ్చిరెడ్డి గారు నిరూపించిచెప్పారు.

నాలుగేళ్ళ పసికందుగా ఒక అమ్మాయి వాళ్ళ యింటికి వచ్చింది. ఆ పాప కుల గోత్రాలు, స్థితిగతులు వారికి తెలియదు. వాళ్ళబిడ్డలలో ఒకబిడ్డగా పెరిగింది. ఇంటిలోని అందరికి తలలోని నాలుకగా, కంటికి రెప్పగా మెలగింది. వారినే తల్లిదండ్రులనుకుంది; వారిబిడ్డలనే అన్నదమ్ములుగా అక్కచెల్లెళ్ళుగా భావించింది. వారి బంధువులను తనబంధువులనుకుంది, వారి శ్రేయోభిలాషులను తన శ్రేయోభిలాషులనుకుంది. వారినే సర్వస్వం అనుకుంది; వారి వాత్సల్యానికి పాత్రమైంది. ఆ ఇంట్లో ఒక ప్రధాన సభ్యురాలయింది. ఆ పాప ముప్పైఏళ్ళ యువతి అయింది. పిచ్చిరెడ్డి గారు ఆ యువతికి తగినవరుణ్ణి అన్వేషించి



వేలుస్వామి – సుశీల

మొన్న 7 తేది వుదయం నెల్లూరులో వివాహం జరిపారు.

ఆ అమ్మాయిపేరు సుశీల. సార్థకనామధేయురాలనిపించుకుంది. వరుడు, నార్త్ ఆర్కాట్‌జిల్లా అంబూరువాసి శ్రీ ఎ. వేలుస్వామి. ఏదో వర్కుషాపు పెట్టుకొని స్వతంత్రంగా జీవనం సాగిస్తున్నవ్యక్తి. వీరి వివాహం శ్రీ కస్తూరిదేవి బాలికాభివృద్ధి విద్యాలయంలో జరిగింది. పిచ్చిరెడ్డిగారి బంధు మిత్రులందరూ, ఒక్కరూ తప్పకుండా, వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించారు.

శ్రీ పిచ్చిరెడ్డి దంపతులు అమ్మాయికి రెండు మూడువేల రూపాయల నగలు పెట్టారు; మంచి గడ్డగోది కూడ పెట్టారు. తామే కన్యాదాతలై, వివాహాన్ని లక్షణంగా జరిపించారు; తమ కారులోనే ఆనంద హృదయంతో అమ్మాయిని అత్తగారింటికి సాగనంపారు. పెళ్ళి ఏర్పాట్లను చూచినా, విందు గిందులను చూచినా, పెళ్ళికివచ్చిన అహూతులను చూచినా, ఆ ఆప్యాయతను చూచినా పిచ్చిరెడ్డిగారి స్వంతబిడ్డ పెండ్లి అనుకోవలసిందేకాని, తమ పోషణలో వుండిన ఒక పరాయిపిల్ల పెండ్లి అనుకోవడానికే వీలులేదు. పిచ్చిరెడ్డిగారి ఆహ్వాన పత్రికచూచి చాలమంది ఆయన కుమార్తె వివాహమే ననుకున్నారు. ఇద్దరు ముగ్గురు మమ్మలను అడగడంకూడా జరిగింది; అంతమాత్రం కనపడలేదు, ఆప్యాయతలో లోటులేదు– మరి ఆ పరాతులకు అది పరాయివారి పెండ్లి అని ఎట్లా తెలుస్తుంది? అందుకే నాకనిపించింది– స్వంత బిడ్డ అయిన తర్వాత ఎక్కువేమిటి అని.

సోషలిజం సోషలిజం అంటారు. ఇంతకంటె సోషలిజం ఏముంది? త్యాగమయమూ, ఆదర్శమయమైన కుటుంబం పాణకావారిది. ఆర్థికంగా అనాటి దొస్త వ్యవస్థితి లేకపోయినా, అనాటి త్యాగౌదార్యాలను ఇంటిల్లిపాదీ ఈ కుటుంబం కోల్పోలేదని ఈ వివాహం చాటింది. స్వర్గవాసిని అయిన శ్రీమతి పాణకా కనకమ్మ మొన్న ఎంత పరమానంద భరితురాలై వుంటుందో గదా!

రమణారెడ్డిగారి కుమార్తె వివాహం

వ్యక్తిరీత్యానేకాక, నిత్యజీవితంలో కూడా న్యాయవాది శ్రీ పి. వి. రమణారెడ్డి తన తనయ సౌభాగ్యవతి సుగుణకు; కోవూరు శ్రీ కేబర్ల మస్తాన్‌రెడ్డి కుమారుడు, వైద్యశాస్త్ర పట్టభద్రుడు, బుద్ధిమంతుడైన యువకుడు శ్రీ రఘురామరెడ్డి ఎం. బి., బి. ఎస్. కు ఇదివి 7 తేది మధ్యాహ్నం శ్రీ పాండురంగ అన్నదాన సమాజంలో వివాహం జరిపారు. ఆడంబరమంతా ఆహూతుల సంఖ్యలో కనపడింది; క్వాలిటీ, క్వాంటిటీకూడా వుండినాయి.

ఎం. ఎల్. ఏ. పరిణయం

తిరుపతి స్వతంత్రపార్టీ ఎం. ఎల్. ఏ. శ్రీ అగరాల ఈశ్వరరెడ్డి (ఎం. ఎ., బి. ఎల్.) కు; మైకా సంపన్నుడు, సహకారుడు శ్రీ వల్లపురెడ్డి సుబ్బరామరెడ్డిగారి సోదరి; ఎం. డి. పట్టభద్రురాలు, కాకినాడలో డాక్టరుగా పనిచేస్తున్న రమణమ్మకు 7 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహమహోత్సవం జరిగింది.

ఈశ్వరరెడ్డిగారికి ఇది రెండవ పెండ్లి; తొలిభార్య అకాల మృత్యువు పాలైంది. వయస్సులో కూడా తేడావుండవచ్చు. అయితే హృదయాలు కలిసిన పెండ్లి ఇది. రెండుజిల్లాల ఆహూతులు కలిసేవరకు, అంతపెద్ద విద్యాలయ ఆవరణమే చిన్నదై పోయినట్లనిపించింది.

గూడూరు పెండ్లి

గూడూరు 'సిటీ మెడికల్స్' స్వంతదారు, సహృదయుడైన మిత్రుడు, జగమెరిగిన గూడూరు రిపోర్టరు శ్రీ టి. వి. రమణయ్య కజిన్ బ్రదర్ అయిన శ్రీ అవుల కొండయ్య కుమార్తె సౌభాగ్యవతి స్వర్ణలతకు; శ్రీ నాగిశెట్టి సుబ్బరామయ్యగారి కుమారుడు, ఇంజనీరింగు పట్టభద్రుడు శ్రీ సుబ్రహ్మణ్యంకు (బి. ఇ.–ఎలక్ట్రికల్) 7 తేది సుందరమహల్‌లో వివాహం సుశోభితంగా జరిగింది. మంచి గేదరింగు.

క్యాంపుక్లర్కు కళ్యాణం

జి. వ. చేర్మన్ క్యాంపుక్లర్కు టి. సదాశివయ్య అవివాహితుడని పెండ్లిపిలుపు వచ్చేవరకు నాకు తెలియదు. సదాశివం సౌమ్యుడు; చంద్రశేఖరరెడ్డిగారి క్యాంపు క్లర్కు కాబట్టి నేర్పు, ఓర్పుకూడా కలిగినవాడు. ఆ సదాశివయ్యకు చిత్తూరు జిల్లా నరసింగపురం సబ్‌పోస్టుమాస్టరు శ్రీ పి. శీనయ్యశెట్టి కుమార్తె సౌభాగ్యవతి రాణితో 7 తేది చంద్రగిరి సమీపపు మంగాపురంలో మేరేజ్ జరిగింది. నెల్లూరు జి. వ. అంతా తరలిపోయినట్లుంది. పెండ్లి అయింది కాబట్టి ప్రమోషనయిచ్చి కాన్త పని తక్కువుండే సీటుకు పంపడం మంచిది. ఛేర్మన్ గారికి మనం చెప్పవలసిన అవసరంలేదు.

వేణుగోపాలరెడ్డి– సుబ్బరత్నమ్మ

సరదాఅయిన స్నేహితుడు, 'సుందరభవన్' సుపరిచితుడు స్వర్గీయ గర్లం సుందరరామరెడ్డి కుమారుడు; అంటే మాజీ మందాకిని శీతలపానీయాల దాత, బాలాజీ బిల్‌డింగ్‌యుడైన శ్రీ జి. కృష్ణారెడ్డి అన్నకుమారుడు; రావూరు సమితి పశువైద్య చికిత్సాధికారి, శ్రీ వేణుగోపాలరెడ్డికి; శ్రీ ఇస్కా సుబ్బరామరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి సుబ్బరత్నమ్మకు 9 తేది టవుణ్‌హాలులో వివాహం జరిగింది. వేణుగోపాలరెడ్డి అద్యాస్నుగా 8 తేది రాత్రి తనఇంట విందుచేశాడు.

మామిడిపూడివారి వివాహం

ఆచార్య శ్రేష్ఠులు శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు ఎన్నో వున్నతమైన విలువలకు సంకేతంగా యీనాటికీ నిల్చివున్నారు. కుటుంబనియంత్రణకు పొదగని విద్యా కుటుంబం శ్రీ వెంకటరంగయ్యగారిది. వారి కుమారులు, కుమార్తెలు, మనుమలు, మనుమరాళ్ళు, మునిమనుమలు, మునిమనుమరాళ్ళు–వీళ్ళంతాకలిస్తే ఎట్లలేదన్నా కనీసం 200మందికి తక్కువ కాదనుకుంటాను. అందరూ వున్నతవిద్యా గరిష్ఠులే, వున్నతోద్యోగాల్లో వుంటున్న వారే. విద్యాసారళ్యం విరజిమ్ముతూ వుండుండే కుటుంబం. వెంకటరంగయ్యగారి కుటుంబసభ్యులంతా ఎప్పుడైనా గ్రూపుఫోటో తీసుకోవాలంటే మామూలు కెమరాలు చాల్తాయా అన్పిస్తుంటుంది.

వెంకటరంగయ్యగారి మనుమరాలు (అంటే కుమారుని కుమార్తె–అంటే వారవ్వరు వి. ఆర్. కాలేజి కెమిస్ట్రీ లెక్చరరుగావుండి, ఇప్పుడు రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రసాయనశాస్త్ర ఆచార్యులుగా వుంటున్న మామిడిపూడి వెంకటనరసింహంగారి కుమార్తె) కస్తూరికి–అనంతపురం సింగరాజు ఆదిశేషయ్యగారి కుమారుడు, ఆంధ్ర విద్యుచ్ఛక్తి శాఖలో అసిస్టెంటు ఇంజనీరుగా వుంటున్న ఎస్. వ్యాకరణాగారికి మొన్న 31 తేది సికిందరాబాద్ మారేడుపల్లి మున్సిపల్ కమ్యూనిటీహాల్‌లో వైభవంగా వివాహం జరిగింది.


విశ్వపౌరుల వివాహం

మన పుచ్చలపల్లి సుందరయ్య, కీ. శే. డాక్టరు రామచంద్రారెడ్డిగారల సోదరి– ఈతముక్కల రామచంద్రారెడ్డి గారి మూడోకుమార్తె (వీరి కుమారులు, కుమార్తెలూ అందరూ విద్యాధికులే) డాక్టరు కుముదవల్లి (డాక్టరంటే ఎం. బి. బి. ఎస్. డాక్టరుగాదు– ఎం. ఎస్‌సి., పిహెచ్. డి.) లండనులో తన అక్కా బావగారలు డాక్టర్ కృపామయి. వీరారెడ్డితోవుంటూ లండన్ విశ్వవిద్యాలయంలో పనిచేస్తూవుండి– పక్షంరోజులు క్రితం నెల్లూరు వచ్చింది. ఈమె వధువు.


వరుడు– దామరమడుగు వాస్తవ్యుడు, మాజెం రామరెడ్డి కుమారుడు, పదెకరాల లోపు సామాన్య కుటుంబంలో జన్మించినా కష్టపడి విద్యాగంధమైతే ప్రస్తుతం అమెరికాలో అగ్రికల్చరల్ రిసెర్చిచేస్తూ ఏదో వుద్యోగంలో వుంటున్న డాక్టర్ నరహరిరెడ్డి. వీరూ పదిరోజుల క్రితం నెల్లూరు వచ్చారు.

ఇద్దరికీ వారంరోజులక్రితం నెల్లూరులో పెండ్లిజరిగింది. ఈరోజు వరుడు అమెరికాకు పయనమైవెళ్ళారు. వధువు లండన్ వెళ్ళి అక్కడనుండి భర్తదగ్గరకు వెళ్తుంది. ఇది విశ్వపౌరుల వివాహం ముక్తాయింపు.

——



డాక్టరు సి. రఘురామరెడ్డి – శ్రీ పి. వి. రమణారెడ్డిగారి తనయ సౌభాగ్యవతి సుగుణ.



తిరుపతి ఎం. ఎల్. ఏ.. శ్రీ ఈశ్వరరెడ్డి: డాక్టరు రమణమ్మ

ఈవారం విశేషాలు

(2 వ పేజీ తరువ)

రాష్ట్రం యిదొక్కటిగానే కనపడుతుంది. అక్కడ వివిధపార్టీల బలాబలాలివి:

కాంగ్రెస్–	208
చరణ్‌సింగ్‌గారి భారతీయ క్రాంతిదళం	98
జనసంఘ్–	48
సం. సో. పా.–	33
కమ్యూనిస్టులు	5
ప్ర. సో. పా.–	3
ఇతర్లు–	25

గత జనరల్ ఎన్నికల్లో 199 స్థానాలు గెల్చుకున్న కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు 208 దాకా బలపడింది. ఇంకా ఆ మిగిలిన ఐదు స్థానాలూ కాంగ్రెస్ దక్కించుకున్నా వొకవోటు మెజార్టీఅయినారాదు– సి. బి. గుప్తాగారు రెండుచోట్ల గెల్చారుకాబట్టి వొక స్థానం వ్రస్తుతానికి పిల్లెత్తుకొనిపోయినట్టే. కనుక కాంగ్రెస్ మంత్రివర్గం ఎట్లనో ఏర్పడవచ్చు.

ఇక రెండో పెద్ద పార్టీగా చరణ్‌సింగ్ గారి భారతీయ క్రాంతిదళం 98 స్థానాలు గెల్చుకుంటే, గతవర్యాయం 97 స్థానాలు గెల్చుకుని జన్మనొచ్చిన జనసంఘ్ యీతూరి తున్నునిపోయి 48 మాత్రమే గెల్చుకున్నది.

బీహార్

మొత్తం 318 స్థానాలకుగాను యిప్పటివరకు 315 ఫలితాలుమాత్రమే వచ్చాయి. ఏ వొక్క పార్టీకి స్పష్టమైన మెజార్టీరాలేదు. దాదాపు గత జనరల్ ఎన్నికలస్థితే మళ్లీ పునరావృతమైంది 315 స్థానాల్లో పార్టీల బలాబలాలిట్లా వున్నాయ్:

కాంగ్రెస్	119
సం. సో. పా.	50
జనసంఘ్	34
రైట్ కమ్యూనిస్టు	24
ప్ర. సో. పా	17
జనతాపార్టీ	14
భా. క్రాంతిదళ్	6
లెఫ్టు కమ్యూనిస్టు	3
స్వతంత్ర	3
చిల్లరపార్టీలు	25
స్వతంత్రులు	19

గత జనరల్ ఎలక్షన్‌లో కాంగ్రెసుకు 128, సం. సో. పా. కు 67 వచ్చాయి. జనసంఘ్ యీతూరి కాస్త ఎక్కువైంది– గత వర్యాయం 24 సీట్లుమాత్రమే వస్తే యిప్పుడు 34 దాకా దక్కించుకున్నది.

ఒక విషయం జనతాపార్టీయుడైన రాజారామ్‌గఢ్ (రాజా కామాఖ్య నారాయణ్ సింగ్‌గారు) రెండుచోట్ల గెలవడమే గాక, తన కుటుంబసభ్యులంతాకూడా గెల్చుకున్నారు. తనతల్లీ, భార్యా, తమ్ముడూ, మరదలూ, కొడుకూ అంతా కూడా గెల్చారు.

బీహారు వొనట ప్రాతేమాకానీ వరిస్థితి మళ్ళీ అల్లకల్లోలమే. అక్కడ యునైటెడ్ ఫ్రంట్‌అంటూ ఏమీలేదు కనుక నానా కాంగ్రెస్‌వాళ్లంతాకల్సి నానా గోతికుల మంత్రివర్గ మనేది ఏర్పడ్డే సాధ్యంగాక పోవచ్చు. ఇకపోతే కాంగ్రెస్‌పార్టీకి తగిన బలం రాలేదుగనుక, వారూ యిట్లా ఏ జనతాపార్టీ, గినతా పార్టీతో కల్సుకుని మంత్రివర్గాలు ఏర్పర్చుకోవచ్చునుంటుంది. ఏమైనా అస్థిర ప్రభుత్వమే బీహారుకగతి.

పంజాబ్

పంజాబ్‌లో వొక స్థానంలో ఎన్నిక జరగలేదు. మిగతా 103 స్థానాల ఫలితాలు ప్రకటింపబడినవి. అక్కడ పార్టీల బలాబలాలివి:

అకాలీ	43
కాంగ్రెస్	38
జనసంఘ్	8
స్వతంత్ర	1
రైట్‌కమ్యూనిస్టు	3
లెఫ్టుకమ్యూనిస్టు	2
సం. సో. పా.	2
ప్ర. సో. పా	1
స్వతంత్రులు, ఇతర్లు	5

గత వర్యాయం రెండు అకాలీదళాలు కల్సి (సంత్ – తారాసింగ్ వర్గాలు) 28 స్థానాలుమాత్రమేరాగా ఇప్పుడు 43 దాకా బలపడ్డవి. కాంగ్రెస్‌కు అప్పుడు 48 స్థానాలురాగా యిప్పుడు 38 కి దిగజారింది. ఈతూరి జనసంఘ్–అకాలీలుకల్సి ఐక్యసంఘటనగా యీఎలక్షన్లలో పోరాడారు. వీళ్ళిద్దరూకల్సినా 51 (43+8) స్థానాలే అవుతవి. ఇంకాకొందర్ని కలుపుకొంటే మంత్రివర్గం ఏర్పాటు చేయడంకల్ల. గుర్నామ్‌సింగ్‌గారు యీ కృషిలో ఫలించవచ్చు, ముఖ్యమంత్రి కావచ్చు.

——

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00.
6 మాసములకు	రు. 8-00.
విడిప్రతి	0-30 పై.

చిత్తూరుజిల్లా డి॥ ము॥ కోర్టులో
O. E. P No. 211 of 1968.

S. C. No. 544 of 1967.

అరిగి కృష్ణయ్య —డిక్రీహోల్డరు.
గోవింద బోయుడు — జడ్జిమెంటు డెట్టరు.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థావర సాతులను పై కోర్టులో 17-3-69 తేదిన పగలు 11 గంటలు మొదలు సాయంత్రం 5 గంటల లోపల వేలము వేయబడును. సవాలుదార్లు సవాలు చేయవచ్చునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

వరా:- వరత్తులు కోర్టు నోటీసు బోర్డు యందు చూడవచ్చును.

షెడ్యూలు:-

చిత్తూరు జిల్లా, బంగారుపాళెం సబు తాలూకు, టి. పుత్తూరు పంచాయితీ. పుత్తూరు గ్రామంలో ప్రతివాదికి బాధ్యపడి అతని స్వాధీన అనుభవములో యుండు భూముల వివరము:- పట్టా నెం. 339 రు, సర్కారు నంబరు, సర్వే నెం. 380/1 రు, విస్తీర్ణం య 0-67 ట్లు, (0.271 హె.) శిస్తు రూ. 6-50 పైసలు.

వరా:- ఈ శిస్తుగల నేల. యిందుకు చేరిన ఆకుచెట్లు, ఫలవృక్షములు, ఇందు లో యుండు చట్టుబాదితో సహా:-

[తూ-ప] 6 గజములు (549 మీ.)
[ఉ-ద] 6 గజములు (549 మీ.)

—మతింపు రూ. 400/- లు.

—కె. రామయ్యపిళ్ళె, అడ్వకేటు.

బాపట్ల ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
S C. No. 699 of 1967.

E. P. No. 293 of 1968.

పానుగంటి కొండయ్య —డిక్రీహోల్డరు.
కాగిత వీరయ్య (సుబ్బయ్య కుమారుడు) } —జె. డెట్టరు

గుంటూరు డి॥ బాపట్ల సబు డి॥ లో చేరిన, పేరలి గ్రామములోని జె. డెట్టరు తాలూకు బవులయి యీలము కావలసిన స్థిరాస్తి వివరము:- పట్టా నెం. 1676 రు, డి॥ నెం. 253/1 రు, య 1-05 సెంట్లలో సగం య 0-52 సెంట్లకు హద్దులు:- [తూ] కాగిత అయ్యన్న భూమి [ద] మాచ్చు వీరయ్య భూమి [ప] పేరలి బీళ్లు, మరకా నాగయ్యల భూమి [ఉ] పంటకాల్వ. ఈ హద్దులలోని య 0-52 సెంట్లు మాగాణి. సర్కారుపాట రూ. 500/- లు. పంటకాల్వ, మురుగుకాల్వల హక్కులతో సహా.

—వేలంవాయిదా 8-3-1969 తేది.

—వెలగపూడి వెంకటరత్నం—వకీలు.



శివారెడ్డిపద్యాలు

చెందోడు కాపురం

సెలవ పెట్టి ఇటికి చేరాను చెందోడు
మటిలికేశ మంది మార్పులతో
పద్దినాలపాటు, పద్దురా నా తండ్రి!
దొడ్డగాథ నేను బడ్డబాధ!

ఇంటినిండ నల్లంశేడంటా మట్లు
పూసిచుట్టు పద్ది వుప్పరోళ్ళు
అంగు నంగులేని ఆడోళ్లు చెందోడు
కాపురమ్ము ప్రాణ కంటకమ్ము!

కాపినీళ్ళు కఱువు, కట్టెపుల్లలు కఱువు,
కూరనార కఱువు, కూటికఱువు
ప్రతిదిగూడ కఱువె పావిష్టిగ్రామంలో
కవులకుండ రోత కాపురిలి!

ఎవడు కలిగినోడొ ఎవ్వండు లేనోడొ
దొంగయెవడొ దొడ్డదొర యెవండొ
చెప్ప సాధ్యపడదు చెందోడు పట్నంలో
అంతు తెలియరాదు అందఱొకటె!

అడ్డ ట్టుపంచె, అంది అందఁగోచి
పొత చింతవండు పైనరంగు
అదొక రకముబాణి అవుళ్లో మొగవారు
నాటుపురముబాన మాటయాన!

అనుకోని దాని కనుకుంట ప్రక్కన్నె
కొంచి దూరమందు కోటగ్రామం
వడితె అడ్డదార్న పదిహేనునిముషాలు
అంతె, రానుపోను అర్థగంట

అన్నమానమైంది ఆ వూళ్లొ చెందోళ్లొ
కిరసనాయి కఱువు దొరకడంల
బదులు నడులుచు చెప్పె కావత్తు అలవాటు
అక్క దేమిలేదు అడిగినూద!

పయనమైన నేను పల్లెరుగాయల్లొ
నచ్చి దగ్గుడయ్య దాయదార్న
వీసు కోటచేర విడుగంటలకెల్ల
అగ్గిదాకిపాయిన అయ్యవార్ని!

అలవిగాల నాకు ఆనందు యీనందు
కిరసనాయి కొఱకు తిరిగితిరిగి
అశమానుకొని అరకప్పు టీత్రాగి
కూలబడ్డ మనసు కుదటబళ్ళ!

పోతుపోతు దార్లొ పుణ్యాత్ముడొకడొచ్చి
చెవిలొ వున్నరాన్యం చెప్పివెళ్ళె
బయలు దేరిపొయ్యి బస్టాండు కట్టువక్క
అంగడిళ్ళుపేరు అవసరంల.

బదులు మాటలేదు బ్లాకులో గొన్నాను
చెరినగమ్ము తేడ సెపితె బయట
వెడితె గొప్పనేరం బేడీలు వేస్తుంది
గవర్నమెంటు గట్టిం గాడ్డి వొకటె!

ఇంటికొచ్చి దీపమెలిగించ పైకల్ల
చమురుబోసి, కాళ్ల చల్లబడ్డయ్
గుప్పు గుప్పుమంచు వుప్పరాగికి తిమ్మె
సెగలు పొగలు, కోట సెట్టి మహిమ?

సెట్టిగారు! తాము చేసింది జమకట్టి
గాడు తప్పకింద, గడ్డెపిన్న
కాయదిన్న కంపె కలవంది యింకాన
మంచినీళ్ళు నీకు మంచి దాన్ను!

అక్షరాలు నేర్చె అయ్యోర్ని, గంపెడు
బిడ్డలన్నవాణ్ణి పేదవాణ్ణి
మోటుకవిని నన్ను మోసగించావీవు
మాటనష్టి నీవు ముందుకురావు.

—

మునిసుబ్రహ్మణ్యం

(4 వ పేజీ తరువాయి)

విలువైనది. అధికారా వెలుగులోకి రావల్సి వున్నది.

1909 సంవత్సరం జనవరిలో వి. పి. పట్టభద్రులై ముని సుబ్రహ్మణ్యంగారు మొదట నెల్లూరు వి. ఆర్. హైస్కూలులో కొంతకాలం వుపాధ్యాయులుగాపని చేశారు. అప్పట్లో, స్వర్గీయ గురజాడ అప్పారావుగారిచే రచింపబడి, తెలుగు సాహిత్యంలో వొక అనర్ఘ రత్నమైన 'కన్యాశుల్కం' రెండో ముద్రణ మద్రాసు ప్రెస్‌లో జరుగుతుండేది.

మద్రాసు నెల్లూరుకు దగ్గర్లో వుండ నేమో- విజయనగరంలో తనకు అత్యంత అభిమాన విద్యార్థిగా, ప్రియశిష్యుడుగా వుంటుండిన మునిసుబ్రహ్మణ్యంగారు నెల్లూరుకు చేరినందువల్ల, ప్రూఫులు చూడ మని ముని సుబ్రహ్మణ్యాన్ని పురమాయించినట్లున్నారు గురజాడ అప్పారావుగారు. ఆ ప్రూఫులు మద్రాసునుండి నెల్లూరుకు పంపబడుతుంటే, మన ముని సుబ్రహ్మణ్యంగారు వాట్ని చూచి తిరిగి అచ్చుకు పంపుతుండేవారు. ఊరకే ప్రూఫులచూచి పంపివుండివుంటే ముని సుబ్రహ్మణ్యంగారు యింత చరితార్థులై వుండేవారుకాదు. ఆ నాటక రత్నంలో కొన్ని సన్నివేశాల్లో తనకు కలిగిన భేదాభిప్రాయాలను, మరికొన్ని సందేహాలను గూర్చి అప్పారావుగారికి వుత్తరాలు వ్రాసి చర్చించేవారు.

ముఖ్యంగా మునిసుబ్రహ్మణ్యంగారు ఎత్తిచూపిన అంశాలు యివి:- మీనాక్షి అనే బాల వితంతువు, మధురవాణి అనే వేశ్య కనపడే కొన్ని ఘట్టాలు ఔచిత్య వ్యతిరేకాలనీ; ఆ భాగాల ప్రదర్శనం యువకులకు - బాలబాలికలకు శ్రేయోదాయకాలు కావనీ ముని సుబ్రహ్మణ్యంగారు విమర్శించారు. ఇక నాటకంలో చాలవరకు విజయనగరప్రాంతపు యాసే గాకుండా, అచ్చం అక్కడి మాండలికపదాలతో నిండివున్నందువల్ల- సర్కారుప్రాంతీయులకు, ప్రత్యేకించి నెల్లూరు ప్రాంతీయులకు చాల పదాలు కొరకరాని కొయ్యలుగా వున్నవనీ, చాలవరకు అర్థం గాకుండా వున్నవనీ; అందువల్ల నాటకం అచ్చయ్యే ముందుగానే ఆయా పదాలకు అర్థ వివరణ లిచ్చి, ఆ పదాల పట్టికను వొక అనుబంధంగా ముద్రింపవల్సిన అవసరముందనికూడా సూచించారు. మొత్తానికి ముని సుబ్రహ్మణ్యంగారు 'కన్యాశుల్కం' ఆయువు పట్టనే పట్టుకున్నారు.

ఇక అప్పారావుగారు- శ్రీ మునిసుబ్రహ్మణ్యంగారు ఎత్తిచూపిన విషయాలపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ సుదీర్ఘమైన రెండు సాహిత్యలేఖలు వ్రాశారు. అందులో అప్పారావుగారు ఎన్నెన్నో ప్రపంచ సాహిత్య సిద్ధాంతాలను, రీతులను ప్రస్తావించారు.

మన తెలుగులో లేఖా సారస్వతంలో మణిపూసలనీ, ఆణిముత్యాలనీ చెప్పతగిన శ్రీ గురజాడ వి. అప్పారావుగారినుండి సాహిత్యపరంగా అంతటి విలువైన లేఖలను పొందగలిగిన ముని సుబ్రహ్మణ్యంగారు వొక విధంగా అమరులయ్యారు. ఇంగ్లీషులోవున్న ఈ లేఖలను తాలూత చలంగారు తాపోలు అనువదించారు, కమిడిపాటి కామేశ్వరరావుగారు కూడా కొన్ని భాగాలను అనువదించినట్లు లీలగా జ్ఞాపకం. సరే, ఇక అవసరాల సూర్యారావు 'గురజాడ లేఖలు' అనే గ్రంథంలో చేర్చారు. ఆ లేఖల్లో గురజాడవారు వెలిబుచ్చిన కొన్నిభావాలను దిగువ యిస్తున్నాము:

1909 మే 21 తేది గురజాడ ముని సుబ్రహ్మణ్యానికి వ్రాసినలేఖలోనుండి కొన్ని వాక్యాలు:-

"ఏనాడు బౌద్ధమతం, భారతదేశంలో తుడిచిపెట్టబడిందో, ఆ నాడే భారతదేశం మత విషయిక ఆత్మహత్య చేసుకున్నది."

"మీ సోదరుడు పట్టాభిరామా రెడ్డితో కలిసి తిరగడంవల్ల నువ్వు అభిసిణిని యేవగించుకుంటున్నందుకు సంతోషం. ఒక సానిపిల్ల నిన్ను 'షాక్' చేస్తుంది. నీలిపై నీకుగల యీ సుందరాతిసుందరమైన అభిప్రాయానికి నిన్నునేను అభినందిస్తున్నాను. అందువల్ల యీ సమస్యను సాకల్యంగా నీతో నేను చర్చించ దలచుకోలేదు. వయస్సుకు మించిన జ్ఞానవంతుడివినువ్వు.

"కవితాన్యాయం నిన్న మొన్నటిలాగా యీనాడులేదు. మానవ జీవితాన్ని నేను చిత్రిస్తాను; కళతో ఆదర్శపూరితం చేస్తానుకో. కవితాకళకు నేను లొంగివుండ వలసినవాడినేఐనా, నాకు మానవసమాజం పట్ల మహత్తరమైన బాధ్యత అనేది వొకటి వున్నది. కనుకనే పాఠకుల సన్నాక ప్రశ్న అడగవచ్చును- వొక దోషాన్ని దుర్మార్గతనూ అభిసిణిని ఆకర్షవంతం చేశానా? చేయలేదనే భావిస్తున్నాను. మొదటి కూర్పులో 'కన్యాశుల్కం' నాటకంలో మధురవాణి వర్ణింపలేనిహేయమైన నడవడిగలది. ఆ పాత్రకు ఎట్టి పన్నెలూ చిన్నెలూలేవు. నాటకం రచిస్తున్నకొద్దీ మధురవాణి పాత్రమీద నాకున్నదృక్పథం మారుతూవచ్చిందని నేను చెప్పక తప్పదు. అలాగ చేయడంవల్ల మధురవాణిపాత్రలో వొకదానికొకటి సరిపడని విషయాలు దొర్లాయేమో తెలియదు... మధురవాణి పాత్ర అంటేనాకునేనేముచ్చటపడుతున్నాను. కనుక ఆమెను చివరిఅంకంలో సంస్కరించాను. ఇకనీకు నాతో వివాదగ్రస్తమైన విషయమేమీలేదు...

"మానవజీవితంతో నేను చెలగాటం ఆడ్డంలేదని యీ నాటకం చదివితే నీకు తెలుస్తుంది. ఎట్టి తృణీకారభావమూ లేకుండా మానవ జీవితాన్ని గంభీరమైన దాన్నిగాభావించి నాటకంలో దాన్ని యితివృత్తంగా స్వీకరించాను. మొదటి నుంచి చిట్టచివరవరకూ పొట్ట చెక్కలయ్యేటట్టు నవ్విస్తూరాస్తూ అందులో యింత గంభీరమైన యితివృత్తాన్ని నిర్వహించడం అంత తేలికైనపనికాదు.

"సానిపిల్లలో వుండే మానవత్వాన్ని నువ్వు మర్చిపోకు. ఆమె విచారం, కన్నీళ్ళు, సంతోషం, ఆనందబాష్పాలూ, నీ నా సుఖదుఃఖాలవంటివే. మన అనుభూతులవలె అవీ గంభీరమైనవే. ఉదాత్తమైనవే.

"అవినీతిపరురాలైన వొక భార్యా, లేక వ్యభిచారి అయిన వొకభర్తా, లేదా వీరిద్దరితోనూ నిండిన సమాజమూ, ఏ విధంగా వొక సానిపిల్లకంటే మిన్న? వ్యభిచారమే తన వృత్తిగా 'లేబిల్' వేయబడ్డ సానిపిల్ల కంటే యే దృష్ట్యా వీరు నయం? సానిపిల్ల ఏ వివాహబంధనాలను వుల్లంఘించడంలేదు.

"ఇప్పుడున్న సాంఘిక భావాలపోయి వీటిస్థానే కొత్తవి రావల్సిన అవసరానికి, అగత్యానికి మానవపరిణామం దారితీస్తున్నది. కంటి ఎదుట స్పష్టంగా కన్పిస్తున్న వాస్తవిక విషయాలకు భయపడి సత్యాన్ని మరుగుపుచ్చి తప్పించుకు తిరగడంవల్ల ప్రయోజనం శూన్యం... ఆధునిక మహిళలు మానవచరిత్రను మార్చి తిరిగి రచిస్తారు...

"నిజమేనీవన్నట్లునాటకంలో మీనాక్షి కనిపించే దృశ్యాలు అంత అద్భుతావహమైనవీ, వుపదేశకమైనవీ కావు. అయితే వొక సంగతి..." (అంటూ షేక్స్పియరు నాటకాలు, ఆస్కే 'వెర్నిస్ ప్రిజర్వుడు' అనే నాటకాల్లోని యితివృత్తాలపై దీర్ఘంగా చర్చించి యిట్లా అంటారు గురజాడ.)

"వాస్తవిక రచన అనేదాన్ని కళల్లో ఎంత ఆదర్శపూరితం చేసినప్పటికీ మానవుని నైతిక ప్రమాణాలను అది స్పృశించక తప్పదు. అతని నైతికదృష్టికీ, భావాలకూ కష్టం కలగకతప్పదు. కొంతవరకు నైతికభావాలను గురించిన యీ అధిక్షేపణ వారివారి స్వభావాలనుబట్టి వుంటుంది..." అన్నారు.

"నీ అభిప్రాయమంటే నాకు విలువ హెచ్చు" అని, "నీ వుత్తరం నా కెంతో ముచ్చటగొల్పింద"నీ, నన్ను నేనెన్నటికీ అపార్థం చేసుకోలేదనీ- యింకో జాబులో అంటారు గురజాడ.

ఇంకొకజాబులో వేదం వెంకటరాయ శాస్త్రిగారి 'ఉషా'నాటకంపై చాల తీవ్రమైన అభిప్రాయాలనే వ్యక్తం చేసి వున్నారు.

వరొకజాబులో- నెల్లూరు సూళ్లేటవారి మొదటి జర్నలిస్టు దంపూరు నరసయ్యగారి ప్రస్తావనకూడావుంది చూడండి:-

"ఒక తెలుగు పుస్తకాన్ని ఎలా రివ్యూ చేయాలో తెలుసున్నవ్యక్తి నా ఎరికలో ఎవరూలేరు. అన్నట్టు శ్రీ డి. నరసయ్య అనే పండితుడు వొకాయన 'పీపుల్స్ ఫ్రెండ్' అనే వారపత్రికను నడుపుతుండేవాడు- ఆయన నెల్లూరు వాస్తవ్యుడు. ఇప్పుడున్నారా? వుంటే ఆయన చిరునామా పంపించు. ఆంగ్లభాషలో ఆయన గట్టివాడు..." అని 1909 జూలై 7 తేది యింకోజాబులో వ్రాస్తారు. మరోజాబులో అయినా "మద్రాసునుంచొచ్చే మెయిలు నెల్లూరు ఎన్నిగంటలకు చేరుతుంది?-అని కూడా అడుగుతాడు. ఇట్టా వీరి లేఖల్లో వొకవిధంగా నెల్లూరు, నెల్లూరు వ్యక్తులు కూడా చరితార్థులయ్యారు.

ఆఖరుగా మరొక్కవిషయం:- శ్రీ మునిసుబ్రహ్మణ్యంగారు ఆనాడేఅన్నట్టు- కన్యాశుల్కం నాటకంలో చాలవరకు కొరకరాని కొయ్యల్లా ఇతరప్రాంతీయులకు అర్థంకాని విజయనగరం మాండలిక పదాలు బోలెడన్ని వున్నాయి:-

నరవలాగీ, టొంప, కత్తు, పాత్తి కారిక రాముడు, మాజీకాను, ఓడప్పొక్కులు, ఫణుకు, యిపేబు, లండాకోర్, గుడ్డె, విసాదు, దుత్త, -ఇట్టా ఎన్నో పదాలున్నాయి. ఇవన్నీ అప్పారావుగారి కెత్తిచూపి అర్థాలు వ్రాయమన్నట్లున్నారు మునిసుబ్రహ్మణ్యంగారు.

నెల్లూరువాళ్లకు అర్థంగాని పదాలన్నీ వీరి వొక పట్టిక తయారుచేయమన్నట్లు న్నారు గురజాడ. ఆ పదాల పట్టికనే ముని సుబ్రహ్మణ్యంగారు పంపినట్లున్నది-రెండు జాబుల్లో "నీ పదములపట్టిక అందింది", "నాటకం చివర నువ్వుపంపిన పదాల పట్టిక తప్పక చేరుస్తాను" అని వ్రాసి వున్నారు. ఎందువల్లనో ఆ పదాలపట్టిక నాటకం చివర చేర్చబడలేదు. ఇట్లా గురజాడ- మునిసుబ్రహ్మణ్యంగారిమధ్య సాగిన లేఖలు ఎంతో విలువైనవి. సందేహంలేదు.

—

పంచాంగం

ఫిబ్రవరి 17 తేది మొదలు మార్చి 18 తేది వరకు ఫాల్గుణమాసము.

వృష్ట్యర్ఘ్యపక్షం

ఇందు మేఘాడంబరం, మాసాంతమున దేశదేశవృష్టి, ధాన్యాదులు క్రమముగా ధరలుఅధికం, దేశము పీడోపద్రవాదులు.

ముహూర్తములు

ఫిబ్రవరి 19, 21 తేదీలు గృహారంభ, ప్రవేశ, వైవాహిక ముహూర్తములు శ్రేష్ఠము.

ఫిబ్రవరి తిథులు

15 శని చతుర్దశి రా. 11-46 గం. వ.
16 ఆది అమావాశ్య రా. 8-58 గం. వ.
17 సోమ ఫాల్గుణ శుద్ధ పాడ్యమి, రా. 8-35 గం. వ.
18 మంగళ విదియ రా. 7-39 గం. వ.
19 బుధ తదియ రా. 7-14 గం. వ.
20 గురు చవితి రా. 7-17 గం. వ.
21 శుక్ర పంచమి రా. 7-51 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

—

పూలమాలలు వేయడం - పేడ మట్టి కొట్టడం

మన సినీ ప్రేక్షకులకు పిచ్చిపట్టిందా?

వాడవాడలా నాగేశ్వరరావు, ఎన్టీరామారావుల అభిమాన సంఘాలవెర్రియేమిటి?

ఈవారం మనల్ని విస్మయ పరచిన సంఘటన ఒకటి జరిగింది. అది పద్మశ్రీ యివ్వడమన్న ప్ర మా ద కరణపిస్తోంది. కొందరు సంతోషిందారేమోగానీ, బాధపడ్డవారే ఎక్కువ. అభిమానం దురభిమానంగా మారుతూంది. నాకే మళ్లీ అభ్యుదయ కవిత్వం రాయాలనిపిస్తూంది. ''శెలగుటాకికి పిచ్చి పట్టిందా'' అనిపిస్తోంది. ఈ వ్యాసం కొందరికి, చాలా మందికి కోపం తెప్పించవచ్చు. కానీ తప్పదు. తప్పటంలేదు. ఫీలింగ్స్‌గా అది నా బాధ్యత.

వేషనల్ హెరాల్డ్ పత్రిక సంపాదకుడు మన దలపతిరావుగారు తన రచిన 'పద్మభూషణ్' తిరిగి వ్యభుత్వం వారికి అందజేశారు. ఆ సందర్భంలో రాష్ట్రపతికి ఒకలేఖ వ్రాశారు-తాను స్వతంత్రుడనని, ప్రభుత్వంయిచ్చే పదవులు తీసుకుని తన స్వేచ్ఛను కొనుకోలేనని. తన వృత్తిపై అంకితభావంగలవారికి తోహార్సు అర్పించక తప్పదు.


అనలు ప్రభుత్వం యిచ్చే పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ లాంటివి లాంఛనాలు.. రిపబ్లిక్‌ోత్సవ సందర్భంలో కొందరు 'పెటర్స్'ను గుర్తించి, గౌరవించడం. అంతేగాని వాటిని మెడలో కట్టుకుని తిరగమనికాదు. దానికి వాటివల్ల ఒరిగేదిలేదు, మనకు తెలును. ఎం. జి. రామచంద్రన్, శాంతారాం వాటిని తిరస్కరించారు. తిరస్కరించడం దేశద్రోహం కాదు.

ప్రపంచంలో ఎక్కడాలేని దింత మన తెలుగుసీమలో జరుగుతుంది, సినిమా మన దేశంలోకన్న చాలాదేశాలలో ఎంతో అభివృద్ధి సాధించింది. మన దిక్కాలను, అయాదిక్కాలతో పోల్చితే ఎక్కడా నిలవవు. వాటిని బాగుచేయాలనే నాయకులు గాని నాయకమ్మన్యులుగాని తక్కువ. పద్మశ్రీలు అడ్డంపెట్టుకుని, పార్టీలుపెంది, అభిమానుల్ని సృష్టించి, అభిమాన సంఘాల్ని నెలకొల్పి, యుద్ధరంగం తయారుచేయడం ఏమిటో అర్థంకాదు. దానివల్ల వ్యయోభయం ఏమిటి? ప్రేక్షకులలో పార్టీలు,ముఠాలు సృష్టించి అవేశాలు కావేషాలు రగల్చడమే. 'మోడెస్టీ' అనేది లేకుండా పోయింది. వీరంతా నావారు అనే అహం పెంచుకోవడం జరుగుతోంది.

'పేలింపాస్'సంఘాలు కొన్నిసంవత్సరాలుగా వున్నాయి.. మద్రాసులోనూ ఒకటివున్నది.అది ఏనాడూ ఏవరినీఅవమానించలేదు.. అది ఒక నటునికోసం పీర్పడ్డదికాదు. అది ఏడాదికోసారి బ్యాలెట్ నిర్వహించి, మేటిదిక్కాలకు, కళాకారులకు వన్నానం చేస్తుంది; అంతే! ఒరుడు సాటిని ఉత్తమ దిక్కంగా ఎన్నుకచేశారు. ఏడాదిపొడవునా, మందిచిక్కాలను ఏదేశాల నుండి తెప్పించి, కొందరైనా చూచే అవకాశం కలిగిస్తుంది, అది దాని లక్ష్యం. ఇలాంటి పేలింపాస్‌సంఘాలు వరవాలేదు.

కానీ తెలుగుసినిమా అక్కగానీ, కొద్ది కాలంగా నాగేశ్వరరావు, రామారావుల మధ్య అర్థంలేని విద్వేషాలు పెరిగాయి. అది పెరిగాయి అనటంకన్న,తెలిసినవారు, స్వార్థపరులు కొందరు పెందారు అనటమే న్యాయం. సినీకి వారిద్దరిమధ్య వృత్తి రీత్యా వుండే పోటీతప్ప, మొదట ద్వేషం, అనహనంలేవు, వాటిం పెందారు. కొందరు ప్రబుద్ధులు, మరికొందరు... మరీ రెచ్చ గొట్టారు...

అది సినిమా వరిశ్రమవరకే పరిమితం అయివుంటే బాగుండేది. దీనికి తోడుగా రాజకీయాలువచ్చి కలిశాయి. ఏమాత్రం నాగేశ్వరరావు వజ్రోత్సవం ప్రారంభం అనుకుంటా. కాంగ్రెసులోనే రెండువర్గాలు వచ్చాయి. అయోధ్య, నయా ద్యు లు. యిక్కడా వ్యవేశించాయి. దానితో కొన్ని వత్రికలు ఎ. ఎన్. ఆర్. ను అభిమానించాయి. కొన్ని ఎన్. టి. ఆర్.ను అభిమానించాయి.. కొట్టవలసినంత 'కంపు'



*** మా మద్రాసు సినీవిలేఖరి ***

కొట్టింది. అది దేశంలో వ్యాపించింది. అయిద్దరినీ ఒకటి చేయాలనుకున్నారు. ఒకే చిత్రంలో కలిసి నటించవచ్చే ఐక్య తరిస్తుందనుకున్నారు. అది సాధ్యంకాలేదు. పోని 'వద్మశ్రీ' వచ్చినవుడు ఒకే నన్మాన వేదికమీదికి రప్పించాలనుకున్నారు. అదీ భగీరథ యత్నమే అయింది.

అనలు వారిద్దరినీ కలపాలనే తాప త్రయం, తవన ఎందుకో అర్థంకాలేదు. కాత్కాలికంగా కలవడంవల్ల లాభమూ లేదు... పోటీతత్వం తప్పదు. అది అవ నరము కూడా. ద్వేషం కూడదుగానీ..... వరస్పరద్వేషంవలన వచ్చే దుష్పలితాలు రుచిమాచేరోజు దగ్గరకొచ్చింది.

ఈమధ్య దాలా వూళ్లలో అభిమాన సంఘాలు పీర్పడ్డాయి. ఎన్. టి. ఆర్. అభిమాన సంఘాలు, ఎ. ఎన్. ఆర్. అభిమాన సంఘాలు. ఈ సంఘాలు తమ అభిమాన హీరోదిత్వం వస్తే, బ్యానర్‌లకు పూలమాలలు వేయడం, రెండవ హీరో చిత్రం కాలాకు బొమ్మలు కనిపిస్తే పేడ, మట్టి కొట్టడం, దిందివేయడం-ఇదిబొత్తిగా, ఆరోగ్యకరంకాదు. ఈ పిచ్చి మొక్కలను మొదట్లోనే తుందివేయవలసింది. మేం మీ అభిమాన సంఘంగా పీర్పడుతున్నాం అని తెలియజేయగానే నాగేశ్వరరావుగారు, రామారావుగారు విల్లేదనో, ఒద్దు అనో నలభై యివ్వవసింది. అలా జరగలేదు. ఆ అభిమాన సంఘాలుచేసే నన్మానాలకు ఎ. ఎన్. ఆర్. హాజరైనారు. అంటే వరోక్షంగా వాటి అభివృద్ధిని ప్రోత్సహించారన్నమాట. మరి 'బ్రదర్' అలాచేస్తే నేను వూరుకోవాలా అన్నట్లు ఎన్. టి. ఆర్. కూడా ప్రోత్సహించారు.

మద్రాసులోనే ఒక ఎన్. టి. ఆర్. అభిమాన సంఘం పీర్పడ్డారు. దానికి పేశేటి శివరాం పారధి.. ఎన్. టి. ఆర్. గ్రూపు (అభిమానులు అని అనటంలేదు) నిర్మాతలు, దర్శకులు, నటవర్గం, పెట్టి కల్‌వర్గం ఆ సంఘానికి పోషకులు, శాశ్వతసభ్యులు.

ప్రైగా ఆంధ్రదేశంలో 42 వట్టణాలలో ఎన్. టి. ఆర్. అభిమాన సంఘాలు పీర్పడ్డాయట. వాటిం పేరుపేరునా శ్రీ ఎన్. టి. రామారావు పేర్కొని, ఋణాశీస్సులంద జేశారు, దినవత్రికలలో అరపేజీ ప్రకటన ద్వారా! ఈవద్ధతి బొత్తిగా మందిదికాదు ఒక నటుణ్ణి అభిమానించవచ్చు. ప్రేమించవచ్చు. నందర్భం వచ్చినవుడు నన్మానించి, అభిమానం చూపుకోవచ్చు. కాని ఇలా ఒక వుద్యమం లేవదీయడం అనవసరం. ఆ అభిమాననంమాన్ని ప్రోత్స

ఒక చిత్రం మంది, చెడులు దాని డైరెక్టరుపై ఆధారవడి వుంటాయి. మన తెలుగు చిత్రాల తీరుతెన్నులు చూస్తే అది 'హీరో' పై ఆధారవడివున్నట్లు తెలుస్తుంది. కాకుంటే ఇంత వతనం సాధ్యమా? చిత్ర నిర్మాణంలో సాహిత్యం, సీతం, నంగీతం, కళ, శిల్పం యింకా కెమెరా, సౌండ్ లాబొరేటరీ వనులున్నాయి... వీటన్నింటిని క్రమంగా నిర్వహించేవాడు డైరెక్టర్. కథ ఎన్నికదగ్గరనుండి, ఆర్టిస్టుల ఎన్నికనుండి డైరెక్టర్‌పనివుంటుంది, దినరకు ఏక్సర్‌సైజుదలముందు వ్రాయించే క్యానెర్‌లు, పోస్టర్లునరకు డైరెక్టర్ బేకాబ్యత. కథను చర్చించినా, నంగీతం కూర్చినా, సెట్టువేసినా, డ్రెస్ తయారు చేసినా, డైరెక్టర్ వుండవలసిందే... ఎడిటింగ్, రి-రికార్డింగ్‌లో కూడా డైరెక్టరుదే తుదినిర్ణయం... ఒక్కొకదిక్కారికి కొన్ని వేల 'షాట్లు' తిప్పారుగదా! వాటి ఎన్నిక చేయడం అంత తేలికకాదు, ఒక చిత్రం నిర్మాణంలోని యూనిట్ అంతా కూడ గట్టుకుని వనిచేయించుకో వంసినవాడు డైరెక్టర్... చిత్రం లో పీది బాగలేక పోయినా, చెడ్డపేరు డైరెక్టరుకు వస్తుంది. బాగుంటే అమందిపేరు అవ్యక్తికిపోతుంది.

మామూలు నటులనుండి మేలినటనను రాబట్టినవాడే నుందిడైరెక్టర్. డైరెక్టర్ గట్టి వాడుకానవుడు, పెద్దనటుడుకూడా చవ్య గానే నటిస్తాడు మటిలో డైరెక్టర్ దర్శి పోతే, ఫోటోగ్రాఫర్ అస్మాత్తడనిసామెత.. డైరెక్టరు కళాకారుడు, స్వ్నానాత్మకరచ యిత. తన భావాల్ని పిల్లపైకి అనువదిస్తాడు... ఒక నవలారచయితకు వుండే లక్షణాలన్నీ డైరెక్టరుకుంటాయి. అయితే

—కొరవ 10 వ పేజీలో

చిత్ర నిర్మాణంలో డైరెక్టర్

భారతీయ చిత్రాలను చూస్తే, డైరెక్టర్ బాధ్యతకన్న ప్రొడ్యూసర్ కృషి ఎక్కువగా కనిపిస్తుంది. విదేశాల చిత్రాలచూస్తే డైరెక్టర్ ముద్ర కనిపిస్తుంది. నిర్మాత, డైరెక్టరు యిద్దరూ 'మేధావులు' అయినవుడు యిద్దరి బాధ్యతలు సమంగా వుంటాయి, కానివుడు డైరెక్టరే సారథి

★ ప్రశ్నోత్తరావళి ★

సోమరాజుపల్లి శాఖవరం

ప్రః లోగడ ఒకసారి సెన్సార్‌బోర్డు ఒక తమిళ చిత్రం వ్యదర్శనను నిషేధించినట్లు చదివాను?

జః కొన్ని కత్తిరింపులుచేసి, రి సెన్సార్ చేయించి విడుదలచేశారులేండి.

బి. మనోహరరావు ఉదయగిరి

ప్రః విజయ-నరేష్ కంబైన్స్‌వారు మొదట రామారావుతో చిత్రాన్ని నిర్మిస్తామని తర్వాత నాగేశ్వరరావుతో నిర్మిస్తున్నారు. ఎందుచేత?

జః వద్మశ్రీ ఏక్సర్సనాతి 'ఏకవీర' మొదట నాగేశ్వరరావుతో నిర్మిస్తామని, తర్వాత రామారావుతో తీస్తున్నారు, అదే కారణం.

కాటంరెడ్డినిరంజన్‌రెడ్డి నెల్లూరు

ప్రః శమరు సినికళాకారులను విమర్శించే ప్రశ్నలకు సమాధానాలు యివ్వరని విన్నిడి?

జః అర్థంలేని ప్రశ్న!

జె. జయలక్ష్మి కావలి

ప్రః మీ పత్రిక నిష్పక్షపాతంగా విమర్శిస్తుందని నా విశ్వాసం 'వరకట్నం' నమీక్ష రాయలేదు, రామారావు బండారం బయటపెట్టవలసినవస్తుందనా?

జః ఆ చిత్రం మాకు చూపించలేదు...

ప్రః ఈ మధ్య చాలామందికి వద్మభూషణ, వద్మశ్రీలు యిస్తున్నారు. మీకు 'పద్మశ్రీ' యివ్వనందుకు దింతిస్తున్నాను.

జః వాకన్న పెద్దలు 'అర్హులిలం'లో అర్హులు చాలామంది వున్నారు. వారం దరికీ రాసియండి. మనవంతు వచ్చినవుడు మనకు వద్మంచకపోతే కోవడదాం!

భాదర్‌హుస్సేన్ కావలి

ప్రః తెలంగాణా ఉద్యమంవల్ల, ఎన్. టి. ఆర్. ఎస్టేటుకు ఏమైనానష్టమా?

జః వారి వరకట్నం మద్రాసులోనే తీసిన సంగతి మీకు తెలిసివుండదు.

ప్రశ్నలు పంపవలసిన చిరునామా

★

Zamin Ryot - Cinema Correspondent,
12 B-Subba Reddy St.,
MADRAS-33.

సో. శం. రా- శాఖవరం

ప్రః తన భవిష్యత్తుకు మార్గదర్శి అయిన శ్రీ గోపీచంద్‌ను బిగ్గయ్య ఎప్పుడూ ప్రశ్నించరు?

జః బిగ్గయ్యగారు కాంగ్రెసు నాయకుడైనాడుగా... ఎన్నికల ప్రచారానికి కవ్య, గాంధీజీ పేరు ఉపయోగిస్తున్నారా నాయకులు?

నెంబరు 997
వగైరా రకాల
చెరుకు చిత్తనము
అమ్మబడును

*

— వివరాలకు —
అల్తూరు కోటారెడ్డి
మినగల్లు—నెల్లూరుజిల్లా.

వేలం నోటీసు

★★★

నెల్లూరుజిల్లా, కందుకూరు తాలూకా, శింగరాయకొండ గ్రామ పంచాయతీకి నంబంధించిన ఐస్ ప్లాంటు, మార్కెట్టు, బండ్లదొడ్డి 1969—70 నంవత్సరమునకు రునుములు వసూలుచేసుకొనువాక్కున్ను, మరియు పంది యిరువు పొగుచేసికొను వాక్కున్ను, 1968-69 నంవత్సరములో తయారుచేయబడిన కంపోస్టు, పాత దిన వత్రికలు ఈ క్రింద నంతకము చేసినవారిచేగాని, వారిచే అధికారము పొందినవారిచేగాని 24-2-1969 తేది సోమవారము మధ్యాహ్నం 2 గంటలకు శింగరాయకొండ గ్రామ పంచాయతీ కార్యాలయం అవరణములో బహిరంగముగా యూలము వేయబడును. దీనికి నంబంధించిన వివరములు, షరత్తులు ఆపీసు వనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

ఎ. ఎన్. ఆర్. కృష్ణమూర్తి,
కార్యనిర్వహణాధికారి.
శింగరాయకొండ, 7-2-69.

పార్వతీపురం డిll ముll కోర్టులో

O. S. No. 163 of 1967.

E. P. No. 129 of 1968.

ధన్నాన నారాయణస్వామి —డి. హో.
శింగిడి సోమమ్మ —జె. డెట్టరు.

పై నెంబరులో డి. హో. కు రావలసిన అమలుమొత్తం ఖర్చులు డి. హో. రాబట్టుకొనుటకై జె. డి. కాలాకు స్థిరాస్థి పెంకుటిల్లు పార్వతీపురం కాలాకు దినమేరంగి గ్రామములో నెయ్యిటిదిలో వున్నది. [తూ-వ] 5 మూరలు (2.27 మీటర్లు) [వు-ద]ము మూరు 30 మూ. (13.71 మీ) గలది పై కోర్టులో 4-3-69 తేది వగల 11 గంటల లగాయతు పాయంకాలము 5 గంటల వరకు యాలం కాబడును. కావలసినవారు అంతయూ వేలంపాటలోపాల్గొని వేలముపాట పాడుకోవలయును.

డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 500/-
నర్కారుపాటి రూ. 1500/-
జె. డెట్టరు కిమ్మతు రూ. 5000/-

—యస్. నాగభూషణరావు,
అడ్వకేటు - పార్వతీపురం.

నర్సీపట్నం డిll ముll కోర్టులో

E. P. No. 235 of 1968.

O. S. No. 37 of 1965.

కొణతాల అప్పలస్వామిగారి మూకయ్య, కమిషనరావు, Represented by its Owner కొణతాల అప్పారావు ... —డిక్రీహోల్డరు.

అవుగడ్డి పెదదేముడు
వుంక్ దేముడు } —జె. డెట్టరు.

అవుగడ్డి పెదదేముడు వుంక్ దేముడు S/o అప్పయ్య, పాకి-గవ్వాడ.

పై నెంబరులో జె. డి. కు వేలంపాటన నిమిత్తం 12-3-69 తేదికి గలదు. కాబట్టి నదరు జె. డి. కి ఏమైనా ఆక్షేపణలున్న యెడల నదరు వాయిదాకేదిన వగల 11 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవలయును.

—వి. వి. మల్లికార్జునరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

పసిరికలు -
- కామెర్లు
భయపడవలెదు
•
డాక్టరు ఎ. రామయ్యంగారు.
రంగరాయపురం పో—శీకాకు

కడప డి॥ ము॥ కోర్టులో

ఇ. పి. 308/1968. అస్సలు 61/1966.
డి. కిష్టలయ్యర్ ... —వాది.
కందర్ల కిష్టయ్య —ప్రతివాది.

యీ క్రింద వివరించిన ఆస్తిని పైకోర్టు యెదుట 10-3-1969 తేదిన వవాలు వేయబడును. వవాలుదార్లు వచ్చి నవాలు చేయవచ్చును.

షెడ్యూలు:—

కడప డి॥ కడప నల్ డి॥ కడపటౌన్ మున్సిపాలిటి పాతడోర్ నెం. 16/141 రు, కొత్త డోర్ నెం. 1/426, 1/427 ర్లు గల గాంధీనగర్ తిప్పా రెడ్డివల్లె వీధిలోని పెంకులపావేలి వసారాలకు బరుపులకు హద్దులు:- [తూ] పల్లికరోడ్డు [ప] కంబర్ల రామకిష్టయ్య భాగపు మిద్దెయిల్లు [ఉ] నారపురెడ్డి మిద్దెయిల్లు - పల్లికరస్తా. యీలోగా 3 అంకణముల హావేలి యిల్లు. యీ హవేలికి తూర్పుతట్టన ఒక అంకణం పారుపెంకుల వసారా. యీ వసారాకు దక్షిణంతట్టన 2 అంకణముల పెంకుల వసారాహావేలి ఉత్తరం దిక్కున పెంకుల వసారా - పెంకులరూమున్ను. యిందుకు సంబంధించిన బరుపుయిండ్లు అడుగులోగా, పైసామానులు, ద్వారబంధనములు, ఇందులోని ఎలెక్ట్రిక్ ఫిటింగులు, మీటరు, లైట్లు. యీ తీ మెంటు హక్కులతోటి యీ పూర్తి ఆవరణం కొలతలు:- [తూ-ప] 40 అడుగులు [ఉ-ద] 35 అడుగులు. ఆయకమునకులో బడి క్రయం రు. 100/-

—ఎ. ఎం. మాధవరావు-అడ్వకేటు.

కొవ్వూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబువారి కోర్టులో

O. S. No. 208 of 1967.
E. P. No. 383 of 1968.

శ్రీ నడిపల్లి వ్యాపార్లు —వాది.
(1) శ్రీ శిద్దిరెడ్డి వెంకటస్వామి (2) యీ॥ అప్పారావు (3) యీ. చినఅప్పారావు (4) యీ. మార్కచంద్రరావు — ప్రతివాదులు.

ఈ నెంబరు డిక్రీబాకీకిగాను ప్రతివాద్లు తాలూకు డిక్రీ దాఖలా తనఖా ఆస్తిని పై కోర్టువారి యెదుట 18-3-1969 తేదిన పగలు 11 గంటల లగాయతు యీలము వేయబడును. పాడుకొన దలచినవారు పాడుకోవచ్చునని ఇందుమూలముగా తెలియజేయడమయినది.

షెడ్యూలు:—

(1) పశ్చిమగోదావరిజిల్లా, పోలవరం తాలూకా, బంగారెడ్డిగూడెం సబు రి. లో చేరిన, బంగారెడ్డిగూడెం గ్రామంతాలూకు జమీందారీ తిరాయితీ మెరక నెం. 49 రు పట్టా దాఖలా సర్వే

నెం. 300/32 రు, యె 7—95 ట్లు
(2) నెం. 300/33 రు, యె 7—60 ట్లు
(3) నెం. 300/43 రు, యె 0—92 ట్లు
(4) నెం. 300/36 రు, యె 3—73 ట్లు
(5) నెం. 300/37 రు, యె 1—48 ట్లు
—కుల్లు:- యె 21—68

సెంట్లుకు హద్దులు:- [తూ] ప్రతివాదులు తాలూకు తిరాయితి మెరక కొంతవరకు, పశువులవుంత కొంతవరకు [ద] శిద్దంశెట్టి సోమరాజు తిరాయితి కొంతవరకు, పశువుల వుంత కొంతవరకు [ప] ప్రతివాద్లు తాలూకు తిరాయితి [ఉ] ప్రతివాదులు తాలూకు తిరాయితి. యీ హద్దుల మధ్య యె 21-68 ట్లు అనగా చ. హె. మీ. 8. చ. డె మీ. 72 చ. మీ. 41 ర్లుగల భూమి.

—యం. ఆర్. నారాయణరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

చంద్రిక కథ

(4 వ పేజీ తరువ)

వంతులు: మనం పొనక్కర్లేదు. వార్నే యిక్కడకు పిలిపిస్తా. ఏమైనాసరే ఈ వనిమాక్షిని మీరు పెళ్ళిచేసుకోవడం అనే వుద్దేశ్యాన్ని మార్చుకోవడం మంచిది.

అయ్యం: ఏదెట్లయినా రేపొద్దున్నే నాయుడుగార్ని పిలిపించండి. మిగతా విషయాలు తర్వాత మాట్లాడుకుందాం.

ఆతర్వాత యిద్దరూ పడుకోను పోయారు. వంతులుగారు తనకు, అయ్యంగారికి మధ్యజరిగిన సంభాషణ అంతా తనభార్యకు వివరించిచెప్పారు.

మరునటిరోజు వుదయం వంతులుగారి భార్య విశాలాక్షికి అంతాచెప్పింది. విశాలాక్షి వంతులుగారిభార్యకు సాష్టాంగ నమస్కారంచేసి- "ఇది పోతే పోనీండి. వేరే తగిన వరుణ్ణిచూచి మీరే నాకు వివాహం చెయ్యాలి.

అన్యధా శరణంనాస్తి
త్వమేవ శరణంమమ"

వంతులుభార్య: దిగులువడకమ్మాయీ. నీ కేమమ్మా చక్కనివరుడు లభిస్తాడు, నీగుణానికి, శీలానికి, సౌందర్యానికి రాజావంటి భర్తలభిస్తాడు. నీ పెండ్లి నేను జరిపిస్తాను.

ఐదో ప్రకరణం

మర్నాటి వుదయం వంతులుగారొక మనిషితో కబురుచేసి, వెంకటాచల నాయుడుగార్ని తమయింటికి పిలిపించారు. నాయుడు, వంతులు, అయ్యంగారు- ఈ ముగ్గురు వాకటోటచేరి చర్చించుకుంటున్నారు. వంతులుగారిమాదిరే నాయుడు గారుకూడా వనిమాక్షిఅయిన మీనాక్షిని అయ్యంగారు వివాహం చేసుకోవడం వుచితంకాదని, విశాలాక్షిని చేపట్టడమే యుక్తమని అనేకకారణాలతో వివరించిచెప్పారు. అయ్యంగారి మనస్సులో అవేవీ దూరుకొనేలేదు.

స్వలాభాని కనుకూలంగావుండే హేతువాదాల్ని అంగీకరించడం, వాట్ని యితరులకు అన్వయించడం మానవసహజం. స్వసుఖానికి విరోధంగావుండే న్యాయాలను ధర్మాలను సాధారణంగా త్రోసిపుచ్చడం, లేదా వాటికి ఎదురైన న్యాయసూత్రాలను కనిపెట్టుటకు ప్రయత్నించడం మానవస్వభావం.

న్యాయశాస్త్రమనేది- వాది, ప్రతివాదుల వాదాలకు అవకాశం ఇస్తూ వుంటుంది. తిరువాన్కూరులో మునుపు ధర్మసంకటం శంకరయ్యర్ గారనే వొక న్యాయాధిపతి వుండేవారట. ఆయన తను విచారణచేసే దావాల్లో, సాధారణంగా అన్నిట్లోనూ ఏపార్టీ చెప్పేదీ న్యాయమని తెలుసుకోలేక, మనసులో సంకటపడ్తూ వుండేవారట. న్యాయం; ధర్మం- ఏ పిట్లోనైనా కల్పిపోరి అనే సౌకర్యానుసారంగా తనకు తోచినట్లు తీర్పుచెప్పే ఆధారం వారికి లేదట. ఏ విధంగానైనా నిజాన్ని కనుక్కొని, ధర్మోద్ధరణ చెయ్యాలనేదివారి ఆశయం, సిద్ధాంతం. అప్పుడు వాదిచెప్పేది వింటే వాదిపక్షమే నిజమని తోస్తుంది. ప్రతివాది పక్షాన్నివింటే అతనివైపు సత్యం వుందనితోచేదట. నేనిప్పుడెవరికి ధర్మం, న్యాయం చేకూర్చాలి అని తన మిత్రులతో చెప్పి బాధపడుతూ వుండేవారట. అందుచేత వారిమిత్రులు వారి 'ధర్మసంకటం' శంకరయ్యర్ అనే పేరుపెట్టి పిలిచేవారట.

ఈ ప్రపంచంలో న్యాయస్థానానికి వచ్చే కేసుల్లోనేగాక, జనసంఘంలోని సాంఘిక మతవిషయాల్లోను మధ్యవర్తిగా నిలబడి నిజాన్ని ధర్మాన్ని వుద్ధరించడం చాలా శ్రమ అని తలుస్తున్నాను. చాలగొప్పతనన్ను, అందుచేత ఏర్పడే జ్ఞాన పరిపాకంగల పెద్దలే ఏవిషయంలోనూ పక్షపాతంలేకుండా కలతపడకుండా; సత్యాన్ని ధర్మాన్ని అన్వేషిస్తారు. ఇంత బహుశా నిర్ణయాలన్నీ బలంగల మానవులకు వర్గాలకు అనుకూలంగా వుండేటట్లో తీర్మానించబడుతున్నాయి.

"పొయ్యిమైై ఒరువణ, సొల్వణ మైయి నాల్ మెయ్‌పోలుమ్మే మైయ్‌పోలుమ్మే; మైయ్యుమై ఒరువణ సొల్లమాట్టా మైయాల్ పోయ్ పోలుంమ్మే పోయ్ పోలుంమ్మే".

తన మాటలనేర్పుచేత అసత్యాన్ని సత్యంగా నిరూపిస్తాడు మాటకారి. వాగ్వైపుణ్యం లేకపోయినందున మరొకడు సత్యాన్ని అబద్ధంగా చేస్తున్నాడు.

ఈ విధంగా మాటలచాతుర్యమేగాక సంఘబలం, భుజబలం, ధనబలం మొదలైన బలాలన్నీ న్యాయమనే త్రాసును తమవైపుకు మళ్ళించుకోగల్గుతున్నాయి మన సమాజంలో.

అందువల్ల అయ్యంగారు తనకున్న విద్యావాద పటిమచేత, మనమనస్సు నందున్న ప్రేమబలంచేత నాయుడుగార్ని, వంతులుగార్ని తనవైపుకు సులభంగానే మరలించుకున్నాడు.

నాయుడుగారివల్ల మీనాక్షి కులగోత్రాదులను తెలుసుకున్నాడు అయ్యంగారు. ఆ అమ్మాయి యాదవవడుచని, ఆమె తండ్రి ఆ వూళ్ళోనే పక్కవీధిలో కాపురముంటూ పాలుపోసి జీవించేవాడనీ, ఇద్దరు అన్నలున్నారనీ వారు ఏదో కర్మాగారంలో పనిచేస్తూ ఇద్దరూ చెరి 15 రూపాయల మాసజీతాలు తెచ్చుకుంటారనీ, ఆమెకు తల్లిలేదనీ, ఆమె పదినలే వంటపనులు చేస్తుంటారనీ అందుచేత మీనాక్షికి తన ఇంట్లోకూడా పెద్దపనులేమీ లేవనీ, తన యింట్లో బిడ్డల్ని చూచుకోవడం సామాను తేవడం వగైరా పనులే చేస్తుందనీ, ఇల్లు చిమ్మడం అంట్లు తోమడం ఆమె చేయడం లేదనీ, త్రైనర్వ బళ్ళో చదివి, అరవం చక్కగా నేర్చుకున్నదనీ, ఇంపుగా మాట్లాడడం, వినయవిధేయతలతో మెలగడం, ఇంగితంతో నడుచుకోవడం మొదలైన సద్గుణాలన్నీ వున్నాయనీ, ఆమెకు నెలజీతం 12 రూపాయలనీ, ఆమె అధనాన్ని తండ్రికివ్వకుండా మాసి మాణిక్యంశెట్టిగారి అంగట్లో వడ్డీకిస్తుందనీ, ఇప్పటిదాకా ఆ మొత్తం వడ్డీతో 500 రూపాయలై వుంటుందనీ, ఆమె వయస్సు 20 సంవత్సరాలు యింకా పెండ్లికాలేదనీ, వివాహం చేసుకోవాలనే ఆసక్తితో ప్రతీక్షిస్తూవుందని నాయుడుగారు చెప్పారు.

(ఇంకావుంది)

లోకవృత్తం

(3 వ పేజీ తరు)

వేదిక (Common Market) ఉదాహరణాన్ని ప్రశంసిస్తూ, హంగరీ నాయకుడు ఇట్లా అన్నాడు:

"సోషలిజం నిర్మించే ఈ మూడవ దశాబ్దంలో కొత్త అవసరాలు కలిగినవి. సంకుచితమైన జాతీయపరిధిలో అభివృద్ధి. స్వయంసహాయం అనేది ఇందుకు సమాధానంకాదని మనపార్టీ, మన ప్రభుత్వం అభిప్రాయపడుతున్నవి. మరీ చిన్నసోషలిస్టు (కమ్యూనిస్టు) దేశాలకు అది అసలే సరిపోదు. అందువలన, కొత్త ప్రతిపాదనలను మన రాజ్యాలన్నిటి ఉమ్మడి వ్యాపార సంస్థఅయిన కొమికోణ్ సంస్థ యెదుట పెట్టినాము."

ఈ ప్రతిపాదనల రూపం, దీనిపై రుమేనియా అభిప్రాయం తెలిసినప్పుడు గాని మనం దీనిపై వ్యాఖ్యానించలేము.

• • •

ఆర్థికంగా ఒక మార్గం మేలైనా, రాజకీయద్వేషంతో కొందరు దహించిపోతూ వుంటారు. ఆ ద్వేషం వివరీతమైనప్పుడు వారికి తూర్పు పడమరలు తెలియవు. అటువంటివారు అరబ్బీ నాయకులు. ఇజ్రాయిల్‌తో స్నేహంగావుండి అరబ్బీసీమలు సౌభాగ్యరాశిగా తయారుగావడానికి వారు కృషిచేయవచ్చును. కాని ఇజ్రాయిల్ వినాశనం వారి గాఢమైనవాంఛ. తమ దారిద్ర్యం కొండలించినా సరే, ఇజ్రాయిల్ బుగ్గిలో కలిస్తేదాలు – వారికదే ఆనందం.

దానికి ఫలితం ముట్టింది. అందువలన అరబ్బులు రాజీమార్గానికి వచ్చినారు. అరబ్ రిపబ్లిక్‌నేత నాజర్ అయిదంశాలలో ఇజ్రాయిల్‌సీమకు అనుకూలంగా తాము వర్తించడానికి సిద్ధంగా వున్నట్లు పల్కినాడు. కాని, అందులోని మర్మం ఇజ్రాయిల్ సీమను రెండుదఫాలుగా నిర్మూలం చేయడమని ఇజ్రాయిల్ ముఖ్యులు తాత్పర్యం తీశారు.

బ్రెజ్నెవ్-నిగ్సన్‌గారలు సంయుక్తంగా ఒక సందేశం అరబ్ రిపబ్లిక్ నాయకునికి పంపినారని వినికిడి. ఇజ్రాయిల్ అస్తిత్వాన్ని ఆమోదించి, దానితో సమాధానపడి, అరబ్‌సీమల ఆక్రమణను తొలగించుకోవలసిందని ఆ సందేశంలో పల్కివుంటారు.

పాకిస్తాను అభిమానించకుండా మనకు రక్షా సాయపడుతుందని మనం భ్రమపడడం ఎంతతప్పో, ఇజ్రాయిల్ నిర్మూలానికి రక్షా అంగీకరిస్తుందని అనుకోవడం అరబ్బులది అంతతప్పు. ఇప్పటికి, నిజం తెలుసుకుని వుంటారు.

అగ్రరాజ్యాలు నాలుగు తమ-తమ రాజకీయాలకోసం పశ్చిమాసియాలో మధ్యవర్తులై సంచరిస్తారు. యూదులను, అరబ్బులను అసిస్తారు. వారిద్దరు ఏకమైతేగాని వీరిఆట కట్టదు.

— —

వారం.....వారం

(3 వ పేజీ తరువ)

తన ఉద్యోగులు సమ్మెచేస్తే సర్వీస్ కోత జరిగింది. కేరళ ప్రభుత్వం కేంద్రపు వుద్యోగుల సమ్మెకు సాయపడింది.

బియ్యం చాలవని కేంద్రంపై కేరళ ప్రభుత్వం ధ్వజమెత్తింది. గోధుమలు పుష్కలంగా పంపినాం- మౌనం వహించండి-అని కేంద్రం జవాబిచ్చింది. కేంద్రంపై ఆందోళనలో మంత్రివర్గంలోని పార్టీలు కలిసిరాలేదు. వాటిని సంప్రదించకుండా మార్క్సిస్టులు ఆందోళన చేశారు. అదీ చివరకు ముగిసింది.

కేంద్రంతో అడ్డాదుడ్డై ప్రభుత్వం పోరాడుతూవున్నా ఎంతసామ్యంగావర్తించిందో, అంత దూకుడుగా నంబూద్రిపాద్ ప్రభుత్వం పోయింది.

దాని ఫలితం, దీని ఫలితం తెలుస్తూనే వున్నవి.

ఐతే, నంబూద్రిపాద్ వంటి వ్యక్తిని అరాజకపు రాజకీయ పంథాలోనుంచి పూర్ణజాతీయపంథాలోకి ఆకర్షించలేని వాతావరణం దేశంలో ఏర్పడివుండడం అమిత శోచనీయం.

మనం వెలుగులో చీకటి నమలుతున్నాం. ప్రతిభగలవ్యక్తులు స్వచ్ఛమైన జాతీయమార్గాన కృషిచేసేందుకు దేశంలో రాజకీయంగా- ఆర్థికంగా- సాంఘికంగా అవకాశం కావలసినంతగా వున్నది. ఐనా మన రాజకీయాలలో అట్టివారికి తావు లేకుండావున్నది. అందువలన నాయకులున్నా నాయకత్వంలేని స్థితిలో వున్నాం.

• • •

మన మధ్యంతర ఎన్నికల ఫలితాలు తెలిసినతర్వాత ఈ సంగతి కొట్టినట్లు మనకు మరీ విపులంగా తెలుస్తుంది. ఈ ఈ ఎన్నికల సమయంలో జరిగిన కొన్ని ఉదంతాలను తెలుసుకుందాం: 1) లేకాయ్ కలకత్తానుంచి నాదియా జిల్లాలో రాక్‌దా అనే గ్రామం వెళ్ళబోతూవుంటే మార్క్సిస్టులు ఒక ప్రదర్శనంజేసి, 'మొరార్జీ వెళ్ళిపో' అన్నారు. 2) బీహార్‌లో అరా అనేగ్రామంలో రామనాం మైదాన్‌లో జగజీవన్‌రామ్ ఉపన్యసించ బోయేటప్పుడు రాళ్ళువడినవి. మంత్రి రాగానే జనం సమకూడినారు. సభ జరిగింది. తన స్వగ్రామంలో రాళ్ళు విసిరేవారున్నందుకు మంత్రియే సిగ్గుపడినాడు.

మనదేశంలో ఎన్నికల వైశస్యం వచ్చింది. దానితోబాటు వోట్లనుకొనే అర్థనైవేద్యం, బోగస్ వోట్లను వేయించే వొక విధానం వర్ధిల్లినది. ఎన్నికలు పవిత్రమైనవి- గీత, ఖొరాన్, బైబిల్, జెండ్ అవస్తా, గురుగ్రంథ సాహెబ్‌వంటి గ్రంథాలపై ప్రమాణంచేసి, నీతివంతంగా పోటీ చేస్తామని అభ్యర్థులు రంగంలో దిగేటట్లు మనం చేయలేక పోయినంతవరకు మన ఎన్నికల ప్రాశస్త్యం వ్యదారం వరకే పరిమితమై వుంటాయి.

ఇది సాధ్యమా అని కొందరంటారు.

అసాధ్యాన్ని లేక అసాధ్యంగా కల్పించేదానిని సాధ్యంచేయడమే పురుషార్థమని మా మతం. ఎదటివారిని ద్వేషించకుండా పోరాడడం సాధ్యమా, సాధారణంగా? ఆ మాట చెబితే ఎవరైనా నవ్వేవారుకాదా? మహాత్ముని నాయకత్వాన పామరులమైన మనమే అంతపనిచేశాం. ఆంగ్లేయులను ద్వేషించకుండా పోరాడి ఆంగ్లరాజ్యాన్ని అంతమొందించి, మనరాజ్యాన్ని మనం స్థాపన చేసుకున్నాం.

ఈ గాంధి శతాబ్దంలో మళ్ళీ మనం మన ఎన్నికలలో చక్కని పద్ధతులను అవలంబించి, చరితార్థులం కావడానికి తోడ్పడే మహనీయ మూర్తికోసం ప్రార్థన చేదాం. లేదా మనమే అందరం కలిసి ఆలుకుకొని ఒకమార్గాన్ని వెతుకుదాం.

తప్పుడుమార్గాన గెల్వడంకంటె, రాజమార్గానవెళ్ళి ఓడడంమేలుగదా! అదిరంగా ఓడినవారిని రేపటినుంచీ అభినందింతాం పదండి. ఐతే అతడు నిజంగా ఆ విధంగా నిజంగా ఓడివుండవలె.

గౌరవంగా ఓడిపోవడానికే ఎన్నికలలో నిల్చి, రాజమార్గాన సంచరించి, కృతార్థులైనవారిని అభినందించే విధానాన్ని కనిపెడదాం పదండి.

దబ్బిచ్చి తాగించి, ఇంకా పలువిధిని వినియోగించి ఎన్నికలు నడిపించడం దేనికి? అవి ఎన్నికలుకావే? మన్నికంనలే కావు. కేవలం దుర్నికలవుతాయేమో?

ప్రపంచానికి జ్ఞానజ్యోతిని మనం ప్రసాదించవలసి వున్నదని ఈ లోకం నమ్ముతున్నది. కావచ్చుగాక! కాని జ్ఞానాన్ని ఆతరులకిచ్చి, మన నడవడి కుంటువడితే మనగతి?

నడవడి ప్రధానం. ఎన్నికలు దానికి ఒక గీటురాయి. బుద్ధిమంతులు, ప్రజ్ఞానిధులు అయిన భారతీయులంతా ఆలోచించండి.

— —

నెల్లూరు సబుకోర్టులో

E. P. 95 of 67. O. S. 66 of 62.

చెరుకూరు వెంకటసుబ్బారాయుడు
— ట్రాన్స్‌ఫరు డిక్రీహోల్డరు.
షేకు ఉలవపల్లి మహబూబ్‌సాహెబు
—ప్రతివాది-(జె. డెట్టరు)

To: షేకు ఉలవపల్లి మహబూబ్ సాహెబుగారికి:-

ట్రాన్స్‌ఫరు డిక్రీహోల్డరు, డిక్రీనిబట్టి మీమీద అమలుకుకోరి దరఖాస్తు దాఖలు చేసినందున, మీకు హేతువునోటీసుగాను 17-2-1969 తేదికి వాయిదా వేసి వున్నారు. మీ ఆక్షేపణలు వాయిదానాడు పగలు 10 గంటలకు పై కోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

—పి. వి. రమణారెడ్డి,
ట్రాన్స్‌ఫరు డి. హో. అడ్వకేటు.

కూనిరాగాలు

(5 వ పేజీ తరువాయి)

ల్చిన యీ హాళ్ళ పట్టికలో పదిమాత్రమే కనబడ్డాయి. (ఆ పదకొండోహాల్ అనేది వున్నట్టు మున్సిపాల్టీవారి రికార్డులో నే లేదా?) అబర్చిన పదిహాళ్ళలోనూ మళ్ళీ నాలుగు టోక్కులు!

యీదారా చట్టప్రకారంగా వసూలు చేసుకోవల్సిన ఆదాయాలను రాబట్టుకోవడంలో కూడా మన మున్సిపాల్టీ ఎంత వట్టి లబుపుతనాన్ని, ఎంతలాలూచీని ప్రదర్శిస్తున్నదో? తద్వారా మున్సిపాల్టీ ఆదాయంలో ఎన్ని తూట్లు పొడుస్తున్నాయో? ఈ విషయాలేమీ చేర్మెన్ గారి బుర్రకు అంతు బడ్తున్నట్లులేదు!

ఆశ్చర్యంగానేవుంది; ఈ పోస్టర్లు, అడ్వర్టయిజ్‌మెంటు బ్యానర్- బోర్డులపై వొక చట్టం ఏర్పడి, అందుకు సంబంధించిన రూల్సు ప్రకటింపబడి ఆరునెల్లు దాటిపోయినా పరిస్థితి యింత అలిందరగా వుంది! నాలుగైదు సంవత్సరాలుగా మొద్దు నిద్రపోతూ 'ప్రొఫెషనల్ టాక్సు' పేరట వొక్కసారిగా మొన్నీమధ్యనే అందరికీ కడకు నూరురూపాయల జీతగాళ్లకుకూడా 'వృత్తిపన్ను' నోటీసులిచ్చారు! నూరు రూపాయలగాళ్ళు కనపడ్డారుకానీ, నూరు వేలవాళ్ళు, బహునూర్ల వేలవాళ్ళు కనపడరా?

ఇకపోతే మొన్నటి సమావేశంలోనే బంకుల విషయమైకూడా కొంతరగడ జరిగింది. ఎట్లంటారా, ఆ వైనం కూడా చదవండి:-

ప్రభుత్వ పాలప్రాజెక్టువార్లు నెల్లూరు టౌన్‌లో అక్కడక్కడా పాలబంకులు పెట్టి పాలు సరఫరా చేస్తున్నారుగదా. ఇట్లా రోడ్డపక్కన పాలబంకులు పెట్టినందుకు మున్సిపాల్టీవారు ఎన్‌క్రోచ్‌మెంటు లైసెన్సు ఫీజుక్రింద ఎంతో కొంత వసూలు చేయవల్సివుంటుంది. ప్రజోపయోగకరంగా పాలుసరఫరా చేస్తున్నాంగాబట్టి నామకార్థం లైసెన్సుఫీజే వసూలు చేయవల్సిందిగా కోరుతూ సదరు పాలప్రాజెక్టువారు మున్సిపాల్టీవారికి వొక అర్జీ పెట్టుకొన్నారు. దానిమీద మున్సిపాల్టీ టౌన్ ప్లానింగ్ అధికారులువ్రాసిన నోట్ ఏమిటో చూడండి:-

చట్టప్రకారం అనూత్యం బంకు సైజుకు (8×6 అడుగుల వైశాల్యం) ఎన్‌క్రోచ్‌మెంటు లైసెన్సుఫీజు సంవత్సరానికి 52 రూపాయలు విధించవల్సివుందికానీ, ఏదో ప్రభుత్వంక్రింద మంచిపాలు సప్లయి చేస్తున్నారు కాబట్టి నామకార్థంగా వారు కోరినట్లే అర్థరూపాయిచొప్పున వసూలు చేయవచ్చునని సిఫార్సుచేసింది.

కౌన్సిల్‌లో ఆల్డర్‌మెన్ శ్రీ కె. వి. సుబ్బారెడ్డి పట్టుకున్నారు. అసూత్యం సైజు బంకుకు 52 రూపాయలు మున్సిపాల్టీ ఫీజు విధించేందుకు చట్టం వుందన్నారుగదా— మరి యిప్పుడు టౌన్‌లో వీధివీధినా, వార్డువార్డునా విపరీతంగా వెలసివున్న బీడీబంకులపై అట్లాంటిఫీజే విధించివున్నారా? అసలు టౌన్‌లో ఎన్ని బంకులున్నాయి— ఆ బంకులపై యీ ఫీజు రూపేణా ఎంత వసూలవుతున్నది?— అని అడుగుతున్నారు.

పానారకాల వాళ్ళతో వున్నట్లుగానే మన మున్సిపాల్టీవాళ్ళు యీ బంకుల వాళ్ళతో కూడాపింలాలాచీ పెట్టుకొని సర్దుకొంటున్నారో ఏమోకానీ, టౌన్‌లో అసలు ఎన్ని బంకులుండేదీ వివరాలులేవు పొమ్మన్నారు— చెబితే ఏంతంటా వొస్తుందో అనుకున్నట్లున్నారు. బంకుల విషయంగా బట్టి తొంకినా పర్వాలేదనుకున్నారేమో!

* * *

ఒక నెల్లూరు అజ్ఞాత మిత్రుడు దర్గామిట్టలో అజ్ఞాతంగానే ఎంతో కృషిచేస్తున్నాడు. ఇంట్లోనే చిన్న లేబొరేటరీ, ఎప్పుడూ ఏవేవో ప్రయోగాలు చేస్తుంటాడు. చేసేది మామూలు వ్యవసాయమే అయినా యిట్లా తనకీరిక వేళల్లో శాస్త్ర వ్యవసాయమే చేస్తుంటాడు. చదివింది బి.ఏ. అయినా పాత ఇంటర్మీడియట్ సైన్సు పరిజ్ఞానంతోనే స్వయంకృషితో, స్వీయ అధ్యయనంతో సార్థకమైన పనులే చేస్తున్నాడు.

ఈయన యిటీవల వొక కొత్త విషయాన్ని కనుగొన్నారు. తాటి, అరటి, గోగు, టెంకాయ, కలబంద- నారపీచు నుండి 'రసాయన సెల్యులోజ్' (Chemical Cellulose) తయారుచేయ గలిగాడు. దీన్ని వ్యాపారసరళిలో చేయడం వల్ల విదేశ మారకద్రవ్యం బోలెడంత మిగుల్చుకోవచ్చు ప్రస్తుతం యీ 'సెల్యులోజ్' ను- వెదురు బొంగులను ముక్కలుగా నరికించి, వాటిని వివిధ రసాయనిక ద్రవ్యాలతో వండించడంవల్ల చాల వ్యయమవుతూండడంతో కోట్లకొలది రూపాయలు వెచ్చించి మనం దీన్నిప్పుడు దిగుమతి చేసుకుంటున్నాం.

అట్లాగాకుండా మనవైపు బాగా పుష్కలంగా దొరికే పై రకాల నార- పీచుతో మనం ఆ సెల్యులోజ్‌ను సులభంగా తయారు చేసుకోవచ్చు, మనకిక్కడ కొన్ని సులువుగాదొరికే రసాయనిక ద్రవ్యాలు వుపయోగించి. ఈ రూపంగా బోలెడంత విదేశ మారకద్రవ్యపు ఖర్చు మిగుల్చుకోవచ్చు. (ఈ 'రసాయనిక సెల్యులోజ్'- నేడు ముఖ్యంగా టెక్స్టయిల్స్, పేపర్ పరిశ్రమల్లో అత్యంత విరివిగా వాడబడుతున్నది).

ఈ ఫార్ములాను కనిపెట్టింది శ్రీ సి.వి. రావు (దర్గామిట్ట). పూర్తిపేరు కాకటూరు వెంకటరావు (కాకటూరు నరసింహారావు గారి సోదరుని కుమారులు) మన ప్రభుత్వానికి కళ్లనేవివుంటే ఈ మార్గంలో కృషిచేసేందుకు బోలెడంత అవకాశముంది. కనీసం నెల్లూరు ఇండస్ట్రియల్ డైరెక్టరుగారైనా శ్రద్ధతీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకరాగలరని ఆశిస్తున్నాను.

అట్లనే మన సి. వి. రావుగారు చేమగడ్డలనుండి గ్లూకోజ్ ను తయారుచేసే కృషిలోను; సోప్‌పౌడరు తయారీలోనూ నిమగ్నమైవున్నారిప్పుడు.

* * *

ఒక కురువృద్ధుడు రాలిపోయాడు. నెల్లూరు జిల్లాలో 1904 నుండి 1937 దాకా రెవిన్యూలో పనిచేసి తాసిల్దారుగా రిటైరై, యింతకాలంగా పెన్షన్ పుచ్చుకుంటూ వుంటుండిన 'పక్కల తాసిల్దారు' శ్రీ టి. సుబ్బరాయన్ తన పండు వృద్ధాప్యంలో మొన్నీమధ్యన మరణించారు.

ఇప్పటి కలెక్టరాఫీసు కట్టడాలు కట్టింది 1904 లో. ఈ కట్టడాల్లో ప్రథమంగా గృహప్రవేశమైన రివెన్యూ సిబ్బందిలో సుబ్బరాయన్‌గారొకరు. అప్పటి ప్రఖ్యాత కలెక్టరు రామచంద్రరావుగారివద్ద క్యాంప్ క్లర్కుగా పనిచేశారుకూడా. మాజీ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌గార్కి మద్రాసులో క్లాసుమేట్. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వ్యక్తిగతంగా పరిపాలనా విషయాల్లో పాల్గొనే అవకాశం లేకపోయినా, స్వాతంత్ర్యానంతర్యపు పరిపాలన తీరుతెన్నులను స్వయంగా చవిచూచినవారు.

డియోడనమ్ అల్సర్ అనేవ్యాధితో బహుకాలంగా బాధపడుతుండేవాడు గనుక గత 40-50 ఏళ్లనుండీ ఎప్పుడూ పక్కలా- చక్కెర ఎక్కువగా తింటుండేవాడు గాబట్టి వీరిని 'పక్కల తాసిల్దారు' అనేవారు. మంచి హాస్యప్రియులు. సంభాషణా చతురులు.

* * *

నామటుకునాకు పద్యరచనలంటే వల్లమంట. ఛంధస్సు నట్టువిగించి మరీ పద్యాలల్లే వాళ్ళంటే మరీమంట. అయినా ఏం చేస్తాం పద్యాలల్లే కవులు యింకావున్నారు మనలో.

నెల్లూరుకు దక్షిణపుమావుగా వచ్చిపోతూ వుండిన సిద్దయ్యాకవిగారు మొత్తానికి సైగ్గా తన పద్యకావ్యాలను నెల్లూరులోనే ఆవిష్కరించుకుని వెళుతున్నారు. ఇప్పటివరకు దాదాపు 17 గ్రంథాలువాకా వారివి అచ్చయినవట. మొన్న వీరు పరికొత్తగా వ్రాసిన 'భారతసార్థి'- 'బాలశతకం' అనే పుస్తకాలను నెల్లూర్లో సానిటరీ ఇన్‌స్పెక్టరుగా వుంటున్న వనువులేటి నాగభూషణం, ఆయనభార్య సుశీలాదేవిగారలకంకితమిచ్చారు. భగవత్ప్రసాదమేమో సిద్దయ్యగారిలో సహజమైన పద్యధార వుంది. స్వయంకృషితో పద్యవిద్యలో ప్రావీణ్యం సంపాదించుకున్నారు.

ఈ కావ్యాల ఆవిష్కరణ సభను వర్ధమాన సమాజం వారు జరిపారు. సభ ముచ్చటగానే జరిగింది. ఈ సందర్భంగా చెప్పుకోతగిన అంశం వొకటి వుంది. సిద్దయ్య కవిమిత్రుడూ, వనువులేటి నాగభూషణంగారి మామా, చిలకలూరిపేట వాస్తవ్యులూ అయిన సహృదయుడు పాలకాయల వెంకటాచలంగారు 2½ వేల రూపాయలు వర్ధమానసమాజంవారికి విరాళంగా ప్రకటించి ఏటేటా 'బుద్ధ జయంతి' జరిపించమన్నారు. 2½ వేల రూపాయలపై ఏటేటా 160-170 రూపాయలదాకా రాబడివస్తుంది. ఏటేటా 116 లతో వొక కవినో, పండితుణ్ణో సత్కరించవచ్చు. మొత్తానికి వర్ధమాన సమాజంవారి కవి సన్మానోద్యమం యితర ప్రాంతాలవారిన్నీ కూడా ఆకర్షించింది. వారిలోని వదాన్యతనూ పై సమాజం ఆకర్షించగల్గుతున్నది. ఇదెంతైనా శ్లాఘనీయంకదా! మరొక విరాళం. మళ్ళీ శ్రీ దుర్గా రామమూర్తిగారు 1½ వెయ్యి విరాళం ప్రకటించారు. ఈ ఏటినుంచే వివేకానంద- రామకృష్ణ జయంతిని జరిపించమన్నారు; వొకరిద్దరు వుత్తమ విద్యార్థులను ఏటేటా తగురీతిన గౌరవించడంకూడా వుంటుంది. ఈ రెండూకూడా కొత్తజయంతులే.

రేపటి కవిత్రయజయంతులకు (15-16 తేదుల్లో జరుగుతున్నది). తాపీ ధర్మారావు, తుమ్మల సీతారామమూర్తి, శ్రీశ్రీవగైరాలు వస్తున్నారు.

చిత్రకళానికేతన్‌వారు మళ్ళీ యీ ఏడు ఆర్టు ఎగ్జిబిషన్ పెడుతున్నారు రేపు 16-18 తేదీల్లో జరుగుతుంది. తొలినాడు హెచ్. వి. రామగోపాల్; మలినాడు మద్రాసు ఆర్టిస్ట్ ఎం. అంజనేయులుగారూ వస్తున్నారు. ఆర్ట్ ఎగ్జిబిషన్ టౌన్‌హాల్ రీడింగురూములో వుంటుంది.

— —

చిత్రజగత్

(4 వ పేజీ తరువాయి)

అతను కలంబదులు కెమెరాను వుపయోగిస్తాడు.

ఇప్పుడు మనకు హీరో చిత్రాలు వస్తున్నాయి గానీ, డైరెక్టరు ముద్రగలచిత్రాలు రావడంలేదు. వెనక ప్రభాత్, న్యూథియేటర్సు, మినర్వామువిటోన్, బాంబేటాకీస్ వారి చిత్రాలన్నీ డైరెక్టరు ముద్రవేసుకున్నవే.

ఆ కోవకు చెందినవారు, మన బి. ఎన్. రెడ్డి, ఎల్. వి. ప్రసాద్, కె. ఎస్. ప్రకాశరావు, మనకిప్పుడు కొన్ని సంస్థలుమాత్రం మంచిచిత్రాల్నిస్తున్నాయి. ఆం ఏ. ఎ. వి., జగపతి... ఇలా వేళ్లమీద లెక్కపెట్టవచ్చు.

ఒక్క బెంగాల్ కేరళలో మాత్రం ఈనాటికీ డైరెక్టర్ ప్రాభవంగల చిత్రాలు వస్తున్నాయి. హీరో 'ముద్ర' చిత్రాలలో డైరెక్టరు డైరెక్టరుకాదు.

— —

పాదయాత్ర

(5 వ పేజీ తరువాయి)

తీవ్ర విముఖతను కల్గించింది. సభేమో జరిగింపోయింది. గ్రామస్తులు శ్రీ బాలకృష్ణారెడ్డి మంత్రులకు స్వాగతంచెప్తూ, వారి జపలకిచ్చే భూములకు ప్రత్యేక కాలువను కోరారు; సర్వేపల్లికాల్వ పూడికకు విజ్ఞప్తి చేశారు. తర్వాత మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, మరుపూరు కోదండరామరెడ్డి, రేబాల దశరథరామరెడ్డి, వేమారెడ్డి వెంకురెడ్డి వుపన్యసించారు. పంచాయతీ ఎన్నికల్లో ధర్మ స్పర్థతో పోరాడుకోవలసిందని, సామరస్యంగా మెలగవలసిందని, గ్రామానికి వుపయోగపడే వ్యక్తి ఎవరో గుర్తుంచుకొని అతనిని ఎన్నుకోవలసిందని హితవు చెప్పారు. కొండయ్యగారు ఎన్నికలంటే భయమెందుకో అర్థంకాదంటూ, ఎన్నికలు లేకుంటే ప్రజాస్వామ్యమే లేదన్నారు. కృత్రిమ ఐక్యతకంటే, ఓటుద్వారా పోటీయేమేలన్నారు. ఇక కోరాబత్తినవారి ప్రసంగం గంటల పర్యంతం హాస్యప్రవాహంగాసాగింది. పాదయాత్ర పద్ధతులను చిన్నయ్యగారు పదేపదే పాడిపాడి వదిలారు. కాంగ్రెస్ ప్రబోధం చేశారు. మంత్రి శ్రీ నాయుడుగారు కాంగ్రెస్ చరిత్రను వివరించి, గ్రామస్తుల కోర్కెలను కలెక్టరుగారికి తెలిగించి సహాయపడగలనన్నారు. సభ పూర్తి అయింది. సభానంతరం మెట్టు రామరెడ్డిగారింట్లో మంచి వుపాహారవిందు జరిగింది. శ్రీ చెన్నారెడ్డి చెంచురామరెడ్డిగారు అవరాతులను తన ఇంటికి తీసుకపోయి ఆపిల్‌పండ్లతో సత్కరించారు. తర్వాత అందరూ ఆ అష్టదరిద్రపు రోడ్డుమీద ఎర్రదుమ్మును దాటుకొని నెల్లూరు చేరుకున్నారు.

ఇంతకూ ఆరోజు అప్పటి ఈ సభ ఎందుకు జరిగిందో నాకు అర్థంకాలేదు.

* * *

అటు పాదయాత్ర ఇటు కారుయాత్రను గూర్చి ఎందుకు వివరించవలసివచ్చిందంటే, ఇరువర్గాలవారూ పంచాయతీ ఎన్నికల గోదాంలో దిగారని చెప్పడానికే. ఒకరు పరిషత్తులకు, సమితులకు అభ్యర్థుల పేర్లను ప్రకటించి వేస్తున్నారు; ఇంకొకరు బహిరంగంగా కాంగ్రెస్ ప్రచారము, సామరస్య ఎన్నికల ప్రబోధము చేస్తున్నారు. ఎవరు అభ్యర్థులైనా, పంచాయతీ ఎన్నికల్లో అక్రమాలకు, అన్యాయాలకు, దౌర్జన్యాలకు తావులేకుండా ఇరువురూ చిత్తశుద్ధితో ప్రయత్నించగలిగితే వీరి పర్యటనలకు సార్థకత వుండగలదని మా విజ్ఞప్తి.

* * *

12 తేది మంత్రి శ్రీ నాయుడుగారి సమక్షంలో అవర్గంవారి కావ సమావేశమై, ముఖ్యులందరినీ రావించుకొని సమితుల- అధ్యక్షులు మున్నగు విషయాలను గూర్చి చర్చించుకున్నారట. వివరాలు తర్వాత తెలుసుకొందాం.

— —

కూల్ డ్రింక్సు షాపు అమ్మబడును

కూల్‌డ్రింక్సుషాపు 3/4 H.P. ఫ్రిడ్జైర్ (Original American Make with American Original Motor) మంచి కండిషనులో వున్నది. అద్దములు, సోడా మిషను సామానులతోసహా ఇక్కడ వుండి వ్యాపారము చేసుకొనుటకు గాని లేదా మరొకచోటికి తీసుకొని వెళ్ళుటకుగాని అమ్మబడును.

హిమాలయ కూల్‌డ్రింక్సుషాపు
ప్రొప్రైటరు:
జక్కుల బంగారయ్య.
పట్నంబజారు - గుంటూరు-3.

మచిలీపట్నం అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి కోర్టులో

O. S. 24 of 67. E. P. 6 of 68.

అన్నావఝుల శివరామయ్య — డి. హో. పరుచూరి రాఘవయ్య వగైరాలు

—జెడ్జిమెంటు డెట్టర్సు.

పై నెంబరులో 3-వ జె. డి. సింహాద్రి వెంకటేశ్వరరావు తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని 3-3-69 తేది పై కోర్టువారివలన పగలు 11 గంటల లగాయతు యాలము వేయబడును.

ఆస్తి షెడ్యూలు:-

కృష్ణా జి॥ దివి తాలూకా, అశ్వారావుపాలెం గ్రామంలో యున్నటువంటిన్ని ఈ నెంబరులో 3-వ జె. డి. సింహాద్రి వెంకటేశ్వరరావుకు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గలిగినటువంటిన్ని ఈ నెంబరు డిక్రీబాకీక్రింద వేలంబడును ఆస్తివివరం:- R. S. నెం. 382/3 కు, యి 2-87 సెంట్లు పల్లం భూమి (1.161 హెక్టార్సు.) వాదికిమ్మతు య. 1-కి రూ. 2000/- లు టో॥ రూ. 5740/- లు. ఇ. పై దాఖలా అన్యాక్రాంతములు యేమిలేవు.

—కె. వి. కె. గురునాథం—అడ్వకేటు.

నెల్లూరు మునిసిపాలిటీ వారి టెండరు నోటీసు

1960-70 సంవత్సరమునకు అవసరమైన ఈదిగువ వివరించబడిన సామగ్రి సప్లయిచేయుటకుగాను నెల్లూరు మున్సిపల్ సెక్రటరీగారిచేతగాని, వారిచే అధికారము పొందినవారిచేగాని 10-3-69 తేది సాయంత్రము 4 గంటలలోగా సీలువేయబడిన టెండర్లు స్వీకరించబడును. అట్లు స్వీకరించబడిన టెండర్లు ఆ రోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో విప్పబడును. నిర్ణీత టెండరుఫారము టెండరు షరతులతో సహా రూ. 2/- లు మునిసిపల్ ఖజానాలో చెల్లించినమీదట పొందవచ్చును. నిర్ణీత ఫారములోలేని టెండర్లు - టెండరు షరతుల ప్రకారము లేని టెండర్లు ఆమోదింపబడవు. టెండరు పెట్టదలచువారు ఈ క్రింద కనపరచిన టెండరు డిపాజిట్లు మున్సిపల్ ఖజానాలో చెల్లించి సదరు రశీదులను టెండరుతోటి జతపరచవలెను. మిగతా వివరములు ఏమైనా కావలసినచో ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. నె.	సామగ్రి వివరము		టెండరు డిపాజిట్టు
(1)	మునిసిపల్ ఆయుర్వేద అనుపత్రులకు ముడి ఆయుర్వేద మందు దినుసులు సప్లయి చేయుటకు		రూ. 500/-
(2)	మునిసిపల్ యునాని అనుపత్రికి ముడి యునాని మందు దినుసులు సప్లయి చేయుటకు		రూ. 250/-
(3)	స్టేషనరీ సామానులకు	—	రూ. 200/-
(4)	ప్రింటింగు సామానులకు	—	రూ. 50/-

—వి. జయరాం - మునిసిపల్ సెక్రటరీ.

పల్లెల వార్తావళి

(5వ పేజీ తరువాయి)

ఎగవెయ్యనని చెప్పుంది. దావాపేసి, పోయిందికాక మళ్ళీ ఖర్చులభరించి, కోర్టు చుట్టూ తిరగడమూ; శేక ఏమి చేయడమనేది ఈ కృష్ణమూర్తిగారికి తోస్తున్నట్లు లేదు. ఇది పరిస్థితి.

దేవమ్మవల్ల ఇంకెందరు మోసపోయారో విచారించి, వారందరికి సహాయం జరిగేమార్గం చూడవలసిందిగా కలిగి సవినయ అభ్యర్థనపట్టి కోరుతున్నాము. ఉపాధ్యాయినిగావుంది ఇలాంటి వ్యాపారాలకు, మోసాలకు పాల్పడిన ఈ దేవమ్మలాంటి వాళ్ళమీద తగినచర్య తీసుకోనిదే, ఇతరులకు భయముండదని అభిప్రాయపడుతున్నాము.

మలిదేవి బ్రిడ్జి

విడవలూరుకు-దాని మజరా మన్నాధరరావుపేటకు మధ్య మలిదేవిమీద రోడ్డ్యాం నిర్మించుటకు కలెక్టరు శ్రీ శంకరన్ వాగ్దానం చేశారు విడవలూరు గ్రామస్తులు ఇస్తానన్న రూ 6,000 లు చెల్లిస్తే, కొంత శ్రమదానం చేస్తే, రూ 67,000 లతో రోడ్డు ద్యాం నిర్మించగలమని కలెక్టరుగారు హార్బర్ద్వానాలమధ్య వ్రకటించారు.

"స్కూల్ టు స్కూల్" ప్రోగ్రాంక్రింద అమెరికన్ పీస్‌కోర్ వలంటీర్ శ్రీ ఎడ్వర్‌హాల్ అధ్యర్యాన నిర్మితమైన మన్నాధరరావుపేట ప్రాథమిక పాఠశాల భవనానికి కలెక్టరు శ్రీ శంకరన్ మొన్న 2 వ తేది ప్రవేశోత్సవం జరిపిన సందర్భంలో, అనతలోనే ఈ రోడ్డు ద్యాం వార్తానం కూడా జరిగింది. ఈ స్కూలు భవనానికి ఎడ్వర్‌హాల్ రూ 7600, విడవలూరు గ్రామస్తులు రూ 2100, శ్రమదాన రూపంలో గిరిజనులు రూ 3000 ఇవ్వగా దిగివింది శ్రీ ఎం. వి. రమణారెడ్డి. శ్రీ పి. వరప్రసాద్‌రెడ్డి దెరిసగం ఇచ్చారట.

మన్నాధరరావుపేట గిరిజన కాలనీలో సభ జరిగింది. జిల్లా రివిన్యూ అధికారు శ్రీ వరప్రసాదరావు అధ్యక్షత వహించారు. కలెక్టరు శ్రీ శంకరన్ మాట్లాడుతూ ఇచ్చట హరిజనులు, గిరిజనుల వుక్కా హా న్ని, వారుచేసిన శ్రమదానాన్ని, కళాశాల విద్యార్థుల సంఘసేవను మా ప్ర శం సి తనకు ఎంతో ఆనందంగా వున్నదన్నారు. ఇండ్ల స్థలాలకు దిగ కా 40 మందికి కూడా త్వరలోనే పట్టాలివ్వగలమన్నారు. వీరికిచ్చే స్థలాల్లోని కాలిచెట్లకు క్రయం తీసుకోవడం లేదని చెప్తూ, రాళ్ళు వేయుటకు అయ్యేరూ300లనుకూడా తనగ్రాంటునుండి ఇవ్వగలనని వ్యక్తపరిచారు. పిల్లలందరికి బడికి వంపమని, క్యాగుడు వూర్తిగా మానమని సలహాయిచ్చారు. గిరిజన పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచుకోమన్నారు. కాలేజి విద్యార్థులు నిర్వహిస్తున్న వయోజన విద్యాకేంద్రంలో అక్షరాన్యుడైన 'పాలిన్' అనే గిరిజన బ్లి శంకరణ నూత్న వస్త్రాలతో సత్కరించారు. కాలేజిలెక్చరర్ శ్రీ సి. కృష్ణారావు చేస్తున్న సంఘసేవను దిక్కిలిగా కొనియాడారు.

రిక్లమేషన్ ఆఫీసరు శ్రీ పాపారావు ప్రసంగిస్తూ దేవలు వట్టు కో డా ని, కాతులు పెంచుకోవడానికి గిరిజనులు ముందుకువస్తే, సహాయపడుటకు కలెక్టరు, డి. ఆర్. ఓ. గారలు సిద్ధంగా వున్నారని చెప్పారు.

సి. కృష్ణయ్యగారు వందనసమర్పణం చేస్తూ, కలెక్టరు శంకరణ, డి. ఆర్. ఓ. చంద్రమౌళిగారలను రామాకృష్ణులుగా, కృష్ణార్జునులుగా అభివర్ణిస్తూ, వీరి పాలనలో రివిన్యూశాఖ సాంఘిక సంక్షేమ శాఖ అయిపోయిందని శ్లాఘించారు.

—ఎ. వి.

" " "

కలెక్టరు, డి. ఆర్. ఓ. గారలు హరిజన, గిరిజన వంక్షేమంపట్ల విశేషమైన అనక్తిం వ్యక్తపరిస్తున్నారు. ఇతర విషయాలకంటే వీటిమీదనే ఎక్కువ శ్రద్ధవహిస్తున్నారు; తమ కాలాన్ని కూడా ఎక్కువగా వీటికి వినియోగిస్తున్నారు. హరిజన గిరిజన సంక్షేమం విషయంలో విదక్షణారహితమైన సహాయానికికూడా వీరు వెనుదీయడంలేదు. ఇది అభినందనీయమైన విషయం. మన్నాధరరావుపేట సభలో శ్రీ కృష్ణయ్య చక్కగా చెప్పారు; వీరిపాలనలో రివిన్యూశాఖ సాంఘిక సంక్షేమశాఖ అయిపోయిందన్నారు. అదిగమే. రివిన్యూశాఖ హరిజన గిరిజనశాఖ అయిపోయిందనిఅన్నా వుచితంగానే వుంటుంది. అంతవరకు బాగనేవున్నది; ఈ రామలక్ష్మణులు, కృష్ణార్జునులవే పొగడ్త లేంది! ఇదివరలో ఉంటనాయకులొకర్ని యిట్టనే పొగిడారు; ఎన్ని వు శ్రే ష్ఠ లు వువయోగిందాల్నో అన్ని వువయోగిందాకు; యుగనాయకులనికూడా అనేశారు. అందరూ అవిరళంగా అనే వరికి, వాళ్ళు గణమేననుకున్నాను. ఏదో పేర పారిజన, గిరిజనులకు పార్థకత్రైన సేవచేస్తున్న ఈ అధికార్లను అభినందించడం బాగుంటుంది కాని పొగడ్తలతో చావ్చెదరడం ఎందుకో పొగిడే వారికి ఈ విమర్శకుని సవినయ సూచనయిది.

పద్మనాభునినక్షత్రం కుప్ప దహనం

10 వేది రాత్రి 8 వేం రూ పా యల విలువజేసే తమ వడ్లకువ్వను తగులబెట్టారని నలుగురుపేర్లు పే ర్కొ ం టూ; దీం ప్రొత్సాహకుడుగా ఒక విద్యుద్ధక్తిశాఖ ద్యోగిపేరు వుదహరిస్తూ, బత్తిన నుబ్బయ్య భార్య నుబ్బమ్మ పొలిన్‌కు, జిల్లా అధికార్లకు ఫిర్యాదుచేసింది. నెల్లూరు అగ్నిమాపకదళంవారు వచ్చే లో గా వీ కువ్వ బూడిదైపోయిందట.

ఇది నుబ్బమ్మకు వ్యక్తిగతంగా జరిగిన నష్టమేకాదు; ఈ అపారధాన్యపు కరవు రోజుల్లో దేశానికి జరిగిన నష్టంగా భావించవలసివుంటుంది. పొలిన్ విచారణజరిపి, దోషులెవరోతేల్చి, తగిన చర్యతీసుకోగలరని ఆసిస్తాము.

ముత్తుకూరు హోంగార్డులు

జిల్లా హోంగార్డుల శిబిరం 3 వేది నుండి ఒక వారంరోజులపాటు ముత్తుకూరులో జరిగింది. 100 మంది హోంగార్డులు పా ల్గొ న్నా రు. ఎస్. పి. శ్రీ కె. విజయరామారావు యీ శిబిరాన్ని ప్రారంభిస్తూ, ఈ ఔతీయ శిక్షణానంతర ప్రా ధా న్య తను, అవశ్యకతనుగూర్చి మాట్లాడారు. ఈ శిబిరంలోని ఇబ్బందుల్ని ప్రెయింగుద్వారా లాభపడవలసిందిగా హోంగార్డులకు విజ్ఞపిజేశారు. హోంగార్డుల డివ్యూటీ నూపరింటెండెంటు శ్రీ సి శ్రీ వానులునాయుడు, శ్రీ ఎస్.అబ్దుల్ ఖాదరు, శ్రీ కె పి. జేసుదాస్, శ్రీ కె. దేవనహాయం ప్రభృతులు హోంగార్డులకు వుపన్యాసాలు, వివిధరంగాలలో శిక్షణలు యిచ్చారు.

మన యువజనుల్లో యీ హోంగార్డుల శిక్షణ ఎంత విస్తృతమవుతుందో, మన సంఘంలో క్రమశిక్షణకూడా అంత ఎక్కువవుతుంది. వుత్సాహవంతులైన యువకులందరినీ ఇందులో చేర్చడం మంచిదేకాదు; అత్యవసరం.

సూళూరుపేట సానుభూతి

మద్రాసు ముఖ్యమంత్రి అన్నాదురై అకాలమృతికి నూ ట్లూ పే టి పౌరులు దింతిస్తూ, సానుభూతి వ్యక్తపరిచారు. 3 వేది 'అన్న' రూపవటంతో మౌనవుత్సవానంతరం, నత్యవిడుదలనన్నట్లు శ్రీకళాధారి ముసుస్వామి అధ్యక్షతన అఖిలపక్షసభ జరిగింది. కాంగ్రెస్ గణపతి, కమ్యూనిస్టు వరమానందం, నాటకాల అంజనేయులు, మార్వాడి శ్రేష్ఠ వ్యక్తులంతా వుపన్యాసాలు చేశారు. తమిళనాడు వ్యవక్తానికి, అన్న కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

చింతారెడ్డిపాళెం లైబ్రరీ

గ్రామ యువకులందరూచేరి యంగ్ మెన్స్ అసోసియేషన్ లైబ్రరీపేర ఒక సంస్థను నెలకొల్పి, దాన్ని రిజిస్టరుచేసి, కార్యవర్గాన్నికూడా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు- బిగా వెంకటకృష్ణారెడ్డి ఉపాధ్యక్షుడు-ఎం. శివరామయ్య. కార్యదర్శి-పి. రామచంద్రయ్య బి. కాం., సంయుక్త కార్యదర్శి-బి. వి. కృష్ణారెడ్డి, కోశాధికారి-సి సాయిబాబారెడ్డి; సహాయకార్యదర్శులు-పి. శ్రీనివాసులురెడ్డి బి ఎ., పి.వి. కృష్ణయ్య.

గ్రంథాలయ నిర్వహణ, గ్రామాభ్యుదయం యీ యువకసంఘం అశయాలు. సంఘంద్వారా సార్థకమైన కృషి చేయమని ఈ యువకులను, ఈ సంఘాన్ని ప్రోత్సహించవలసినదిగా గ్రామస్తులను కోరుతున్నాము.

—

నెల్లూరు సబ్ జడ్జివారి కోర్టులో

ఈ. పి. నెం. 37 / 1967 ది.

అసలు దావా నెం. 87 / 1966 ది.

రేవతి మైకాకంపెని —దిక్రిదారు.
దువ్వూరు జయరామిరెడ్డి—బాకిదారు.

బాకిదారుయొక్కఆస్తి:-

(1) గూడూరు కాలువా, నెల్లటూరు గ్రామంలోని మెట్టకూడు సర్వే నె. 89/2, యె 8-64 ట్టు, నె. 198 రు, యె 6-88 సెంట్లు, నె. 200 రు, యె 3-94 సెంట్లు, నె 201 రు, యె 17-16 ట్టు, నె. 202, యె 7-06 ట్టు, నె. 203 రు, యె 8-00, నె. 204 రు, యె 9-76 ట్టు, నె 205 రు, యె 9-92 ట్టు, నె. 206 రు, యె 2-87, నె 207 రు, యె 11-70 ట్టు, నె. 208, యె 7-98 ట్టు, నె. 209 రు, యె 6-60, నె. 210 రు, యె 5-00 ట్టు, నె. 211 రు, యె 6-39 ట్టు, నె. 212 రు, యె 3-46, నె 213 రు, యె 6-22 ట్టు, నె. 214 రు, యె 42-50 ట్టు, నె. 222 రు, యె 4-65 సెంట్లు. కల్లుః- యె 168-28 సెంట్లులో 1/5-వ భాగం యె 33-65 సెంట్లు

దిక్కిదారు విలువ రూ. 1700/- లు.
బాకిదారు విలువ రూ. 6700/- లు.
కమిషనరు విలువ రూ. 4200/- లు.
అమీనా విలువ రూ. 6000/- లు.

(2) (a) గూడూరు టవున్ వారిగంగ బావుపేటలోని 2-వ వార్డు డోరు నె. 258 గల యింటి దక్షిణపు భాగముః- [తూ] నూర్ మహమ్మద్ వగైరాల యిండ్లు [ద] రావూరురోడ్డు [ప] నూర్ మహమ్మద్ వగైరాల కాళీస్థలం [వ] ఈ నెంబరు యింటి కాలాకు (2) (b) అయిటముగా విభజించబడిన కాళీస్థలము ఈ వద్దులలోని 750 అంకణముల (యె 1-25 సెంట్లు) కాళీస్థలము. అందులోని దిద్దె - పైదిద్దె కలిసి కట్టబడి మూరు 200 అంకణములు గల యిల్లు.

దిక్కిదారువిలువ రూ. 50,000/- లు.

(2) (b) గూడూరు టవున్ వారిగంగ రావుపేటలోని 2-వ వార్డు డోర్ నె. 258 గల యింటి వుత్తరపు భాగమున వుండుకున్నఃఃః